శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సాక్ష్యము ఎవరూ చూడడమ్మను అనుకోండి. ఇప్పుడు ఏసుపాదంగారు చెప్పిన దానిని అది నిజముగా ఆలోచించవలసినదే కదా. 'నన్ను కూర్చోమనలేదు, నా మొఖంకేసి చూడలేదు, నన్ను వినలేదు అని చెప్పారు.' ఇప్పుడు చెప్పారనుకోండి, దానికి వచ్చిన రిపోర్టు అది వారు ఇచ్చినది. అది దానిలో వారు చెప్పినప్పుడుకూడా వారు చెప్పినట్లుగా చెప్పలేదు. The Minister said 'it is reported like this'. There is conflict between the two versions. Now, I will get the matter enquired into to know what the truth is and later tell the House. The report which the Home Minister has got is, as is read, it is reported that he has come like that, that the police officer was looking after some cases and that Sri Yesupadam did not come into the verandah, he was somewhere and then he went away'. That is the report. Now the version of Sri Yesupadam is a little different, 'that he came in and the police officer did not see him'. Therefore, it is not a question of believing or non-believing. It is nowhere said that an officer should be believed. It is nowhere said that whatever I say should be believed either. When the versions are different, it becomes our duty to enquire into the matter further and know what it is.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అధ్యక్షా, పది minutes లో వెళ్ళడము లేదు. మెంబరు వచ్చి ఈ విధముగా జరిగిందని ఈ House లో చెప్పినప్పుడు అందులో report మీద వున్నప్పుడు మినిష్టరు ఏమి చేయవలసినది అంటే వ్రాసు కొచ్చినది అలావుంచి మెంబరు చెప్పినది నేను విన్నాను Enquiry చేస్తాను అంటే పోను. అంతేకాని నాకు ఇలా వచ్చినది అని మెంబరును contradict చేస్తూ చెప్పడము, మెంబరు మీద పోలీసు ఆఫీసరుకు చెప్పి word for word ఇలాగే word against word అని చెప్పినట్లయితే House కు ఏమి dignity వుంటుంది. మినిష్టర్సుకు ఏమి dignity ఉంటుంది. గవర్నమెంటుకు ఏమి dignity వుంటుంది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఇది dignity question కాదు. విశ్వనాథం గారికి కూడ వినయపూర్వకముగా మనవి చేసేది there is no question of

dignity of the House ఏ విధంగా కాపాడాలి, నష్టం పోతుంది అంటూ question లేదు. ఆ M.L.A. ఒక గౌరవనీయుడు ఆ విషయాన్ని చెప్పినతరువాత complete గా అది true అని rush చేయకూడదు. వారు చెప్పినది వారు ఏదో చెప్పిన information వచ్చినది. అది true అనడానికి వీలులేదు. ఇప్పుడు గౌరవ సభలో వారు చెప్పిన విషయాన్ని మనము గుర్తుపెట్టుకొని, వచ్చిన report ను మనము చదివిన తరువాత అది నిజము, ఏది సంగతి విచారించవలెనని శాసన సభ్యుల ప్రతిపత్తికి ఎన్ని దిక్కులు dignity లేదు prestige లేదు.

Mr. Speaker :— I would like to bring one fact to the notice of the Chief Minister. The Member has already written a letter to the concerned Minister. (To Sri Yesupadam) When did you send it? ఎప్పుడు పంపించారు మీరు పంపారండి గారూ?

శ్రీ ఏసుపాదం — 6th నవంబరున by registered post పంపించాను.

Mr. Speaker :— He says he has already written a letter to the concerned Minister, the Minister for Home, on 6-11-1964. When an M.L.A. has written a letter alleging some ill-treatment by some D.S.P. or by some police officer even on that immediately the Minister should have taken action. Now his saying 'that it is only on the 25th I was given notice' as if no notice was given previously, is really very unfortunate. When an M.L.A. has sent a letter about 20 or 23 days back, today is 28th, the Minister should immediately take action against the concerned D.S.P. and call his explanation and come to know the truth. Did you receive the letter?

Sri Mir Ahmed Ali Khan :— I do not remember, Sir. I will find out.

Mr. Speaker :— I want to know whether you have received a letter or not.

Sri Mir Ahmed Ali Khan :— Just I do not remember.

Mr. Speaker :— What is the point in saying that you have not received the letter or remember it, when a serious allegation is made.

Sri K. Brahmananda Reddi:— The Minister did not say he did not receive.

Mr. Speaker :— 'I don't remember,' he says. When a Member has sent a letter making a very serious allegation of ill-treatment, for the Minister to say 'I do not remember' is really unfortunate.

Sri V. Satyanarayana : The letter is sent by registered post.

Mr. Speaker : My difficulty is this. The Member has given notice saying that it amounts to a breach of privilege. First I allowed

it under Rule 74 The next question would be whether I should consider it as a breach of privilege I will consider about it later on In the meanwhile, I would like you (the Home Minister) to get information within three days and place full information before the House as to what you propose to do in this matter

Sri K Brahmananda Reddi — Sir, an enquiry has to be made because there are two versions My submission is that 3 days

Mr Speaker That is so far as the breach of privilege is concerned

Sri K Brahmananda Reddi — That is all right

Mr Speaker — So far as the enquiry is concerned, you have promised to get the matter enquired into and place a full report on the table of the House That may be done within about a week or ten days before the House disperses

Sri A Venkateswara Rao — Who will enquire into the incident ?

Mr Speaker — It is for the Government It is not for us to say by whom they should get the matter enquired into

Papers laid on the Table

THE ADMINISTRATION REPORT OF THE ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD FOR THE YEAR 1962-63

Sri A C Subba Reddi — Sir, I beg to lay on the table under sub-section 1 A of section 75 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948) a copy of the Administration Report of the Andhra Pradesh State Electricity Board for the year 1962-63

Mr Speaker —Papers laid on the table (Pause)

Mr Speaker — This should have been placed on the table much earlier They have taken one year and ten months to place it on the table of the House They should have placed it within about 2 or 3 months for the close of the year 1962-63, somewhere in June Please see that hereafter at least, within 3 months after the expiry of the year they are placed on the table of the House Please take note of it

G O Ms No 861, *Panchayat Raj* (*Estt -I*) *Department, dated* 19*th August* 1964

Sri M N Lakshminarsiah — Sir, I beg to lay on the table under section 69 (2) of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 a copy of the notification issued with reference to section 69 (1) read with sub-section (3) of section 51 of the said Act and notified in the following issue of the *Andhra Pradesh Gazette*.

Reference to the order	*Particulars of the Gazette*
G.O. Ms No 861, Panchayat Raj (Estt. I) Department, dated 19th August 1964	R S VII, dated 3rd September 1964

Mr Speaker — Paper laid on the table

Mr Speaker.—We shall now take up discussion on the Motion of No Confidence

MOTION EXPRESSING WANT OF CONFIDENCE IN THE MINISTRY

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — అధ్యక్షా ఈ రకమైన తీర్మానం ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత రావటం ఇదే మొట్టమొదటిసారి. ఇంతకుపూర్వం ఆంధ్రరాష్ట్రంలో కర్నూలులో 1954 వ సంవత్సరంలో ఇటువంటి తీర్మానం మూవ్ చేయటం ఆ తీర్మానం నెగ్గటం, మంత్రివర్గం పోవటం, గవర్నరు పరిపాలన రావటం ఇవన్నీ జరిగాయి. ఈనాడు అదే పరిస్థితి అట్లాగే జరుగుతుందని అనుకోవటంలేదు కాని ఆనాటికన్నా ఈనాడు ఈ ప్రభుత్వ విధానాలవల్ల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి వుంది. ముఖ్యంగా ఈ రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు చాలావరకు విఫలం అవుతూవచ్చాయి.

Sri K Brahmananda Reddy —One thing Mr Speaker, Sir. In that connection also, it was said that the letter was sent by Mr Yesupadam on 6th. It was received by you on 24th.

Mr Speaker —That is a separate matter.

Sri K Brahmananda Reddy — My Submission is, the incident happened on 15-11-1964. How can a letter be sent on 6th? That is wrong.

Mr Speaker —That we shall get it verified afterwards. That we will see.

Sri K Brahmananda Reddy — I am reading from the statement here and also the letter issued by you in your office.

Mr Speaker —We will verify it.

Sri Pillalamarri Venkateswarlu —Shall I begin again?

Mr Speaker —Yes, begin again, repeat the same. (*Laughter*)

(*Mr Deputy Speaker in the chair.*)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —1954 వ సంవత్సరంలో ఇదే రకమైన తీర్మానం ఆనాటి శాసనసభలో ఆమోదించబడి నీలం సంజీవరెడ్డిగారు ఉప ముఖ్యమంత్రిగా వున్న మంత్రివర్గం రాజీనామా ఇవ్వటం జరిగింది. ఈనాడు అదే రకంగా జరుగకపోవచ్చు కాని ప్రజలలో ఆనాటికన్నా ఎక్కువ అసంతృప్తి అవిశ్వాసం ప్రభుత్వం మీద వుంది. అందువల్ల ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించటానికి ఈ ప్రభుత్వంమీద విశ్వాసరాహిత్య తీర్మానం మూవ్ చెయటం జరిగింది. ఈ సందర్భంలో ప్రధానంగా ఒక విషయం మనవిచేయవలసివుంది. కేవలం కేంద్రప్రభుత్వ విధానం వల్ల మాత్రమే ఈ ప్రభుత్వ విధానం ఇలా వుంది అని, ఈ ప్రభుత్వానికి బాధ్యత తక్కువగా వుందని అనుకోవటానికి వీలులేదు. ముఖ్యంగా ఈరాష్ట్రంలో ఆహార సమస్య విఫలం కావటానికి ముఖ్యకారణం, తీవ్రమైన పరిస్థితులు కలగటానికి ముఖ్యకారణం ఈప్రభుత్వం—ముఖ్యంగా ఆహారశాఖా మంత్రిగారైన బలరామిరెడ్డిగారు అవలంబించిన విధానమని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఆహార సమస్య తీవ్రతరం అవుతున్నప్పటినుంచి ప్రభుత్వం సక్రమంగా, సరైన టైమ్‌లో మేల్కొనలేదనే విషయం స్పష్టంగా బోధపడుతుంది. 1963 వ సంవత్సరంలోనే ఈ శాసనసభలోనే ఆహార సమస్యగురించి చర్చ జరగటం, దానిమీద సభ్యులు ఆహార సమస్య [illegible] తీవ్రతరం కాబోతున్నదో ప్రభుత్వ దృష్టికి తీసుకురావటం జరిగింది. [illegible]

అదుపులో పెట్టి తీవ్ర విషమ పరిస్థితులు రాకుండా అరికట్టటానికి చర్యలు తీసుకోలేదని స్పష్టంగా బోధపడుతుంది ఆంధ్రప్రదేశ్‌లోని కార్మికవర్గం ఆహారధాన్యాల ధరలపట్ల అసమ్మతి తెలియజేస్తూ చాలాచోట్ల సమ్మెలు చేసింది గుంటూరులో 25 వేల మంది పొగాకు కార్మికులు ఏప్రెల్ 1964 వ సంవత్సరంలో సమ్మె చేశారు చిలకలూరిపేట, కిరణనగర్, నిజామాబాదుల్లోని కార్మికవర్గం సమ్మె చేసి ఆహారధాన్యాలు సరైన కాలంలో సరసమైన ధరలకు అందచేయాలని ఆందోళన చేశారు అక్టోబరు నుండి దేశవ్యాప్తంగా దినిమీద పోరాటం ప్రారంభమైనది అనేక రాష్ట్రాలలో కేంద్రప్రభుత్వ విధానం పూర్తిగా విఫలం కావటంలో అనేకచోట్ల సత్యాగ్రహాలు, సమ్మెలు జరిగాయి ఇవన్నీ జరుగుతున్నప్పటికీ ఈ విషయం ఆలోచించటానికి బదులు అనేకమంది మంత్రులు, ఇతరులు విపరీతమైన స్టేట్‌మెంట్స్ ఎలా ఇస్తున్నారో అర్థం కావటంలేదు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్న తిమ్మారెడ్డిగారు ఈ ఉద్యమాన్ని ప్రజలను అవహేళన చేస్తూ ఆగష్టు 20 వ తేదీన తిరుపతిలో ఉపన్యాసం ఇస్తూ "ఆహార పరిస్థితులు ప్రమాదకరంగా లేవు, కాని కొన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు స్వార్థాపేక్షా ప్రేరితులై కృత్రిమ మార్గాలలో భీతిని రెచ్చగొడుతున్నారు" అంటూ దేశంలోని కార్మికవర్గాలు ఆహార సమస్యపై బాధపడుతూ, తినటానికి తిండ లేక ఇక్కట్లు పడుతూ సమ్మెలు, సత్యాగ్రహాలు, ప్రదర్శనలు చేస్తూ వుంటే అవి చూస్తూ రెచ్చిపోయి ఇదంతా ప్రతిపక్షం సాకుగా తీసుకొని చేస్తున్నవే కాని అసలు ఆహారసమస్య లేదు, అంతా సక్రమంగా వుందని తిమ్మారెడ్డిగారు వ్యక్తంచేశారు ఇదేరకమైన స్టేటుమెంట్లు మంత్రులుకూడ అనేక సభలలో చేశారు కేంద్ర ఆహారమంత్రి సుబ్రహ్మణ్యంగారుకూడ ఇదే రకమైన వైఖరి తీసుకోవటం జరిగింది మొత్తానికి కాంగ్రెసు ప్రభుత్వం ఎలాంటి తీవ్రమైన పరిస్థితులు వచ్చినప్పటికీ వాటిని పరిష్కరించటానికి బదులు ప్రతిపక్షాలపై రుద్దటం ప్రారంభించారు పైగా ప్రతిపక్షం సహకరించాలని కోరారు ఏ రకంగా సహకరించమంటారు? ఆహార పదార్థాలు ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పుడు దానిని అదుపులో పెట్టడానికి సహకరించాలా లే బలరామిరెడ్డిగారి మాదిరి ధరలు పెరుగుతుంటే యింకా పెంచటానికి సహకరించాలా అని అడుగుతున్నాను అనేక ప్రాంతాలలో ధరలు ముందు వున్నదానికంటే వారు ఆ ప్రాంతానికి వచ్చిన వెంటనే పెరగటం జరిగాయి మేము సహకరించటానికి సిద్ధంగా వున్నాము ఈ రోజు ఆహార ధాన్యాలు ఎవరెవరు దొంగ వ్యాపారం చేస్తున్నారో, ఎవరెవరు లారీలలో చేరవేస్తున్నారో అదంతా అరికట్టి ప్రజలకు సక్రమంగా అందించటానికి కమ్యూనిస్టుపార్టి సిద్ధంగా వుంది కాని ప్రభుత్వానికి కావలసింది అలాంటి సహకారం కాదు, ప్రభుత్వానికి కావలసిన సహకారం పెద్ద పెద్ద కోటీశ్వరులకు, దొంగ వ్యాపారస్థులకు సిండికేట్ ఎంటి వారికి విపరీతమైన లాభాలు వచ్చేవిధంగా సహకరించటం అసలు ఈనాడు ధరలు ఏ విధంగా పెరిగాయో సభ దృష్టికి తీసుకురావలసి వుంది జనవరిలో బియ్యం ధర రు 62.47 న పై వుంటే జూన్‌లో రు 68.50 న పై వుంటే, ఆగష్టులో రు. 68 లకు పెరిగింది. జొన్నలు జనవరిలో రు. 41.89 న. పై. వుంటే, జూన్‌లో రు. 58.11 న. పై. వుంటే,

ఆ ... లో 65 రూపాయలు పెరిగింది. రాగులు రు 35 15 న పై నుండి 51 రూపాయలకు, జొన్నలు రు 59 67 న పై నుండి 79 53 న పై లకు, సజ్జపంటకు రు 67 24 న పై నుండి రు 81 53 న పై లకు. ఈ రకంగా గణనీయంగా పెరిగాయి. ఈ పరిస్థితులలో మనం ఆలోచించవలసింది ఈ ధరల పెరుగుదలకు కారణం ఏమిటి? తిమ్మారెడ్డిగారు, మంత్రివర్గం చెప్పినట్లు ప్రకారం ఆ కొరతతో బెదిరి పెద్దపెద్ద కోటీశ్వరులు ఏ.. వ్యాపారస్తులు ధరలు పెంచారా? కేవలం ఆహార పదార్థాల కొరతవల్ల ధరలు పెరిగాయను కొంటే మాత్రం అది పొరబాటు. ఆహార పదార్థాలు ఎక్కువగా పండాయి, అందువల్ల ఈ కొరత ఏర్పడింది అని భావిస్తే అది పొరబాటని తెలియజేస్తున్నాను. కేంద్రంలో మన ఫుడ్ సప్లయి ఎలావుందని చూస్తే మన ప్రొడక్షన్, ఇతరదేశాల నుండి దిగుమతి చేసుకొని ఆహార పదార్థాలు రెండూ కలిపిచూస్తే 1961-62 వ సంవత్సరంలో 8 కోట్ల 13 లక్షల టన్నులు వుంటే 62-63 వ సంవత్సరంలో 9 కోట్ల 91 లక్షల టన్నులు వుంటే, 63-64 వ సంవత్సరంలో 8 కోట్ల 58 లక్షల టన్నులు వున్నాయి. అంటే నిరుటికంటె 55 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఎక్కువగా వున్నాయి. అయినప్పటికి నిరుటికంటె ధరలు ఎందువల్ల ఎక్కువగా పెరిగాయి? ఆహార ధాన్యాలు తక్కువగా వుండటం వల్ల ధరలు పెరిగాయని అంటే అది సరైనది కాదని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో చూస్తే 1961-62 వ సంవత్సరంలో 7 లక్షల 50 వేల టన్నులు వుంటే 62-63 వ సంవత్సరంలో 67 లక్షల 86 వేల టన్నులు వుంటే, 63-64 సంవత్సరంలో 70 లక్షల 57 వేల టన్నులు వుంది. మొత్తం మీద ప్రభుత్వం ప్రకటించిన దాని బట్టి మన రిక్వయిర్ మెంట్ 65 లక్షల 25 వేల టన్నులు మాత్రమే అయినప్పుడు మనకు సర్‌ప్లస్ ఎక్కువగా వుందని స్పష్టంగా కన్పిస్తున్నది. అయినా కడుపు నిండా తినటానికి సరిపోయే ధాన్యాన్ని సప్లయి చెయలేకుంటే అర్థం కాకుండా వుంది. మొత్తం మీద కేంద్రం 1965-66 వ సంవత్సరంలో 10 కోట్ల టన్నులు ఉత్పత్తి చేయాలంటున్నది. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఇరిగేషన్ ప్రాజక్టుల మీద పొటెన్షియల్ క్రియేట్ చేశాము. కాని అంత పొటెన్షియల్ ఉపయోగించుకో లేదని స్పష్టంగా బోధపడుతున్నది. ఇంకా 27 లక్షల టన్నులు 65-66 సంవత్సరంలో తయారుచేసుకోవలసిన అవసరం వుంది. ప్లానుకు సంబంధించిన చర్చ వచ్చినప్పుడు ఆ విషయాలు వివరంగా మనవిచేస్తాను. కంపోస్ట్ ఎరువుల ద్వారా, 12 లక్షల టన్నులు మనం ఉత్పత్తి చేయగలమనే వారు వ్యక్తం చేస్తున్నారు. ఈ లెక్కలు సరైనవి కావని మనవిచేస్తున్నాను. 12 లక్షలు ఉత్పత్తి చేయటం వారి వల్లకాదు. అది జరిగే పనికాదు. ఎరువుల వ్యాపారం ఏ విధంగా జరుగుతున్నదీ ఒకసారి బ్లాకులకు వెళ్ళిచూస్తే తెలుస్తుంది. కమీషన్ యిచ్చి హైదరాబాదు నుండి తీసుకువెళ్ళినట్లు వ్రాస్తారు. అదేవిధంగా జిల్లాలలో, తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో, వ్రాస్తారు. అంతే తప్ప ఎరువు అంతా పొలాల్లో వేసి పంటలు పండించటానికి ఉపయోగపడుతున్నదంటే అది పొరబాటే అవుతుంది. అందుచేత మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి మనం కోరిన 90 లక్షల ఆహార ధాన్యాలు తయారవుతాయనే దానికి ఆస్కారం కన్పించటం లేదు. ప్రపోర్షనేట్‌గా మన రాష్ట్ర పరిస్థితి చూసినా మనకున్న

ఇరిగేషన్ పొటెన్షియల్‌ను అంతా ఉపయోగించుకొని ఎంత భూమి సాగులోనికి తీసుకురావాలో అంత భూమి సాగులోనికి తీసుకురాలేదని మన ప్లానింగ్ చూస్తే అర్థమవుతుంది ఈనాడు ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగాయంటె దానికి కారణం ఏమిటో ఒకసారి ఆలోచించవలసి వుంది మేము అభిప్రాయ పడుతున్నది పెద్ద పెద్ద కోటీశ్వరులు, వ్యాపారస్థులు బ్యాంకులలో అప్పుతీసుకొని ఆహార ధాన్యాలను కొని నిల్వచేసి తరువాత అధిక ధరలకు అమ్ముకుంటున్నారని, బ్యాంకులు ఆహార ధాన్యాలమీద ఎక్కువ అప్పులు యివ్వటం చూస్తున్నాము బ్యాంకులు వ్యవసాయదారులకు భూములు సాగు చేసుకొనటానికి అప్పు యిస్తే నాకు అభ్యంతరం లేదు కాని అవి యిప్పుడు అప్పు యిస్తున్నది వ్యవసాయ దారులకు కాదు వ్యాపారస్థులకు నిజాం సిండికేట్‌లో వున్న కిషన్‌లాల్ వంటి వారికి, గుంటూరులో ఒకరికి, బెజవాడలో ఒకరికి యిలా బస్తాలు బస్తాలు కొనుక్కోటానికి అప్పులు యిస్తుంటే వారు ధాన్యం అంతా కొని నిల్వచేసుకొని ఎక్కువ ధరకు అమ్ముకొంటున్నారు బలరామిరెడ్డిగారికి అటువంటివారు కనుపించరు మిగిలిన కార్మికులకు కన్పిస్తే వారు పట్టి యివ్వటానికి ప్రయత్నిస్తే బ్రహ్మానందరెడ్డిగారి పోలీసులు పోతారు, తుపాకులు కాలుస్తారు, మనుష్యులను చంపుతారు ఈనాడు పెద్ద పెద్ద వ్యాపారస్థులంతా, నిజాం సిండికేట్సు అంతా గుత్త వ్యాపారులుగా ఏర్పడి ఆ ధాన్యాలను దాచి కృత్రిమంగా ధరలు పెంచు తున్నారు బలరామిరెడ్డిగారు, తిమ్మారెడ్డిగారు పిండులు సెకరించటానికి ఎవరి దగ్గరకు పోతున్నారో అటువంటివారె ఈ ధరలు పెరగటానికి కారకులు కాని ప్రతిపక్షం కాదు, వారిమీద నెపాలు వేయటం మంచిదికాదని మనవి చేస్తున్నాను అందుకే బ్యాంకులను జాతీయం చేయాలని కమ్యూనిస్ట్‌పార్టి సూచించింది అనేక రాష్ట్రాలలోని కాంగ్రెస్ కమిటీలు కూడ ఆ సూచనను ఆమోదించాయి కాని దురదృష్టవశాత్తూ స్వతంత్రపార్టి భావాలు కల్గినవారు మన రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి నాయకులుగా వుండటం వల్ల స్వతంత్రపార్టివారే దాదాపుగా దానిని నడపడం వల్ల అభివృద్ధి కరమైన సూచనలు ఆమోదించటంలేదు అంతేకాదు, ఈరోజు మన రాష్ట్రంలో టెనన్సి లెజిస్లేషన్ వాయిదా వేయాలని తిమ్మారెడ్డిగారు బాహాటంగా ప్రచారం చేస్తున్నారు ఈ మంత్రివర్గం తిమ్మారెడ్డిగారి శాసనాన్ని శాసనంగా ఆమోదించి టెనన్సి లెజిస్లేషన్‌ను మన హౌస్‌లో ప్రవేశపెట్టకుండా వుంది దీనివల్ల స్వతంత్రపార్టి వైఖరి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వము, కాంగ్రెసు కమిటీ వ్యవహరిస్తున్నదని స్పష్టంగా బోధపడు తున్నది బ్యాంకులను జాతీయం చేయాలని బెంగాలు శాసనసభ తీర్మానం చేసింది మనం కూడా బ్యాంకులను జాతీయం చేయాలని కేంద్రం మీద వత్తిడి తీసుకురావాల్సిన అవసరం వుంది దున్నుకొనే వారికి భూమి మీద హక్కు కలుగచేయాలని, వ్యవసాయ సంస్కరణ విషయంలో, కౌలు విషయంలో టెనన్సి విషయంలో వెంటనే అమలు జరపాలని ప్లానింగ్ కమీషన్‌వారు సూచిస్తే మనం టెనన్సి లెజిస్లేషన్‌ను వాయిదా వేయటానికి పూనుకొన్నాము అందువల్ల ఆహారధాన్యాలు ఎక్కువగా పండించాలనే కోర్కె, ఆశ నెరవేరేటట్లు కన్పించటం లేదు ఇర్రిగేషన్ డిపార్టుమెంటులో సుబ్బారెడ్డిగారు తీసుకొనే వైఖరి ఆహార ధాన్యాల అధికోత్పత్తికి ఆటంకంగా వున్నట్లు తెలుస్తున్నది. అవన్నీ

చూస్తే బ్యాంకులకు ఖాతరుం వేయాలసిన అవసరం ఎంతయినా వున్నదని అర్థం అవుతున్నది ఇక, ధరల విషయంలో ప్రభుత్వం తీసికొన్న వైఖరి ఏమిటి? కేంద్ర ప్రభుత్వం రాష్ట్రై 31 న చేసిన మాగ్జిమమ్ ప్రైస్ ఫిక్స్ చేసింది కేంద్ర ప్రభుత్వం హోల్‌సెల్ రు 57-53 మొదలు 65-62 వరకూ, రిటైల్ ప్రైస్ 59-75 మొదలు 68-62 వరకు ఫిక్స్ చేసింది బెజవాడలో కృష్ణాజిల్లా కలెక్టర్ బియ్యం క్వింటాల్ టోకుగా 58 రూపాయలు, చిల్లరగా 60 రూపాయలు అమ్మాలని తీర్మానించారు మరునాడే బలరామిరెడ్డిగారు బెజవాడ వచ్చారు మిల్ ఎసోసియేషన్‌వారు టీ పార్టి యిచ్చారు వారువచ్చి ధరలు ఏవిధంగా వున్నాయి, ప్రజలు ఏ విధంగా బాధ పడుతున్నారు అన్న విషయాలు ఏవీ ఆలోచించకుండా, వారిచ్చిన డిన్నర్‌పార్టీలో మునిగిపోయి, ఆ వ్యాపారస్థులతో మాట్లాడి అక్కళ్లు క్వింటాల్ 6౹ రూపాయలకు గరికసన్నాలు 61 50 న పైలకు అమ్మాలని వారు చెప్పినదానికి బాగుంది, మంచిపని చేశారని దానిని నేను ఆమోదిస్తున్నానని చెప్పి మంత్రిగారు చెప్పారు ఆ క్రిందటి రోజే ప్రభుత్వంతో బాధ్యతగల ఒక జిల్లా కలెక్టరు 58 రూపాయలు అమ్మమని చెబితే బలరామిరెడ్డి గారు 64 రూపాయలకు అమ్మండని చెప్పి 6 రూపాయిలు పెంచటం జరిగింది పెంచిన 6 రూపాయలు దొంగ వ్యాపారుల బొక్కసాల్లోకి పోతుందని గుర్తించ లేకపోయారా అని మంత్రిగారిని అడుగుతున్నాను అక్కడి స్టాక్ డిక్లేర్ చేయని వారిపై కేసు పెట్టలేదు అరెస్టు చేశామన్నారు వారెంట్లు ఇష్యూ చేశామన్నారు "మీకు భయం లేదు, నేను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి అవన్నీ రద్దు చేయిస్తానని" తిమ్మారెడ్డిగారు చెప్పారు ఇక బలరామిరెడ్డిగారు, వ్యాపారస్తులు, మిల్లర్లు 64 రూపాయలు అమ్ముతామని చెప్పేటప్పటికి, బ్రహ్మాండమైన సంతోషం వారిలో కలిగి అవి యివన్నీ రద్దు చేయించడానికి వెంటనే నేను సహాయం చేస్తానని అక్కడ ఉన్న బలరామిరెడ్డి గారు హామీ ఇచ్చారు చివరికి జరిగిందేమిటి? అవేమీకూడా లేదు ఈ రోజుల్లో చూచుకునేట్లయితే కేసులుకూడా ఏమీలేవు అవన్నీ అల్లాగే ఉన్నాయి. అందువల్ల ఈ పరిస్థితులలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో ఆగస్టు 24, 25, 26 తారీఖులలో బ్రహ్మాండమైనటువంటి ప్రదర్శనలు, బ్యాంకులవద్ద, ధాన్యం వ్యాపారపు గిడ్డంగులవద్ద, మొత్తం 57 కేంద్రాలలో 16 వేల మంది సత్యాగ్రహం చేశారు 21వ తారీఖున 17 వేలమంది హైదరాబాదులోను, 10 వేల మంది గుంటూరులోను ప్రదర్శనలు చేశారు 26వ తారీఖున మొత్తం రాష్ట్రమంతటా అన్ని కేంద్రాలలోను సత్యాగ్రహాలు అవన్నీ జరిగినాయి హైదరాబాదులో 51 factories కు సంబంధించినటువంటి కార్మికులు 20 వేల మంది సత్యాగ్రహం లో పాల్గొన్నారు గుంటూరులో 30 వేలమంది కార్మికులు ప్రదర్శనంలో పాల్గొన్నారు అయితే, ఇన్నిచోట్ల ఏదోవిధంగా జరిగిపోయింది కాని, మార్కాపురంలో వచ్చేటప్పటికి పూలసుబ్బయ్య నాయకత్వంక్రింద, అక్కడ పూల సుబ్బయ్యను గురించి పాలు తాగే పసిపిల్లవాడు మొదలుకొని వృద్ధులవరకు తెలియనివారుండరు అక్కడ మార్కాపురంలో 6 వేలమంది ప్రదర్శనలు చేశారు వాళ్లువచ్చి ఒకచోట గిడ్డంగిలో ధాన్యం ఉంచి, అవి పోకుండా చేయటం

డని, అది పంచిపెట్టండని అక్కడికి వచ్చేటప్పటికి అక్కడ స్థానిక కాంగ్రెసు నాయకులు కలుగజేసుకొని అయ్యయ్యో, ఇదంతా ఏమవుతుందోనని అక్కడ ఉన్నటువంటి D S P దగ్గరకుపోయి చెప్పుతే ఆయన, ఇతరులు చెప్పినా విన పించుకోకుండా, హెచ్చరికలుకూడా చేయకుండా కాల్పులకు దిగారు పూల సుబ్బయ్యను చేయివేసి గెంటి, లారీలోకి లాగుకొనిపోయారు, మళ్ళీ ప్రజలం దరు ఉద్రేకపడితే, లారీలోనుంచి క్రిందికి నెట్టి, మళ్ళీ వాళ్ళను సరిచేయమని క్రిందికి నెట్టారు ఎందువల్ల ఆవిధంగా చేశారు? వారేమైనా లూటీ చేయడానికి పోయినారా? అంత కూడా కూర్చొన్నారు ఏ మొపల్లి కాల్పులు జరిగినాయి? అనవసరంగా ఎందుకు ఆ విధంగా కాల్చారు? స్థానిక కాంగ్రెసు నాయకులు తమకు మంచినీళ్ళుకూడా దొరకవనే బాధతో రెచ్చగొట్టి ఈ రకంగా కాల్పులకు దారితీశారు తప్ప మరేమీలేదు ఆలాంటప్పుడు, ఆ రోజున నేను అక్కడికి వెళ్ళాను విచారణ జరుగుతూఉంది ఏదో న్యాయంగా చేస్తారనుకొన్నాము తిరిగి వ్రాశాము ఈ రకంగా పోలీసులు కాల్పులువేసి, మళ్లీ వారిమీదనే కేసులు పెట్టడం న్యాయం కాదు అని, judicial enquiry జరిపించండి అంటే అటు వంటి judicial enquiry ఏమీ చేయలేము నేను అడుగుతున్నాను మీరు అటువంటి నిష్పాక్షిక, judicial enquiry కి సిద్ధంగా ఉన్నారా అని, న్యాయం తేల్చడానికి మీరేమైనా తయారుగా ఉన్నారా అని నేను అడుగుతున్నాను మీకు ధైర్యంఉంటే మీ ఉద్యోగస్తులుగాని, మీ స్థానిక కాంగ్రెసు నాయకులు గాని సక్రమంగా పని చేశారనే విశ్వాసం ఉంటె వెంటనే నిష్పాక్షికంగా విచారణకు దిగండి అక్కడ ఉన్న విషయాలన్నీ సేకరిస్తాము అంతేకాదు, గుంతకల్లులో మరునాడు ఒకటి జరిగింది అప్పటికి అక్కడ వారము 10 రోజులనుంచి ఆహార పదార్థాలు ఇవ్వడం లేదని తెలుసు అక్కడికి అందరు పోయి వారిని అడిగారు అతిశాంతియుతంగా పోయి అడిగారు పోలీసులు ఇచ్చినటువంటి రిపోర్టులో కూడా ఒకచోటకూడా వారు ఒక బస్తాకూడా లూటీచేసుకొని తీసుకుపోయారనిలేదు Indian Express ఆంధ్ర ప్రభలో పడిన statements చూచినప్పటికిని, అటువంటిదేమీలేదు అక్కడికి పోయినటువంటి వాళ్లంతాకూడా అయ్యా మాకు ఆహార పదార్థాలు ఇవ్వండి అంటె, మరునాడు ఇప్పిస్తామని అన్నారు అయినా అప్పటికే 10' 15 రోజుల నుంచి ఆహార పదార్థాలు supply చేయలేదు, తిండి తిప్పలు లేక బాధ పడుతున్నాము అని చెప్పుకొన్నారు Factories లో పనిచేసే టటువంటివారు, Railways లో పనిచేసేటటువంటి వారు, ఇంకా కీలక మైన పరిశ్రమలలో పనిచేసేవారంతా గుంతకల్లులో ఉన్నారు, వారి ఆహార పదార్థాలు supply చేసే బాధ్యత మీకు ఉన్నదా లేదా? అప్పటికే 15 రోజులనుంచి supply చేయకుండా ఉన్నప్పుడు, వారు అడిగితే, మరునాడు పంపిస్తామని అంటే అర్థం ఏమిటి? అవన్నీ అర్ధరాత్రి మీ వ్యాపారస్థులు తరలించుకొనిపోయేదానికి చేసేటటువంటి కుట్ర తప్ప మరేమిటి అని అడుగు తున్నాను పోనీ అక్కడ ఒక బాధ్యతగల ఉద్యోగస్థుడు మార్కాపురంలోగాని, గుంతకల్లులోగాని మీకేమీ భయములేదు ఈ ఆహారపదార్థాలు ఎక్కడికి పోకుండా నేను పోలీసు కాపలా పెడతానని తాశీల్దారుగాని, R D O గాని— అప్పుడు I G P కూడా అక్కడికి పోయిఉంటాడని అనుకొంటాను—లేకపోతే ఇంకొక

పోలీసు ఉద్యోగస్థుడుగాని ఎవరైనాసరే—అది పోనీకుండా చేస్తానని చెప్పాడా ఎక్కడైనాగాని ఒకమాట అయినా చెప్పారా? మీ పోలీసు ఉద్యోగస్తులు ఆహార పదార్థాలు లారీలలో పోతూవుంటె, పాతికో పరకో చేబులో వేసుకొని వాటిని తరలించడానికి ఉపయోగపడుతున్నారేగాని దొంగనిల్వలు ఎక్కడ ఉన్నాయని చూచి వాటిని ఆపడానికి ఏమీ తోడ్పడటంలేదు ప్రజలంతా ముందుకువచ్చి, మేము ఆపుతామని చెపితే, దానికి ఎందువల్ల మీ పోలీసు ఉద్యోగస్థులుగాని R D O గాని వేలకువేలు జీతాలు తీసుకొంటున్న ఉద్యోగస్తులు ఆపివేస్తే మాకు ఏమీ అభ్యంతరం లేదు అని ఒకమాట చెప్పారా? మార్కాపురంలోగాని, గుంతకల్లులోగాని, ఎక్కడైనాసరే చెప్పారా? అది చెప్పలేదు సరి దా, ఈరోజు గుంతకల్లులోను, మార్కాపురంలోను కేసులు పెట్టబడనవి ఏమని—పోలీసులను పంపడానికి వాళ్లంతా పోయారట లూటీలు చేయడానికి పోయారట లూటీలు చేయడానికి పోతే, మీ పోలీసులు ఆపుతారా? సక్రమంగా పంచండి మేము ఇక్కడ కూర్చొంటాము, మాకు హామీ ఇవ్వండి అవి ఎక్కడికీ పోకుండా చెయండి అని చెప్పితే కాల్పులకు దిగారు అనేటటువంటి విషయం మీరు మరచిపోకూడదు అనేక చోట్ల దొంగవ్యాపారం సరుకు పోలీసుల లారీలలో పోతున్నాయి అనేటటువంటి విషయం అందరికి తెలుసు ఈ సందర్భంలో మరొక విషయం మీ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉన్నది 17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి ఒక Rad o ప్రసంగం చేశారు "ఆహారధాన్యాల నిల్వదారులు, లాభార్జనపరులు, దొంగవ్యాపారస్థులు మన సమాజానికి పరమ శత్రువులు ఎంతటి ఉన్నతస్థాయిలో ఉన్నా ఎంత ప్రముఖులైనా, ఎంత పలుకుబడి ఉన్నా, అలాంటివారిపైన తీవ్రమైన చర్యలు తీసుకోక తప్పదు" కాని, నేను అడుగుతున్నాను, అట్టివారిమీద ఎంతమందిమీద చర్య తీసుకొన్నారు ఆ list చెప్పండి ఏ ఒక్కరిమీదనైనా తీవ్రమైనచర్య తీసుకొన్నారా, ఏ ఒక్కరికిగాని జుల్మానా వేయడంగాని, 10 రోజులు జైలులో పెట్టడంగాని జరిగిందా? మేము ఆహార పదార్థాలను క్రమంగా పంచాలని, బ్యాంకులను జాతీయం చేయాలని, భూమి మీద పన్నులు తగ్గాలనిచెప్పి సత్యాగ్రహం చేసినప్పుడు, ఆ సత్యాగ్రహులందరిని తీసుకుపోయి జైలులో వెయడానికి తయారయ్యారే! అప్పుడు Defence of India Rules ఉపయోగపడిందా? మరి దీనికి ఈ Defence of India Rules ను ఉపయోగపెట్టి ఎందువల్ల వాళ్ళను జైళ్లలో పెట్టడానికి పూనుకోలేదు? ఎందువల్ల వారి మీద కేసులు పెట్టలేదని? దానికోసం ఇటీవల ordinance చేయవలసివచ్చింది Ordinance చేయకపోతె అప్పుడు పెట్టడానికి అవకాశం లేదా? కాని మీకు పెట్టడానికి ఇష్టంలేక నే దీనికి ordinance తయారుచేశారు దాంట్లోకూడా చాలా జాగ్రత్తగా ఉన్నది సంవత్సరమునకు మించని జైలుశిక్ష విధించే అధికారం ఇవ్వబడింది రెండువేల రూపాయలు కట్టుకొంటె, మళ్లీ తిరిగి black market వ్యాపారం బాగా సుఖంగా చేసుకోడానికి దాంట్లో అవకాశం కల్పించారు అంతేకాదు, కేంద్రంలో ఈ ఆహారపదార్థాలన్నిటిని కొనడానికి ఒక corporation స్థాపించడానికి ఒక బిల్లు ప్రవేశపెట్టారు ముఖ్యమైన పట్టణాలలో informal rationing అయినా సరే ప్రవేశపెట్టాలని చెప్పుతున్నారు. దీన్నిగురించి ముఖ్యంగా మన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు అయినటువంటి తిమ్మారెడ్డిగారి ఉపన్యాసములో

ఒక చిన్న భాగాన్నిమాత్రం మీకు చదివి వినిపిస్తాను Rationing ప్రవేశపెట్టడం ఉచితం కాదు, చిక్కులు వస్తాయని అన్నారు ప్రభుత్వ సంస్థలద్వారా ఆహార ధాన్యాలు సేకరించి పంపిణీ చేయడంవల్ల ఆహారధాన్యాల ప్రమాణం దెబ్బ తింటుందని అన్నారు ఏమిటి, ఈ రకంగా ఓ ముఖ్యమైనటువంటి నాయకులు ప్రకటనలు చేస్తూఉంటె అర్థం ఏమిటి ? అంతేకాదు ఈ వ్యాపారంకూడా ఎట్లా జరిగేదో నిజామాబాదులో ఉండేటటువంటి Syndicate, హైదరాబాదులో ఉండేటటువంటి వ్యాపారస్థులు, ఇవన్నీకూడా కలిసి ఏర్పాటు చేసినటువంటి private సంస్థలు, వాటికి monopoly ఇచ్చినదానివల్ల వచ్చేటటువంటి అనర్థకాలు చూస్తూనేఉన్నాము ఈ సందర్భంలో ఒక విషయం చెప్పవలసిన అవసరం ఉన్నది అనేకచోట్ల ఈ బస్తాలు దొంగవ్యాపారం చేస్తుంటె బాగా పట్టుకొన్నారు ముఖ్యంగా మంగళగిరిలో అక్టోబరు 1 వ తారీఖున 570 బస్తాలు పట్టుకుంటే, గవర్న మెంటుకు చెప్పారు దానిమీద చర్య తీసుకోలేదే ! ఇప్పటికి వాళ్ళమీద చర్య తీసుకోలేము కలెక్టరుకుకూడా tel gram ఇచ్చారు 570 బస్తాలు పోతూవుంటె, అది ఏమైపోతుందో, ఎక్కడికి పోతున్నాయోనని ఆమర్దా ఏమైనా వారు ప్రక టించారా అంతేకాదు, గుంటూరులో కమ్యూనిస్టుపార్టీ volunteers దగ్గర ఉండి సక్రమంగా అమ్మండి అని అమ్మిస్తూంటె, ముఖ్యమంత్రిగారు వచ్చారు వ్యాపార స్తులు బెదిరిపోతున్నారు ఎర్రజండాలు పట్టుకొని కమ్యూనిస్టుపార్టీ volunteers అక్కడ అమ్మిస్తూ ఉంటే అబ్బాయి, మీరు వెంటనే withdraw చేస్తారా లేదా అనేటటువంటి షరతు పెట్టారు కమ్యూనిస్టుపార్టీ volunteers అక్కడ నిల్చు కొన్నారు—మీ volunteers ను కూడా అక్కడ పెట్టండి, వద్దంటామా, సక్రమంగా అమ్మిస్తె వద్దంటామా, మీరు చెయకపోతే, మేము చేసే హక్కు లేదా సక్రమంగా అమ్ముతున్నారా లేదా అని చూచేటటువంటి హక్కు ప్రజా ప్రతినిధు లకు, ప్రజలకు ఉన్నదా లేదా అని అడుగుతున్నాను అంతేకాదు గతసమావేశంలో all parties committee ఏర్పాటు చెయాలని కోరాము కాని బలరామిరెడ్డిగారు అన్నిచోట్లకు పోయి వ్యాపారస్థుల కమిటీలు ఏర్పాటు చెశారు ఈ All Parties Committee దొంగవ్యాపారాన్ని అరికట్టడానికి సక్రమంగా ఉంటుంది దగ్గరఉంది ఈ All Parties Committees ద్వారా అమ్మకాలు చేయించడానికి వీలుగా అవి ఏర్పాటు చేయమని చెప్పాము చెప్పి సంవత్సరం దాటింది మంత్రివర్గము ఇప్పటికీ కదలలేదు కేరళలోమాత్రంశ్రీప్రవసంక్షోభానికి గురికానతరువాత ఇప్పటికిAll parties Committee ఒకటి ఏర్పాటు చేస్తున్నారు అట్లాగే పరిస్థితులు చేయిదాటిపోయి విరమించిన తరువాత కలుగ జేసుకుంటారా లేక ముందుగా మేల్కొని ఏమైనా చేస్తారా అని అడుగుతున్నాను ప్రొక్యూరుమెంటు రేటు నిర్ణయించారు బస్తాకు రు. 28 50 న పై నిర్ణయించారు గత సంవత్సరం కూడ అట్లాగే చెప్పారు కాని సరైన టైములోపోయి ధాన్యం కళ్ళంలో ఉన్నప్పుడే ప్రభుత్వం కొనడానికి ఈనాటికీ ప్రయత్నం చేయుటలేదు ఎందుకు ప్రయత్నించరని అడుగుతున్నాను కాని ఫలితంగా కృష్ణాజిల్లాలో రు 26 లకు, ఖమ్మంజిల్లాలో కూడ అదేవిధంగా కొన్నారు, నిజామాబాదు జిల్లాలో ఇంకా తక్కువ రేటుకు కొంటున్నారని [illegible]న్నాయి. ఈ ఆహారసమస్య నుంచి మరొక సమస్యమీదకు పోయే

ముందు, నిజామాబాదువద్ద జరిగే సిండికేట్ విషయం చెప్పాలి అ తరువాత తమదృష్టికి ఇంకొక విషయం తేవాల్సియున్నది సెంట్రల్ గవర్నమెంటు, పంచదారకు రు 2/ లు కమిషన్ allow చేసింది కనిమన కెల్లేరు రు 2-75 పైసలు బస్తాకు కమిషన్ allow చేయడం జరిగింది 1600 బస్తాలకు ఇచ్చారు దానివల్ల 16 వేలు లాభం వచ్చింది అంటే ప్రజలు 16 వేలు నష్టపడినారన్న మాట (Interruption) ఆ date తరువాత చెబుతాను ఇది నిజమా ? రు 2/ లు కమిషన్ allow చేస్తే రు 2-75 పైసలు ఇవ్వడానికి ఎందుకు అంగీకరించారు? అది ఎట్లా జరిగింది? అది దీర్ఘంగా ఆలోచించాలని తమద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను నిజాం సిండికేట్‌లో చూస్తే-అక్కడ నాకు పరిచయం లేదు-కృష్ణలాల్ అనేవారు ఉన్నారట, వారికి వ్యాపారం moropoly ఇవ్వడం జరిగింది బస్తాకు రు 3-39 న పైసలు ఒక్కొక్క బస్తాకు లాభం కలిగిస్తున్నారని, దానిమీద తీవ్రంగా హైదరాబాదులో ఉన్న వ్యాపారస్థులు, నిజామాబాదు వ్యాపారస్థులు ఆందోళన చేస్తున్నారు ఆ చుట్టుప్రక్కల ఇంకొక రూపాయి బస్తాగింజలు కొనడానికి వారు ప్రతిఘటనగా ఉన్నారు పెద్ద వ్యాపారస్థులు కాబట్టి వారికి ప్రభుత్వ ఉద్యోగస్థులమీద చాల ఎక్కువ పలుకుబడి ఉంటుందని తమకు వేరే చెప్పనవసరంలేదు 6 వేల బస్తాలు కందసారి చక్కెర వీరికి ఇవ్వడం జరిగింది బస్తా రు. 170 లు ఉన్నది అగి రు 300 లు చొప్పున అమ్ముకొంటున్నారు అనగా రు 130 లు బస్తాకు వారికి లాభం దొరకడం జరిగింది గోధుమల విషయంలో కూడ అదే జరిగింది 200 bags ఆయనకు ఇచ్చారు ఒక్కొక్క బస్తాకు రు 5) లు ఎక్కువగా ధర నిర్ణయించడం జరిగింది దానివల్ల ఎన్ని వేలు దోచుకుంటున్నారో చెప్పవలసిన పనిలేదు హైదరాబాదులో జిస్టేట్ మిల్సు అని ఒకటి ఉన్నది అశోక్ మిల్సు అనేది ఇంకొకటట అసలు ఈ అశోక్ మిల్సు అనేది లేనేలేదట దాని ప్రొప్రైటర్సే మేనేజ్ చేస్తూ జిస్టేట్ మిల్సుకు కొంత కోటా ఏర్పాటు చేశారట అశోక్ మిల్సు అని సెంట్రల్ గవర్నమెంటునుంచి తీసుకొన్నారు ఈ రెండూ కలిపి తీసుకొని monopoly పెట్టుకొని వారి ఇష్టం వచ్చినట్లు వ్యాపారం చేస్తున్నారు అదేవిధంగా గుంటూరు జిల్లాలో E st Coast Food Products అని ఉన్నది దానికికూడ గోధుమల విషయంలో పూర్తి monopoly ఇచ్చారు దానివల్ల కొన్ని వేల లక్షల రూపాయలు కైంకర్యం చేయడం జరిగింది ఆంధ్ర స్టేటులో మొత్తం చూస్తే తాడేపల్లిలో ఒకటి ఉన్నది, విశాఖపట్టణంలో ఒకటే ఉన్నది ఇది పెద్ద పెద్ద గుత్త వ్యాపారస్థులను, కొంతమంది కోటీశ్వరులను సృష్టించడానికి ఈ విధంగా ఎందుకు ప్రయత్నిస్తున్నారో అర్థం కావడంలేదు అందువల్ల మొత్తంమీద చూస్తే ధరలు పెరగడానికి కారణం, ప్రభుత్వం అవలంభించే విధానాలు తప్ప మరొకటి లేదని విజ్ఞప్తి చేస్తున్నాను

ఆహార పదార్థాల ఉత్పత్తి ఎక్కువ కావాలని చెబుతున్నాము కొన్ని వేలమంది గత సత్యాగ్రహంలో పాల్గొన్నారు — బంజరు భూములను వ్యవసాయకూలీలకు, బీద ప్రజానీకానికి పంచిపెట్టాలని సత్యాగ్రహం చేశాము. పెట్టే ఇస్తే తమ గౌరవానికి దెబ్బ తగులుతుందని ముఖ్యమంత్రిగారు కాదన్నారు తరువాత బంజరు భూములు పంచడానికి తీర్మానము

చేశారు తరువాత 10 ఎకరాలైనా బంజరుభూములు పంచిపెట్టామని చెప్పగలరా? 15 లక్షల ఎకరాల్లో ఎకరాకు కనీసం 5 బస్తాలు పంట పండించినా 75 లక్షల బస్తాలు ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది పూర్వం బ్రిటిష్ ప్రభుత్వం, ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసింది కాని తీవ్ర పరిస్థితులు ఏర్పడినప్పుడు రైతులు కట్టలుకూడ దున్ని ఆహార ధాన్యాలు ఎక్కువగా పండించాలని ప్రోత్సహించింది కాని మన ప్రభుత్వ వైఖరి అది కాదు ఎవరైనా సాగుచేస్తే విపరీతమైన పెనాల్టీసు వేస్తున్నారు G O issue చేశారు పూర్వం కలెక్టరు విచక్షత ఉపయోగించి పెనాల్టీస్ తగ్గించడానికి అవకాశం ఉంటే, ఆ G O కూడ మార్చి— మీరు పెనాల్టీస్ తగ్గించడానికి వీలులేదని పూర్తిగా పెనాల్టీస్ వసూలు చేయాలని రామచంద్రారెడ్డిగారు ఆ G O ను అమలుచేయటం జరుగుతోంది ఆహారోత్పత్తిని దృష్టిలో పెట్టుకొని బ్రహ్మానందరెడ్డిగారు ఎప్పుడైనా బంజర్లు ఉన్నచోటికి వెళ్ళి— వాటిని సాగుచేయండి భయములేదు అని చెప్పారా? ప్రతిరోజూ ఏదో ఒక ఊరిలో ఎవరో ఒక మంత్రి ఉంటూనే ఉంటారు వారు వెళ్ళి ఎక్కడెక్కడ బంజరు భూములున్నవో సాగుచేయండని ఆహారోత్పత్తి చేయండని— చెప్పారా? లేదు రైతులమీద పన్నులభారం మాత్రం ఎక్కువ మోపుతున్నారనేది చెప్పవలసిన అవసరంలేదు 3వ పంచవర్ష ప్రణాళికలో 38 కోట్లు పన్నులు వేయాల్సి ఉంటే 55 కోట్లు వేశారనేది తెలిసినదే లేండ్ రెవిన్యూ చూస్తే 1956-57 సం॥లో 7 కోట్ల 51 లక్షలు ఉంటే 1963-64 సం॥లో 19 కోట్ల 65 లక్షలకు పెరిగింది Sales Tax 5 కోట్ల 99 లక్షలు ఉంటే 63-64 లో 17 కోట్ల 30 లక్షలకు పెరిగింది మొత్తం పన్నులవల్ల వచ్చిన రెవిన్యూ 57 సం॥లో 24 కోట్ల 64 లక్షలు ఉంటే 63-64 లో 65 కోట్ల 13 లక్షలకు పెరిగింది దానికి వ్యతిరేకంగా 1964 ఫిబ్రవరి 3 నుంచి సత్యాగ్రహ పోరాటం ప్రారంభంచేశాము 20 జిల్లాలలో 140 కేంద్రాల నుంచి 1 లక్ష 50 వేలమంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు 70 వేల మంది అరెస్టు అయినారు 1500 మందికి 3 నెలలు శిక్షవేశారు ఇంత చేస్తున్నాగాని దొంగవ్యాపారం చేసేవారిని ఒక్కరినికూడ అరెస్టుచేయలేదనేది, జైలులో పెట్టలేదనేది మన కందరకూ తెలుసు ముఖ్యమంత్రిగారు బ్రహ్మానందరెడ్డిగారు చెప్పినది— ఈ అదనపుశిస్తు క్రింద 4 కోట్ల 70 లక్షలకు పైన వసూలయితే అదిపోను పైది తగ్గిస్తామన్నారు ముఖ్యమంత్రిగారు చెప్పినమాట నిలబెట్టుకోకపోతే ఎట్లా? యావత్తు రైతాంగానికి బ్రహ్మానందరెడ్డిగారిపైన విశ్వాసం ఉండాలంటే తాము శాసనసభా వేదిక మీద చెప్పినది అమలు జరపాల్సిన అవసరం ఉన్నదా, లేదా? వారి వాగ్దానము అమలుజరుపుతున్నామని కావలిస్తే పన్ను ఇంకా పెంచాలంటే తరువాత చూసుకొంటామనేవారు ఆ వైఖరి అవలంబిస్తే బాగుండేది కాని వారి వాగ్దానం అమలు జరపలేదు శాసనసభ్యులందరికీ మాకు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెసు వారికి కూడ విజ్ఞప్తి చేస్తున్నాను నాల్గవ ప్రణాళికలో 60 కోట్ల రూపాయలు పన్నులు వేయాలని బ్రహ్మానంద రెడ్డిగారు ఆలోచిస్తున్నారా, లేదా? 60 కోట్లు ఈ రాష్ట్రంనుంచి ఇస్తేనే కేంద్రంనుంచి డబ్బు వస్తుంది ఇది ఎక్కడి నుంచి తెస్తారు? మళ్లీ ఎవరిమీద

పన్నులు వేయాలని ఆలోచిస్తున్నారు? క్రిందటి ఎలెక్షన్సు అయిన మొదటి సంవత్సరంలో అదనపు శిస్తు చట్టం ప్రవేశపెట్టి పన్నులు వేశారనేది అందరికి తెలుసు మళ్లీ ఎలెక్షన్సయిన మర్నాడు 60 కోట్లు సేకరించడానికి పన్నులు తప్పకుండా పెంచివేస్తారు. కేంద్రంలో కృష్ణమాచారిగారు చెప్పారు రూ 200 కోట్లు అదనంగా ధరల పెంపకంవల్ల రైతులకు వచ్చిందట అందుకని అప్పుడే రైతుల నెత్తిమీద ఎట్లా చేయి పెట్టడమా—అని ఆలోచిస్తున్నారు ఇవన్నీ ఆలోచించండి ప్రభుత్వ విధానాలు, ఆర్థిక విధానాలు, మార్తాయా, లేదా? మారకపోతే 4వ ప్రణాళికలో ప్రజల పరిస్థితి మరీ అధ్వాన్నం అవుతుంది నిజాం సిండికేట్ లాంటివి అవ్వాయి చువ్వాయిలా పైకి పెరిగిపోతాయి ఎవరో కొందరు ప్రభుత్వ పదవులు ఆధారం చేసుకొని పెద్దవారయితే కావచ్చును కాని ప్రజలపరిస్థితి అధ్వాన్నంఅవుతోంది ఈ పన్నుల విధానం మారుటకు బ్రహ్మానంద రెడ్డిగారి వెనక కూర్చొన్న కాంగ్రెసు సభ్యులందరూ తప్పకుండ కృషి చెయ్యాలి లేకపోతే దేశం కాదు ముందుకుపోయేది, ముందుకు పోయేది కొంతమంది వ్యక్తులు మాత్రమే ఈ విశ్వాసరాహిత్య తీర్మానానికి ప్రభుత్వ పక్షసభ్యులు వోటు చేసినా చేయకపోయినా కనీసం తమ ఉపన్యాసాలలో అయినా సరే యీ విషయాన్ని తీసుకువచ్చి బ్రహ్మానందరెడ్డిగారు దీనిని తగ్గించటానికి తీవ్రంగా కృషి చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని చూస్తున్నాము కార్మికులు ప్రభుత్వ ఉద్యోగస్థులపట్ల ప్రభుత్వం తీసుకొంటున్న వైఖరి ఏమిటి? ఆర్ టి సి లో పని చేస్తున్నటువంటి కార్మికులు తొమ్మిదివేల మంది "ఎప్పుడో చేసుకొన్న ఎగ్రిమెంట్ అయిపోయింది, మాకు కరువుభత్యం పెంచండి" అని అడిగి ఎంతసేపటికి పెంచకపోతే ఆర్. టి సి. లో ఉన్న ఉద్యోగస్థులతో ఆ సమస్య తేలకపోతే సమ్మె నోటీసు ఇచ్చారు ఆ విషయంలో బ్రహ్మానందరెడ్డిగారు తీసుకొన్న వైఖరి ఏమిటి? ప్రభుత్వం సోషలిజమ్ అని చెప్పి —ఆ వైఖరి తీసుకొన్న తర్వాత, సోషలిజమ్ అమలు జరపటానికి మార్గం—బాట— యీ ప్రభుత్వంవారు వేస్తున్నారని ఎవరైనా అనుకొంటున్నారా అంటే ఇంత వరకూ ఎవరూ అనుకోవటంలేదు కనీసం మంత్రులైనా అనుకొంటున్నారా? కార్మికులు సమ్మెచేస్తుంటే "ఏమీ ఫరవాలేదు" అని చెప్పి ప్రభుత్వం పోలీసులు పెట్టి బస్సులు నడిపిస్తారు వారెందుకు సమ్మెచేస్తున్నారు? వారు ముఖ్యమంత్రి పదవి కావాలని సమ్మె చేస్తున్నారా? మంత్రి పదవులు కావాలని సమ్మె చేస్తున్నారా? కాదే—కరువుభత్యం పెంచండి, ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. విపరీతమైన ధరలతో తిండి గింజలు కొనుక్కోలేక, తిండిలేక, కష్టపడి బస్సులునడప లేకపోతున్నాము అని వారు కోరితే మీరు (ప్రభుత్వం) తీసుకొన్న వైఖరి ఏమిటి? బస్సులు నడపటానికి ఇతరులకు ట్రయినింగ్ ఇవ్వటం యీ రకమైన వైఖరి తీసుకొన్నారు, కేంద్రంలో ట్రయిపార్టైట్ కాన్ఫరెన్సులో కరువుభత్యానికి ధరల పెరుగుదలకు లింక్ చేసి ఉండాలి అన్నారు ట్రయిపార్టైట్ కాన్ఫరెన్స్ కేంద్ర ప్రభుత్వం సృష్టించిన సంస్థ అందులో లేబర్ మినిష్టర్ ఉంటారు కార్మికుల ప్రతినిధులు, ప్రభుత్వప్రతినిధులు యజమానుల ప్రతినిధులు అందులో ఉంటారు. వారందరూ అంగీకరించిన తీర్మానాన్నిగురించి యీ ప్రభుత్వ వైఖరి ఏమిటి?

ధరలు విపరీతంగా పెరుగుతుంటే—కరువుభత్యం ఆ రెండింటికి లింక్ చేస్తారా ? చేయరా? ఇప్పటివరకు చేయటంలేదు ఆర్ టి సి కార్మికులు, హైదరాబాద్‌లో ఎలక్ట్రిసిటి కార్మికులు సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం అవలంబించిన వైఖరి చూస్తుంటే ఒక విషయం మనకు స్పష్టంగా అగుపడుతున్నది ప్రభుత్వం తీసుకొన్న వైఖరి కార్మికులకు, ప్రజలకు అనుకూలంగా లేదు వారికి వ్యతిరేకంగా ఉంది ప్రభుత్వ వైఖరి—వరస్ట్ కేపిటలిస్ట్ మెంటాలిటీతప్ప ఇంకొకటి కాదు ప్రొడక్షన్ దృష్ట్యా అయినా సరే కొంతమంది పెట్టుబడిదారులైనా యీ కరువుభత్యం పెంచటానికి పూనుకొంటారు కాని ప్రభుత్వం అవలంబించే వైఖరి అది కాదు వారు అవలంబించే వైఖరి ఎంతసేపటికి "మాకు డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు ఉన్నవి అరెస్ట్‌చేసి జైళ్లలో పడేస్తాము" అని చెప్పే వైఖరి ఏమిటని అడుగుతున్నాను తమ కోర్కెలను ప్రభుత్వంగాని, పెట్టుబడిదారులుగాని నెరవేర్చకపోతే వాటిమీద సమ్మెచేసే ప్రాథమిక హక్కు యీ రోజున కార్మికులకు ఉంది వారియొక్క ఆ హక్కు ప్రభుత్వం తీసివేస్తే, కార్మికులు ఎన్నటికీ సహించరని యీ ప్రభుత్వానికి హెచ్చరిక చేయదలచుకొన్నాను

ఈ నాడు బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టెటిస్టిక్స్ ఉన్నది వారు చెప్పిన లెక్కలుబట్టి 19-9 నుండి 1964 వరకు చూసుకొంటే—40 పాయింట్స్ ధరలు పెరిగాయి వారికి ఇచ్చిన జీతాల పెరుగుదలలో 100 కి 50 వంతులు తగ్గించటానికి ప్రయత్నం చేసినప్పటికీ, కనీసం 20 రు లు కరువుభత్యం వాళ్లకు పెంచవలసిన అవసరం ఉంది కాని ఒకచోట 5 రు ఇంకొకరికి 4 రు లు ఇంకొకచోట 3 రు యీ విధంగా పెంచాము అయితే బ్రహ్మానందరెడ్డిగారు చెప్పే సమాధానం మనం వింటూనే ఉంటాము "కరవుభత్యం పెంచమంటారు, పన్నులు తగ్గించమంటారు, డబ్బు ఎక్కడ నుండి వస్తుంది ? అని అడుగుతారు డబ్బు ఎక్కడ నుండి వస్తుందో నేను చెబుతాను ఈ నాడు మీ కో-ఆపరేటివ్ సుగర్ మిల్స్ సరిగా పనిచేస్తున్నవా ? సుగర్ మిల్స్‌లో గత సంవత్సరంకన్నా యీ సంవత్సరం 30 కోట్ల రు లు మొత్తం మీద అందరికి లాభం వచ్చాయని ప్రభుత్వ ప్రకటన కాని మన కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీస్‌లో నష్టం వచ్చినట్లు చూస్తున్నాము కార్పొరేషన్స్‌లో 11 లక్షలు నష్టం వస్తుంది మీ వల్ల కాదయ్యా అని మేము చెప్పినంత మాత్రంచేత, నేషనలైజేషన్ పనికిరాదని రాజగోపాలనాయుడుగారు చేసే వాదన నేను చేయటంలేదు పెట్టుబడిదారులు బాగా పెరగాలని, గుత్త వ్యాపారస్థులు బాగా పెరగవలెనని రాజగోపాలనాయుడుగారు ఆ దృక్పథంతో చెప్పవచ్చును కాని మా దృక్పథం అది కాదు మా దృక్పథం—నేషనలైజేషన్ జరగాలి సక్రమంగా జరగాలి గుత్తవ్యాపారుల ప్రాబల్యాన్ని అరికట్టాలి కీలక పరిశ్రమలన్నీ జాతీయం చేయాలి, అని మేము చెబుతున్నాము నేషనలైజేషన్ చేసినంతమాత్రమున వాటిలో నష్టం రావలసిన అవసరం ఏమిటి ? అసమర్థత లంచగొండితనం ఇవి ప్రబలిపోతున్నాయనే విషయం మీకు తెలిసినదే కోఆపరేటివ్ సుగర్ మిల్స్‌లో ఎందుకు నష్టం వచ్చింది ? శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి ఆముదాలవలస కోఆపరేటివ్ సుగర్ మిల్స్ మీద రిపోర్టులు వచ్చాయి కాని ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోటానికి పూనుకోలేదు, అనేక కోఆపరేటివ్ సుగర్ మిల్స్‌లో నష్టం వస్తుందని ఇది

వరకే చెప్పాము వాటిని సరిచేయటానికి పూనుకోలేదు ప్రభుత్వంయొక్క హామీలుగాని పెట్టుబడిగాని మొత్తం కోటి రూపాయలు ఉంటే-10 లక్షలో, 15 లక్షలో ఇచ్చారనిచెప్పి, ప్రయివేటు వ్యక్తులకు దానిమీద పెత్తనం అంటగట్టారు వారు దానిని సంస్థగా మార్చటానికి ప్రయత్నం చేస్తున్నారు మొదట అనేకం కోపరేటివ్ సంస్థలుగా ప్రారంభమయి, ప్రయివేటు సంస్థలుగా మారిన సంగతి మనకు తెలిసినదే ఉయ్యూరులో ప్రారంభమైన సుగర్ మిల్లు కోపరేటివ్ సంస్థగానే మారింది చివరకు దానిని అమ్మటం,అది ప్రయివెట్ కంపనీగా మారటం జరిగింది పాలకొల్లులో ఉన్నది ఏ హరిశ్చంద్రప్రసాద్ గారో, శ్రీకాకుళంలో ఉన్నది ఏ రాజగోపాలనాయుడుగారో కొనుక్కోటానికి తగు ప్రయత్నాలు, ప్లానులు జరుగుతున్నాయి ఇదివరకు పబ్లిక్ సెక్టార్ లో ఉన్నటువంటి పేపర్ మిల్స్‌గాని, ఆల్విన్స్‌గాని ప్రభుత్వం ఏ విధంగా తీసుకుపోయి ప్రయివేట్ వాళ్లకు ఇచ్చారో, అదేవిధంగా యీ నాడు కో-ఆపరేటివ్ మిల్స్ అని పెట్టి, వాటికి నష్టం వచ్చిందని చెప్పి, వాటిని తీసుకువెళ్లి ప్రయివేటు వ్యక్తులకు అంటగట్టే దృక్పథం, వైఖరి యీ ప్రభుత్వానిది తప్ప- వేరొకటి కాదు ఈనాడు ప్రభుత్వానికి డబ్బు కావాలంటే చాలా మార్గాలు ఉన్నవి బ్యాంకులు జాతీయం చేయటంద్వారా డబ్బు వస్తుంది ఈ మధ్యకాలంలో విపరీతంగా లాభాలు సంపాదించిన వారిపైన, కోటీశ్వరులపైన అధిక పన్నులు వేయాలి ప్రభుత్వం యొక్క పన్నుల విధానం మారాలి ప్రతి ఎకరం సెంటు ఉన్నవారిపైన పన్ను వేయటం—ఎంత సేపటికీ అమ్మకంపన్ను, భూమిమీదపన్ను—యీ రెండింటి మీదనే ఆధారపడితే డబ్బు ఎక్కడ నుండి వస్తుంది అనే ప్రశ్న శాశ్వతంగా మనముందు ఉంటుంది నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఎంతో డబ్బు దుర్వినియోగం-అవుతున్నది దానిలో ఉన్న దుర్వినియోగం ఆపితే తేలిగ్గా మన ప్రభుత్వ ఉద్యోగస్థులకు జీతాలు పెంచగలుగుతాము వేజ్ బోర్డ్స్ ఉన్నవి అవి సరిగా నిర్ణయించేటప్పుడుకూడ, కార్మికుల యొక్క అవసరాలు దృష్టిలో పెట్టుకొని వారి యొక్క జీతాల నిర్ణయం చేయలేక 14 పరిశ్రమలలో యీ వేజ్ బోర్డు నిర్ణయం అమలు జరిగింది అది యీ నాడు పరిశ్రమలలో అమలు జరపటానికి ప్రభుత్వం ముందుకురాలేదు క్వాసీగవర్నమెంట్ బాడీస్ లో అయినా, వేజ్ బోర్డు నిర్ణయాలు అమలుజరుపుతారా అంటే లేదు కోపరేటివ్ సుగర్ మిల్స్‌లో కార్మికులకైనా అమలు జరుపుతున్నారా అంటే లేదు అక్కడైనాసరే, ట్రయిపార్టేట్ కాన్ఫరెన్స్ ఆదేశాలననుసరించి, వేజ్ బోర్డ్సు చేసినటువంటి నిర్ణయాలను ప్రభుత్వం ఎందువల్ల అమలుజరపటంలేదో నాకు మాత్రం అర్థం కావటంలేదు సర్వరాయటెక్స్టయిల్స్‌మిల్ కాకినాడలో ఉంది అక్కడ అమలుజరపరు. ఏలూరు, గుంటూరులో యీ వేజ్ బోర్డు నిర్ణయాలు అమలు జరపనందున బ్రహ్మాండమైన సమ్మెలు జరిగాయి దానిమీద ప్రభుత్వం తీసుకొన్న వైఖరి ఏమిటి? ఆ నిర్ణయాలు అమలుజరుపుతారా లేదా, అని ప్రభుత్వం పెట్టుబడిదారు [illegible] తీసుకునే [illegible] కాదు, ప్రభుత్వం కార్మికులపైన నిర్బంధ విధానాలు [illegible] జరుపుతున్నారు. [illegible] చేస్తున్నటువంటి వారిని [illegible] చేశారు, [illegible] చేయటానికి. [illegible] ప్రభుత్వం [illegible] ప్రభుత్వం [illegible]

యొక్క యీ వైఖరి మార్చుకోవలసిన అవసరము ఉన్నది ఈ రోజున మినిమమ్ వేజెస్ కొన్నిచోట్ల నిర్ణయంచేశారు చాలా తక్కువ నిర్ణయించారు ఏ మాత్రం సరిపోదు ఆ మినిమమ్ వేజెస్ యాక్టు తిరిగి ప్రభుత్వం రిఫర్ చేయకుండానే నోటిఫికేషన్‌ద్వారా మార్చటానికి వీలుంది ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి వాటిని ఆపే శక్తి యీ ప్రభుత్వానికిలేదు కనీసం మినిమమ్ వేజెస్ యాక్టును మార్చటానికి ఎందువల్ల ప్రయత్నం చేయరు ? నోటిఫికేషన్ ద్వారా మార్చటానికి వీలున్నప్పుడు దానిని ఎందువల్ల మార్చరో అర్థం కావటం లేదు తప్పకుండా ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్‌ద్వారా వాటిని మార్చవలసినటువంటి అవసరం ఉంది పారిశ్రామిక రంగం గురించి-పరిశ్రమలు ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే విషయాలలోకి పోవటానికి నాకు టైమ్‌లేదు ఇప్పుడు అనేక కార్పొరేషన్స్ పెడుతున్నాము నేషనలైజేషన్‌కు, కార్పొరేషన్‌కు వ్యత్యాసం ఉన్నదనే విషయం మరచిపోకూడదు మేము నేషనలైజేషన్‌కు అనుకూలురము ప్రభుత్వ రంగములో పరిశ్రమలు అభివృద్ధిచెందాలి అని కోరుతున్నాము ప్రభుత్వం కార్పొరేషన్ పెట్టి దానిద్వారా జరుగుతున్న దుబారా ఇంతా అంతా కాదు మైనింగ్ కార్పొరేషన్ మీద ఒక రిపోర్టు తయారుచేశాము అదంతా చదవటానికి టైమ్‌లేదు అందులో చాలా ముఖ్యమైన విషయాలు మాత్రం ఉన్నవి దానిలో చూస్తే, ఏ రకంగా ప్రభుత్వం దోచుకోబడిందో దీంట్లో వివరంగా తెలియజేశారు అక్కడ ఉన్నటువంటి మేనేజింగ్ డైరక్టర్‌యొక్క బాధ్యత ఎంతో తెలియజేశారు అది ఇచ్చి చాదాపు సంవత్సరం కావస్తున్నది ఇంతవరకు దానిపై ఏమి చర్య తీసుకొన్నారు? ఏమైనా విచారణ జరిపారా ? దాంట్లో ఖచ్చితంగా అగుపడుతున్నది —లక్షల రూపాయలు అనవసరంగా యీ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధిపూర్వకంగా ప్రయివేట్‌గా ఉన్నటువంటి కంట్రాక్టర్లకు ఎట్లా కట్టబెట్టారో దీనిలో వివరంగా సూచించబడింది ఆ విధంగా సూచిస్తే, దానిని ఇంతవరకు ప్రభుత్వం ఆలోచించిందిలేదు.

"Thus the Corporation incurred up to 15th December 1963 an expenditure of Rs 8 lakhs and odd for sending the ore to Gannavaram by road and from there to Kakinada by rail"

"With the object of exporting as large a quantity of ore as possible before the international price fell an extra payment at the rate of Rs 2-95 per ton was paid to the contractor"

Strangely enough a copy of the vital document is not available for production before the Committee' ఒక document ఉన్నది ఆ document పోయిందని చెప్పారు అదనంగా రేటు దేని ప్రకారం యిస్తున్నారు అని అడిగితే ఆ document పోయింది మాదగ్గర లేదని కమిటీముందు చెప్పడం జరిగింది This is about the payment of incentive unitage at Rs 50 per unit It would have been cheaper by over 63% అవన్నీ కూడ చదివేందుకు time లేదు. Mining Corporation కూడ అదేవిధంగా ఉన్నదని మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కొన్ని కంపెనీలకు యివ్వడం జరిగింది Swasthik Manufacturing Company కి

దీనిలోనుంచి 80 వేల రూపాయలు యిచ్చారు అది నష్టంతో నడుస్తున్నదని, నష్టంగా, నడిచే కంపెనీలకు యిస్తున్నారేమో నాకు తెలియదు Vasantha Soap Factory అని బెజవాడ దగ్గర ఉన్నది రెండు లక్షల పెట్టుబడి పెట్టారు దివాళ తీసినది అది ఏమైనదో తెలియదు అదే విధంగా Mannadi industries అదే విధంగా ఉన్నది రెండు లక్షలు ఉన్నాయి దానిలో పెట్టారు అది ఒక మంత్రిగారికి భాగం ఉన్నదని చెప్పారు అది ఎంతవరకు ఉన్నదో నాకు తెలియదు, మంత్రిగారు తమయొక్క అధికారాలను ఉపయోగించుకోవడం ఎంతవరకు మంచిది అనే విషయం ఆలోచించమని మనవి చేస్తున్నాను అంతే కాదు నెల్లూరులో Milk products అని ఉన్నదట, దానికి 72 లక్షలు పెట్టుబడి దానిలో 30 వేల రూపాయలు అప్పుడే తీసుకొన్నారు దానిలో కూడ ఒక మంత్రిగారికి సంబంధం ఉన్నదని నాకు తెలుస్తున్నది అది కూడ ఆలోచించమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను వీటన్నిటిని గురించి summarise చేస్తూ ఒక విషయం చెప్పతాను మొదటి నుంచి ప్రభుత్వం ఏర్పడ్డప్పటినుంచి కూడ మంత్రులుగా ఉన్నటువంటి వాళ్ళుగాని, వారికి సంబంధించిన వాళ్ళుగాని ఎంత డబ్బు తీసుకున్నారు ఎంత కట్టారు అనే విషయం చెపుతున్నాను ముఖ్య మంత్రిగారి దృష్టికి వచ్చినదో లేదో తీసుకొని విచారణ చేయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను తెనాలిలో textiles factory పెట్టారు అది ఏమి అయినదో తెలియదు అప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు మంత్రిగాలేరు డబ్బు యిచ్చారో లేదో తెలియదు Andhra State, Madras State తో కలిసి ఉన్నప్పుడు అది అట్లాగే ఉన్నది Mannadi industry అని యిందాక చెప్పాను దానిలో మంత్రిగారికి ఒక భాగం ఉన్నది దాని విషయం చెప్పాలి చెన్నారెడ్డిగారి విషయం వచ్చినది కనుక దాని విషయం తిరిగి చెప్పలేదు Anam's industries గురించి చెప్పాను 1954 సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో రూ 1,75,000 ల మొత్తం ఒక మంత్రిగారి కుటుంబం ద్వారా తీసుకొన్నారు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను దానిలో ఎంతవరకు pay చేశారు ఎంతవరకు pay చేయలేదు 1954 సంవత్సరం దగ్గరనుంచి ప్రభుత్వం డబ్బులు రూ 1,75,000 ఒకరి కుటుంబం మీద ఉంటూ ఉన్నది అంటే దాని వల్ల ప్రభుత్వానికి ఏమి వచ్చిందో ఒకతడవ ఆలోచించండి అని మనవిచేస్తున్నాను A I C C గుంటూరులో జరిగింది చాల బాగా ఉన్నది దాదాపు ఒక కోటి రూపాయలు ఖర్చు పెట్టారు అనుకొన్నారు రోడ్లన్నీ బాగుపడతాయేమోనని సంతోషించాము ఏదో మొత్తం మీద జాగ్రత్తగా తాపీగా చేసి గుంటూరు అంతా పెద్ద బ్రహ్మాండంగా చేస్తే చాల సంతోషించేవాళ్ళం, చెట్లకు కాంగ్రెసు జండాలు కట్టారు. కాంగ్రెసు వలుకుబడి తాటి చెట్లమీద చింతచెట్ల మీదనా? ఇంక ఎక్కడా లేదా? ఆ చెట్లన్నిటికి జెండాలు దానికి లక్ష రూపాయలు వ్రాసిపారేశారు Public meeting అన్నిటికంటె తీవ్రమైన విషయం Police Parade ground లో public meeting పెట్టడానికి మిగలిన వారికి permission లేదన్నారు ప్రధాన మంత్రి వస్తారు పెట్టాము అన్నారు దాని ఖర్చుకూడ ప్రభుత్వ account లో వ్రాశారు, 9,500 రూపాయలు వారికి లెక్క కాదు ఎవరి నెత్తిమీద మొట్టినా రూ 9,500 పారేస్తారు ఆ ధైర్యం వారికి ఉన్నది. కాని ఆ రకంగా చేయడం పొరపాట్లన్నీ

మాత్రం మనవి చేస్తున్నాను ప్రభుత్వ సిబ్బందినందరినీ ఉపయోగించుకున్నారు ఏమి హక్కు ఉన్నదని అడుగుతున్నాను All India Congress కావచ్చు ఎవరైనా కావచ్చు మీకు మనుష్యులు లేకపోతే అడగండి, ప్రభుత్వ సిబ్బందినంతా కాంగ్రెసువారు ఉపయోగించుకుంటున్నారు అంతేకాదు, ప్రభుత్వ zinc sheets, pipes అన్నిటినికూడ ఉపయోగించుకోవడం జరిగింది ఇది చాల అక్రమం అని మీ దృష్టికి తీసుకువస్తున్నాను మరొక ముఖ్యమైన విషయం ఉన్నది regarding appointments ఉద్యోగస్థులు అంతా ఎంతో ఆందోళన చెంది అసంతృప్తి చెందుతున్నారని నేను తెలియజేస్తున్నాను ముఖ్యంగా 1960 62 దగ్గరనుంచి చూసుకున్నట్లయితే appointment విషయంలో, P W D లో జరుగుతున్నటు వంటి కుంభకోణం, అన్యాయాలు యింక ఎక్కడా జరగలేదు అని నేను చెప్పగలను Appointments లో కాంగ్రెసు M L As ను District Judges గా appoint చేస్తున్నారు ఇదేమిటి? న్యాయం ధర్మం యివన్నీ ఉండాలి కదా! నిన్నటిదాకా M L A గా కూర్చుని ఉంటాడు అక్కడికి పోయి అదేరకమైన attitude తో పనిచేస్తారు కొన్నాళ్ళు practice చేసిపోతే అదొకమాదిరిగా ఉండేది అది లేదు ఇంకొక Ex M L A ను Service Commission Member గా వేశారు Service Commission Member గా వేయడానికి qualifications అక్కర లేదా? అట్లా అయితే మేము చాల మందిమి ఉన్నామే Qualifications లేకుండా ఉద్యోగాలు యిచ్చేటట్లయితే, qualification లేనటువంటి ఉద్యోగం ఏదైన ఉన్నదంటె Service Commission Membership యేనా? ఒక ఆయనను Additional Public Prosecutor గా చేశారు బంగారురాజుగారు ఆయనను Additional Public Prosecutor గా వేశారు ఆయనకు ఉన్న qualification ఏమిటి అని అడుగుతున్నాను ఈ రకంగా వేయడం ఏమిటి? పూర్వం రామస్వామిరెడ్డిగారిని వేశారు retire అయినారు I C S చేశారు అని చెపితే ఏదో న్యాయంగా ఉంది ప్రజలకు నమ్మకం ఉన్నవాళ్ళను వేయాలి గాని, తమ పార్టీవాళ్ళను వేస్తే, కాంగ్రెసువారు చెప్పినవాళ్ళకు ఉద్యోగాలు యిచ్చే తంతు తప్ప మరేమి కాదని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను Public prosecutors ను appoint చేయటంలో కలెక్టరు recommend చేసిన వాళ్ళను, practice ఉన్నటువంటి వాళ్ళను కాదు వేసేది అన్నిటికి political ప్రమేయమే, ఈ రోజున corporations చూస్తున్నాము Director, Chairman గా ఎలాంటి వాళ్ళను వేస్తున్నాము ఏ పరిశ్రమలలో అనుభవం ఉన్నదని మీ వాళ్ళను మీ M L A లను తీసుకుపోయి వేశారు కష్టపడి పనిచేసే వాళ్ళలో మమ్మల్ని వేస్తె కష్టపడి పనిచేసి దానినంతా సక్రమంగా అట్టే పెట్టేవాళ్ళమే అనేక పాటల్లో ఈ రోజున యింత తీవ్రమైన విమర్శ వస్తున్నది మీ వాళ్ళను వేయడానికి అభ్యంతరం లేదు ప్రతి పక్షాలలోనుంచి, అనుభవం చూపకుంటే మా అందరికంటె ఎక్కువ అనుభవం ఉన్న తెన్నేటి విశ్వనాధంగారు ఉన్నారు శక్తి సామర్థ్యాలతో పని చేయాలంటే మా ప్రక్కన సుందరయ్యగారు ఉన్నారు కూడ ఏడంగా మేము ఏదో కొద్దో గొప్పో పని చేస్తూనే ఉంటాము ఇంత మంది ఉండగా పక్షపాత వైఖరితో సహాయం చేసుకోవడం మీ పార్టీకి ఉద్యోగం లేని వారికి ఉద్యోగాలు కల్పించాలనే దుర్బుద్ధితో కాకపోయినట్లయితే మీరు

యిలాంటి వాళ్ళందరిని వేశారు ఎందువల్ల అని నేను అడుగుతున్నాను More Production విషయంలో P W D మంత్రిగారి వైఖరి ఏ మాత్రం సమంజసంగా లేదని అతి సున్నితంగా చెప్పదలచుకొన్నాను వారు యిక్కడ లేరు ఉంటే కోపం వస్తుంది చాల తక్కువ మాటలతో ఎక్కువ విషయాలు చెప్పదలచుకొన్నాను నెల్లూరు జిల్లాలో మారెళ్ళవాగు స్కీము అని ఉన్నది construction of a tank Rs 6 lakhs చేశారు Later the site was asked to be shifted మూడు ఫర్లాంగులు పైకి మార్చారు S E investigation చేసి యిది మారిస్తే లాభం లేదు అదనంగా ఆయకట్టు దీని క్రింద రాదు వద్దు అని చెప్పారు నువ్వు ఎవరు చెప్పేది నేను చెప్పాను చేసెయి అన్నారు ఎట్లాగో అట్లా చేసేశారు దానివల్ల 56 వేల రూపాయలు నష్టం వచ్చినదని A G Report Public Accounts committee లో ఈ విషయం బైటపడింది ముఖ్యమంత్రిగారు చూశారో లేదో నాకు తెలియదు ఈ మంత్రి వర్గంలో మంత్రులందరికి సంపూర్ణమైన స్వాతంత్ర్యం ఉన్నదనే విషయం స్పష్టంగా ఈ పరిపాలన చూసిన తరువాత బోధ పడుతుంది ఏ మంత్రిఅయినా తన యిష్టం వచ్చినట్లు ప్రవర్తించగలరు ముఖ్యమంత్రిగారికి వారి మీద ఏమీ అధికారం లేదనే విషయం స్పష్టంగా బోధ పడుతున్నది నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో గత సంవత్సరం ముఖ్యమంత్రిగారి దగ్గరకు serious allegation వచ్చినాయి విచారణ జరుపుతూ ఉంటే ఎందువల్ల ఆపుచేశారు మీరు deny చేయవచ్చు, దబాయించ వచ్చు ఏమైన చేయవచ్చు ప్రజలు ఉన్నారు నేను చెప్పిన ప్రతి విషయాన్ని సత్యం సత్యం అని చెప్పడానికి వెనకాల ప్రజలు ఉన్నారనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను ఈ దగదార్తి కాలవ ఉన్నది కావలి తాలూకాలో The Ayacut under this scheme is covered by Kavali canal కావలి canal క్రింద అది ఏమైన సరిపోతుందా ? కాని దానిని కూడ ఈ మంత్రిగారు దీనితోనే sanction చేయడం జరిగింది అన్నిటికంటె వెనకాల పడ్డ ప్రాంతం మా ప్రాంతం ఉన్నది కోనాయిపాలెం గ్రామం, S. E దగ్గర నుంచి అంతా recommend చేశారు మినిస్టర్‌గారు కాదు అన్నారు అట్లా పడి పోవలసిందే అతీగతీ లేదు డొక్కల కాలవ ఉన్నది రు 4 లక్షలు దాని క్రింద కూడ క్రొత్తగా వచ్చే ఆయకట్టు లేదు అది కూడ sanction చేశారు రాళ్ళవాగు అని ఉన్నది ఉదయగిరి తాలూకాలో అదీ నిరుపయోగం అది sanction చేశారు అన్నిటికంటె దురదృష్టకరమైన విషయం ఏమిటంటే అనంతపురం జిల్లా సంజీవరెడ్డిగారి జిల్లా, నాగిరెడ్డిగారు, ఆదినారాయణరెడ్డిగారు M L A, లంతా ఉన్న జిల్లా గుత్తి తాలూకాలో పురిటవంక అనే వాగు ఉన్నది దానికి ఒక క్రొత్త చెరువు నిర్మించడానికి 16 లక్షల రూపాయలు sanction చేశారు దానికి technical sanction కూడ వచ్చింది 6 లక్షలు ఖర్చు పెట్టమని కూడ వచ్చింది ఇక్కడ మాత్రం ఆపివేయమని ఉత్తరాలు కూడ వెళ్ళాయి కారణాలు ఏమిటో చెప్పవలసిన బాధ్యత వారిపై వున్నది. అధ్యక్షా, మరొక ముఖ్యవిషయం చెప్పి నేను మీవద్ద సెలవుతీసుకుంటాను ఈ రోజున ప్రమోషన్ల విషయం చెప్పవలసివున్నది ఇది చాలా ముఖ్యమైన, విషయం. మీరు కూడా దీనిని శ్రద్ధగా వినాలి

(Mr Speal er in the Chair)

ఎందుకంటే— మీరు కూడా ప్రభుత్వోద్యోగుల సాధకబాధకాలను గమనించక పోతే వారు చాలా యిబ్బంది పడిపోతారు రంగనాథస్వామి అయ్యర్ సి ఇ ఇచ్చారు పేర్లు చెప్పకుండా చెప్పమంటే చెబుతాను అందువల్ల చాలా చిక్కులు కూడా వున్నాయిగదా ఇచ్చారు ఇచ్చే సమయానికి యీాయన సీనియర్ మోస్టా ? కాదు ఆయన కంటే సీనియర్ యిద్దరు ముగ్గురు వున్నారు ఎందువల్ల యిచ్చారు ? పోనీ, పెద్దగా, బ్రహ్మాండమైన అడిషనల్ క్వాలిఫికేషన్స్ ఏమైనా వున్నాయా ? లేవని తెలుసు పెద్ద పెద్ద మంత్రులు కూడా సర్టిఫై చేశారు లేవని అయినప్పటికి యిచ్చారు అదిపదిలేసినా యింకా పరిస్థితి ఏవిధంగా వున్నాదో చూడండి ముఖ్యంగా పి డబ్ల్యు డి నుండి బయలుదేరుతారు, ఫ్యాక్టరీ యినస్పెక్టర్సుగా చెరడం తేలిక కాబట్టి దానిలో చేరతారు ఫ్యాక్టరీ యినస్పెక్టరు అంటే ఎ ఇ గ్రేడు, అక్కడ నుండి పి డబ్ల్యు డి లోకి ఇ ఇ గా వస్తారు అక్కడ నుండి యస్ ఇ గా హైవేస్ లోకి వస్తారు తరువాత సి ఇ గా పోతారు జీవితాంతం ఆ డిపార్టుమెంటులో వుండి గడుపుతున్న వారికి ప్రమోషన్స్ లేవు అంతేగాదు మంత్రిగారికి కూడా తెలిసి వుంటుందనుకుంటాను. ఈ ప్రమోషన్స్ లిస్టు, సీనియారిటీ లిస్టు మెయిన్టెయిన్ చేయడంలో ఒక డిపార్టుమెంటును యింకో డిపార్టుమెంటును మిక్స్ చేసే అధికారం వున్నదా ? అని అడుగుతున్నాను మంత్రిగారికి కూడా యీ హక్కు వున్నదా ? అని అడుగుతున్నాను మంత్రిగారికి కూడా లేదు అయినప్పటికి కూడా చేయడం జరుగుతున్నదని చెబుతున్నాను దానిని ఇలస్ట్రేట్ చేయడానికి రెండు మూడు విషయాలు వున్నవి మళ్లీ పేర్లు చదవకతప్పడంలేదు

P R Gopalakrishna Reddy S E worked as A E in 1956 Highways, seniority fixed by G O అప్పుడు ఒక జి ఒ యిష్యూచేశారు సీనియారిటీలో ఒక సంవత్సరం తగ్గితే జి ఒ ఇష్యూచేశారు 1962లో ఆయన పెటిషన్ పెట్టుకున్నాడు నా సీనియారిటీ నాకు యిప్పించమని దానిని రివైజ్ చేశారు రివైజ్ చేశాక ఇ ఇ యిచ్చారు ఇవ్వడం వల్ల 30 మంది నష్టపోయారు 30 మంది ఉద్యోగులు యీనాడు తీవ్రమైన అసంతృప్తితో వున్నారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను తరువాత, జి కె రెడ్డి, యస్ ఇ, వున్నారు వారి విషయం కూడా అంతే ఫాక్టరీ ఇనస్పెక్టరుగా బయలుదేరారు ఈ రోజున తీసుకొచ్చి యస్ ఇ గా కూర్చోబెట్టారు దీనివలన వచ్చే నష్టాన్ని గమనించారా ? ఎంత మంత్రులు అయినప్పటికి, వున్న రూల్సును మార్చి అనేకమంది సీనియారిటీని పోగొట్టడానికి వారికేమి హక్కువున్నదని అడుగుతున్నాను దానివలన తీవ్రమైన నష్టాలు వుంటాయని మీ దృష్టికి తీసుకువస్తున్నాను ఈ రకంగా మార్చే హక్కు మద్రాసు రాష్ట్రంలో లేదు.ఆంధ్రరాష్ట్రంలో లేదు హైదరాబాదు రాష్ట్రంలో లేదు 1962 తర్వాతనే యీ హక్కు కూడా మంత్రివర్గం స్వీకరించిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను జి.కె రెడ్డి, యస్ ఇ., వున్నారు ఆయన విషయంలో కూడా వున్నది. ఆగయన యస్ ఇ ఇచ్చారు అప్పటివరకు సివిల్ క్రింద వున్న ఒక డివిజన్ను

మెకానికల్ క్రింద మార్చి ప్రత్యేకంగా యస్ ఇ గా యివ్వడానికి పూను కున్నారు సీనియారిటీ చూసుకుంటే యితరులు చాలామంది, సీనియర్స్ వున్నారు సీనియర్సు వున్నప్పటికీ కూడా ఇచ్చారు దీనివలన వచ్చే దుష్ఫలితాలు మరచిపోకూడదని నేను హెచ్చరిక చేస్తున్నాను దీనిని చాలా తీవ్రంగా ఆలోచించాలి ఈయనకు యివ్వడంవలన 50 మంది యొక్క సీనియారిటీ పోయిందనే సత్యాన్ని మరచిపోగూడదని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను ఇవన్నీ తప్పకుండా, తీవ్రంగా ఎగ్జామిన్ చేయించవలసిన అవసర మున్న విషయాలని మరొకసారి మీదృష్టికి తీసుకువస్తున్నాను

తర్వాత, అన్నింటికంటె ముఖ్యమైన విషయం సర్వీస్‌కమిషన్ పబ్లిక్ సర్వీస్‌కమీషన్‌లో మన చుట్టాలను, పక్కాలను రాజకీయ బాధితులను, బంధు వులను తీసుకురావడంవల్ల వచ్చిన నష్టం ఒక్కసారి చూడండి రీసెంట్‌గా 123 మంది ఎ ఇస్ రెగ్యులరైజ్ కాబడ్డారు సర్వీస్ కమిషన్‌లో ఎట్లా జరుగు తున్నదో మీకు తెలుసు ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ ఒకటి, రెండు, మూడు అని యిస్తారు అది రెండు సంవత్సరాలని యిచ్చిపడేశారు 123 ఎ ఇస్ ను చేసేప్పుడు సీనియారిటీ లేదు, కెపాసిటీ లేదు, ఏమీలేదు వారి యిష్టం వచ్చినట్లుగా చేయడం జరిగింది ఎందువలన ఆ విధంగా జరిగింది ? అసలు అట్లా చేసేహక్కు వారికి వున్నదా ? ఇటువంటి ప్రొసీజరు ఎందుకు ప్రారం భిస్తున్నారు ? అనే విషయం తీవ్రంగా ఆలోచించాలని మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవన్నీ నిజం కాదంటే మేము చాలా సంతోషిస్తాము ఈరోజున ఉద్యోగులు ఎంతో బాధపడుతున్నారు అసోసియేషన్ ఆఫ్ ఇంజనీర్స్ అడ్రెస్‌లో ప్రమోషన్స్ గావాలంటే రాజకీయాలు తప్ప వేరే లేదనే వాక్యం కూడా ఒకచోట వ్రాసినట్లు నాకు గుర్తు ఎంతదూరం పోయిందో చూడండి ఎంతగా అసంతృప్తి ప్రబలిపోయిందో గమనించండి ఈ రకమైన వైఖరి వలన ఎంత నష్టం కలుగుతుందో ఆలోచించవలసినదిగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను

అధ్యక్షా, తీవ్రమైన విషయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు దేశానికి యిది ఎంతో గర్వకారణమైన ప్రాజెక్టు అని అనుకుంటున్నాం ఈనాడు దాని పరిస్థితి ఏమిటి ? రెండు రోజులు కేటాయించండి నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై డిస్కస్ చేయవలసిన అవసరమున్నదని ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా మనవిచేస్తున్నాను తీవ్రమైన ఆరోపణలు వున్నాయి అసలు ప్రాజెక్టు నిలుస్తుందా, లేదా అని కూడా యింజనీర్సు యీ రోజున కొశ్చెన్ చేస్తున్నారు వరదలవల్ల కాదు How bad the construction is! అక్కడ వుండే దానిని చూస్తున్నాం ఏమి కొట్టుకుపోయినదో మంత్రిగారి దృష్టిలో ఉన్నది ఈ మధ్య, మూడవతారీఖున అనుకుంటాను— ఒక చిన్న టన్నెల్ కూలిపోయిందని నాకు నిన్నగాక మొన్న ఒక రిపోర్టు వచ్చింది పెద్ద టన్నెల్ కట్టవలసినది, అడ్డంగా పైనుండి కొండంతా పగలకొట్టి కడితే సక్రమంగా ఉంటుందనే అభిప్రాయం ఉన్నది అవన్నీ తర్వాత చర్చించవచ్చు ఈ డామ్ కొట్టుకుపోతే మన మంత్రులు దానిపై ప్రకటనలు చేశారు బ్రహ్మాండమైన వరదలు రావడం వల్ల కొట్టుకుపోయిందని, ఎప్పుడూ రానంత వరద వచ్చిందని

చెప్పారు అది సరికాదని చెప్పదలచుకొన్నాను అన్నింటికంటే బెజవాడ వద్ద వచ్చింది ఎక్కువ అది 23 7 మొన్న వచ్చింది 21 అందువల్ల ఎప్పుడూ రానంత వరద వచ్చి కొట్టుకుపోయిందని చెప్పడం సరియైనది కాదని మనవిజేస్తున్నాను ఈ మధ్య వెంకట్రామన్ కమిటీ వారు కూడా ఇందే విషయాన్ని చెప్పారు మెట్టూరు డామ్ వద్దవున్న వంతెనలు కూలినవి డామ్ దగ్గరగా కట్టడం వల్ల యీ వంతెనలు కూలినవని, ఆ విషయం తప్పకుండా మనం అంగీకరించాలి అలా అంగీకరిస్తే యీ డిజైన్ వేసినది ఎవరు ? దానికి కారకులు ఎవరు ? మన రాష్ట్రానికి 45 లక్షల రూపాయిల నష్టం రావడానికి కారణభూతమైనవారు ఎవరు ? ఇంత తీవ్రమైన యిబ్బందులు కలుగజేయడానికి కారకులైన వారెవరు ? మనం పరిశీలించవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను కొట్టుకుపోయింది, యిప్పుడేమి చేస్తున్నారు ? నిన్నగాక మొన్న, యీ వంతెన వున్నంతవరకు, యీ రాయి పనికిరాదు, ఇసుక లేదు అని సర్టిఫై చేశారు పనికి రాదు అన్నారు అవతలనుంచి రాయి తెప్పిస్తున్నాం ఇప్పుడు యీ రాయి పనికివస్తుందని చెబుతున్నారంటే కారణం ఏమిటి ? ఇంతదాకా మనచేత అనేక కోట్ల రూపాయిలు నష్టపెట్టించారని ఆ ఇంజనీర్సుపై చర్యతీసుకోవలసి వస్తున్నది పనికిరాని రాయితో కట్టి మునిగిపోయి దెబ్బతినేకంటే కొంచెం ఆలస్యంగా మంచి రాయితో కట్టుకోవడం మంచిది ఇప్పటికే చాలా ఆలస్యం చేశారు ఇంకా రెండేళ్లు ఆలస్యం అయినా సంతోషిస్తారు గాని యీ రకంగా ఒకప్పుడు పనికిరాదని, తిరిగి అదే రాయితో యిప్పుడు కట్టడానికి ప్రయత్నిస్తుంటే దాని వలన ఉపయోగం ఉండదు దానిని తప్పకుండా పరిశీలించవలసిన అవసరమున్నది ఎక్స్పర్ట్సుతో పరిశీలింపజేయవలసిన అవసరమున్నది, అంతేకాదు మాచెర్లవద్ద సిమెంటు ఇంతవరకు టెస్టు చేయలేదు ఎందుకంటే — బ్రహ్మాండమైన ప్రాజెక్టు అని మనం చెప్పుకుంటున్నాం వారు చెప్పిన దాని ప్రకారంగా చూస్తే — ఈ ప్రాజెక్టు బ్రహ్మాండమైన ప్రాజెక్టుగా మనం అట్టేపెట్టుకోవాలంటే యివన్నీ సక్రమంగా టెస్టు చేయించవలసిన అవసరమున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను ఈ ప్రాజెక్టు యింత అవకతవకగా కావడానికి కారణం ఏమిటి ? కంట్రాక్టర్సు, యస్ ఇస్ ఇంజనీర్సు ఒక కార్పొరేషన్‌గా ఒక అనఫిషియల్ కార్పొరేషన్‌గా, బలరామిరెడ్డిగారి సిండికేట్ లాగా తయారయిందని చెప్పవలసివున్నది ఎందువల్ల ? టైము వుంటే యిన్స్టెన్సెస్ కూడా చెప్పి ఋజువుచెయడానికి నా వద్ద మెటీరియల్ వున్నది ఎస్టిమేట్సు వేస్తారు, వివరంగా చెప్పమంటే చెబుతాను, అక్కడ చెంచురామిరెడ్డి అనే కంట్రాక్టరు వున్నారు మెయిన్ కెనాల్ ఎక్స్కవేషన్ 36, 37 మైలు, ఒరిజినల్ ఎస్టిమేషన్ ఏడు లక్షలు పూర్వం 25 పర్సెంట్ ఎక్కువగా షెడ్యూలు రేట్సుపై టెండరు పెడితే యివ్వకూడదని రిజెక్ట్ చేశారు కాని యితను వచ్చేప్పటికి, యీయన 30 పర్సెంట్ ఎక్కువ పెట్టారు, యిచ్చారు పోనీలే, యిచ్చుకుంటే మనకేమిటి, అని వూరుకున్నాం అక్కడ ఒక ప్రొసీజర్ ఉంటుంది ట్రయల్ పిట్స్ వేసి, సాయిల్ టెస్ట్ చేసి, ఆ రేటుపై అభిప్రాయభేదం వస్తే పైన ఎక్స్పర్ట్‌కు పంపించాలి ఆ పనులు చెయ్యాలి అదేమీ చెయ్యలేదు ప్రారంభించి చేసేస్తున్నారు తేలిగ్గా జరిగేదంతా చేసేశారు. ఆ తర్వాత పేచీపెట్టారు 'అసలు మువ్వు సరిగా

చెయ్యలేము, నీకు యివ్వడాని కిలుపేము, అని అనడానికి బదులుగా 2 లక్షల 30 వేలు అదనంగా అదనికి ఆ ప్రాజెక్టులో యివ్వడం జరిగింది ఏడు లక్షల ప్రాజెక్టు ఏమిటి, దానికి 30 పర్సెంట్ ఎక్కువ పెట్టారు అంటే రెండు లక్షల ముప్పయివేలు అదనంగా యిచ్చారు అందుకు కారణం ఏమిటి ? ఇటువంటి కేసులు ఎన్ని వున్నాయి ? ఇవన్నీ తీవ్రంగా ఆలోచించవలసిన విషయాలని మీ దృష్టికి తీసుకువస్తున్నారు ఇటువంటివి ఇంకా చాలా వున్నవని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను తరువాత కొంతమందికి యిచ్చే రేట్సులో కూడా చాలా డిస్క్రిపెన్సీ వున్నది ఆ విషయం కూడా మీ దృష్టికి వచ్చే వుంటుంది అన్నింటికంటె ముఖ్యమైనది నాగులేరు ఆక్విడెక్టు 0 లక్షల ఎస్టిమేషన్ పెద్ద బరాజ్ వంటిది దీనిని సరిగా చేస్తున్నారో, లేదో చూడవలసి వున్నది అక్కడ వున్న కంట్రాక్టరుకు, ఇంజనీర్సుకు తగాదావస్తే– ఏదో లంచం అడిగాడు, పంపించేశాము అంటే నాకు అర్థం అవుతుంది కాని ఆటువంటి పరిస్థితి ఏమీ లేదు–అనఫిషియల్‌గా ఒక కమిటీవేసి ఎంక్వయిరీ చేస్తే బ్రహ్మానందరెడ్డిగారికి ఎవరెవరు ఎంతెంత సంపాదిస్తున్నారో తెలుస్తుంది అదేమీ లేదు అక్కడవున్న ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు, కంట్రాక్టరుకు ఏదో తగాదా వచ్చింది, ఆయనను అక్కడినుండి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది అసిస్టెంట్స్ ఇంజనీర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది ఇదంతా చూస్తుంటే అక్కడ పరిశీలన అంతా చేసేది ఇంజనీర్సుగాక కంట్రాక్టర్స్ అని స్పష్టంగా మనకు బోధపడుతుంది

ఈ ప్రాజెక్టును యింతటితో ఆపుదలచేసి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేస్తేగాని- ఇట్లాగే జరిగితే నష్టం చాల వస్తుందని మనవి చేస్తున్నాను ఎక్కడెక్కడ నష్టం వచ్చిందో రెండు నిమిషాలలో చెప్పి ముగిస్తాను

Mr Speaker — You wanted two minutes I gave 5 minutes

Sri Pillalamarri Venkateswarlu — I will finish in two minutes, Sir I am winding it up, Sir

ఈ కారణాల వల్ల ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టులో కొట్టుకుపోతున్నవి అనేకం వున్నాయి ఆహారపదార్థాల సమస్య పరిష్కారం చేయడంలో విఫలం అయింది ధరలు ఏమాత్రం అదుపులో పెట్టలేకపోయింది ధరలు ఎక్కువ కావడానికి యిక్కడవున్న మంత్రివర్గం అవలంబించిన విధానాలే కారణం రైతుల మీద పన్నులు ఎక్కువ వేసింది నాలుగవ ప్రణాళికలో ఏమి చేస్తుందోననే భయాందోళనలు వున్నాయి, ప్రాజెక్టుల నిర్మాణంలో, ప్రభుత్వోద్యోగస్థుల విషయంలో, కార్మికుల విషయంలో, వ్యవసాయ కూలీల విషయంలో– యావత్తు ప్రజానీకానికి సంబంధించిన సమస్యల విషయంలో యీ ప్రభుత్వం విఫలం అయిపోయింది కనుక యీ ప్రభుత్వం మీద మేము ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానమును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) — అధ్యక్షా, ఈ మంత్రివర్గం మీద విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపక్షాలన్నీకూడ కలిసి ఎందుకు తెచ్చాయనే

విషయం ఒకటి నేను ముందుగా చెప్పవలసి వుంటుంది కాంగ్రెసు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచీ అనేక విధానాలలో అనేక అపకతవకలు చేస్తోంది ప్రజలకు ఒక విధంగా తప్పనిసరిగా, గతిలేక, దానికి అలవాటు పడిపోయే స్వభావం కూడ వస్తోంది ఇప్పుడు కాంగ్రెసు పార్టీకి 180 మంది సభ్యులు వున్నారు ప్రతిపక్షంలో కాంగ్రెసును వ్యతిరేకించే శాసనసభ్యులు 70 మందికి మించిలేరు ఈ పరిస్థితులలో విశ్వాసరాహిత్య తీర్మానం గతి ఓటింగులో తేలిపోయేటప్పుడు ఎందుకు దీనిని ప్రత్యేకంగా ప్రతిపాదించవలసిన అవసరం వచ్చింది? గత 7 ఏండ్లుగా చేసిన విధంగానే వివిధ విధానాల మీద శాసనసభలో అసంతృప్తిని, ప్రజా ఆకాంక్షను తెలియజేస్తూ ఎంతో తృప్తి పడకుండా యీనాడు ప్రత్యేకంగా విశ్వాసరాహిత్య తీర్మానం తీసుకురావడంలో ఉద్దేశం ఏమిటో కూడ చెప్పాలి స్వరాజ్యం వచ్చిన తరువాత పదిహేడేండ్ల తరువాత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడి 8 ఏండ్లకు పైగా అయిన తరువాత— యీనాడు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం పూర్తిగా విఫలత చెందడమే కాదు శాస్త్రీయం పునరాలోచించకపోతే— యీ విధానాలు యిదేవిధంగా కొనసాగిస్తూ పోతే ఎక్కడకు పోతామోనని పునరాలోచించుకొని అయినా కొత్తవిధానాలు అవలంబిస్తుందని ఏమాత్రం అయినా ఆశవుంటే, మరల కొన్ని సంవత్సరాలు యిట్లా విమర్శిస్తూనే వుండవచ్చు అనుకోవచ్చు కాని యీ మధ్యన అనేక సమస్యల మీద, దానిని పరిష్కరించలేక ప్రభుత్వం విఫలత చెందడమే కాకుండా పరిష్కరించడానికి అవలంబించిన విధానం వల్ల ప్రజల్లో, దేశంలో నానా భీభత్సము, గందరగోళము జరిగే ప్రమాదం వున్నది కాబట్టి దానిని ప్రభుత్వం వినిపించుకోక పోయినా యీ విశ్వాసరాహిత్య తీర్మానం ద్వారా యీ శాసనసభ్యుల ముందేగాక, ప్రజలముందు మరొక పర్యాయం— యీ కాంగ్రెసు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు ఏ విధంగా ప్రమాదకరమో చూపించడానికి యీ విశ్వాసరాహిత్య తీర్మానం తేవడం జరుగుతోంది ఇది ఓడిపోతుందని తెలిసినప్పటికీకూడ దీనిని ప్రతిపాదించవలసి వచ్చింది ప్రజా సమస్యలను పరిష్కరించలేక, తమ విధానాల్లోవున్న లోపాలను తిరిగి ఆలోచించుకోకుండా— ప్రభుత్వానికి ఒక దగ్గర మార్గం వుంది అది పోలీసు రాష్ట్రంలో పోలీసులు చాలకపోతే ఆల్ ఇండియాలో సైన్యం సహాయం కూడ తీసుకోడానికి అవకాశాలు వుంటాయి తిండి గింజలు అడిగితే ప్రజానీకానికి తుపాకిగుండ్లతో, లాటీ దెబ్బలతో సమాధానం చెప్పడం— యీ పోలీసు రాజ్యం క్రింద, పోలీసు అత్యాచారాలు రోజురోజూ పెరిగిపోయే విధానం కూడ ఇటీవల మరింత స్పష్టంగా ప్రజలముందు కనబడుతోంది, మరొకటి, మన భారతదేశం అంతా ఒకటే, భారతదేశంలో ఆంధ్రప్రజలు అనేవారు వున్నారు, వీరికి ఒక వ్యక్తిత్వం ఒక భాష, ఒక రాష్ట్రం వున్నాయి కొన్ని దశాబ్దాలు ఆందోళనచేసి, చివరకు శ్రీ పొట్టి శ్రీరాములుగారి ఆత్మార్పణతో సాధించిన ఆంధ్ర రాష్ట్రం, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ ఆ ప్రత్యేకత్వం ఏమీ లేకుండా కేంద్ర ప్రభుత్వం గుత్త పెట్టుబడిదారుల చేతులలో వుండి, ఏది చేయమంటే అదే చేసే విధంగా— ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం, ప్రభుత్వం ప్రతిపక్షానికి మనకువున్న రాజ్యాంగహక్కులు కూడ ప్రక్కకునెట్టి, కాంగ్రెసు ప్రభుత్వం కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఏమి చెబితే

ఇవి కాక ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి— భారతదేశం మొత్తం ప్రజానీకానికి కలిగే అన్యాయం లతోపాటు— ప్రత్యేక అన్యాయం, ప్రత్యేక అపచారం రాష్ట్ర ప్రభుత్వం ఏమీ ఎదిరించకుండా కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోతోంది ఈ మూడు ప్రధానాంశాలు ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి తెచ్చి పరిస్థితి మరింత విషమించకముందే ప్రభుత్వం తిరిగి ఆలోచించుకోడానికి అవకాశం వుంటుందని విశ్వాసరాహిత్య తీర్మానమని యీ ప్రత్యేక తీర్మానం తేవడం జరిగింది ఆహార సమస్యగురించి ముందు తీసుకుందాము ధరలు విపరీతంగా పెరిగాయనే దాంట్లో— ఎవరూకూడ కాదనలేరు తిండిగింజల సమస్యేకాదు ప్రజలకు కావలసిన అన్ని వస్తువుల ధరలుకూడ విపరీతంగా పెరిగాయి చింతపండు, మిరపకాయలు నూనె దినుసులు,— అన్నీ పెరిగాయి చక్కెర, బెల్లం— ఇవి తెలియగా వుంటాయి వీటి విషయం అట్టేపెట్టి అంతకంటె అవసరమైన ప్రతి వస్తువు ధరకూడ విపరీతంగా పెరిగింది దానిని కంట్రోలుచేసి, ప్రజలకు అందుబాటులో వుంచే విధంగా అమలు చెయడానికి ప్రభుత్వం ఏమైనా చేయగలుగుతోందా? కొత్త విధానాల గురించి ఆలోచిస్తుందా అంటే ఇంతవరకు లేదు ఆనాడు తీసుకున్న వైఖరిలో ఆ ధోరణి, మార్గం ఎక్కడా లేదు ఎంతసేపటికీ— ఇది ఒక మంత్రి చేశారనికాదు మొత్తం మంత్రివర్గం ఆలోచించవలసి వుంటుంది భారతదేశం— అంతా ఆలోచించవలసి వుంటుంది మంత్రులు అనేక అవకతవకలు చేస్తున్నారు, వాటికి అలవాటు పడ్డాము కాని ప్రజానీకానికి ఘోర విపత్తు సంభవించినప్పుడు వాటిని పరిష్కరించడానికి తమ యితర కోరికలు, అలవాట్లు ఎట్లావున్నా, కూర్చుని ఆలోచించి విధానాలు మార్చుకుంటుందా అంటే ఆహార సమస్యమీద వారు తీసుకున్న వైఖరిచూస్తే ఒకప్రక్క నిరాశ, అసంతృప్తి, కోపము ప్రజానీకానికి కలగడంలో ఆశ్చర్యం ఏమీలేదు ఆహారసమస్య యింత క్లిష్టమవ్వడానికి కారణం— ఎవరో కొద్దిమంది వ్యాపారస్థులు, దొంగ వ్యాపారుల వలననే ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయనే వాదన మేము అంగీకరించడం లేదు భారతదేశంలో కావలసిన ధాన్యంవున్నది 20-30 లక్షల టన్నులు తగ్గితే తగ్గుతుందితప్ప లేకపోతేలేదు అనే పిడివాదం, మొండివాదం ప్రభుత్వం పదేపదే చేస్తోంది విదేశాలనుంచి 30-40 లక్షల టన్నులు ఏటేటా తెస్తున్నాము, దానివల్ల సమస్య పరిష్కారం అవుతోంది అంటారు ప్రభుత్వం యిచ్చిన లెక్కలుకూడ పొరపాటు 1959-60వ సంవత్సరంలో 6 కోట్ల 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు, అన్నిరకాల తిండిగింజలు అన్నిరకాల పప్పుదినుసులు దేశంలో తయారైనట్లు లెక్కవున్నది అవతల మూడు సంవత్సరాలు— 61-62, 62-63, 63-64- ప్రభుత్వం యిచ్చిన స్టాటిస్టిక్స్‌బట్టి 61-62లో 7 కోట్ల 97½ లక్షల టన్నులు, 62-63 లో 7 కోట్ల 84 లక్షలు, 63-64లో— ఫైనల్ ఎస్టిమేట్స్— వీటిని తిరిగిచూస్తే యింకా మారవచ్చు— 7 కోట్ల 94 లక్షలు అందుచేత గత 3-4 ఏండ్లుగా 8 కోట్ల టన్నులకు మించి మనదేశంలో పప్పుధాన్యాలతో సహా తయారు కావడం లేదు దీనిలో 8 వవంతు విత్తనాలకోసం మినహాయించవలసి వుంటుంది మిగిలినదే ప్రజలకు తినడానికి లభ్యమవుతుంది దీనిని ఒక్కొక్క తలకు పంచినట్లయితే ఎంత వస్తుంది? అది సరిపోతుందా అని లెక్కవేసినట్లయితే తెలుస్తుంది ఈనాడు ప్రభుత్వం యిచ్చిన

లెక్కలనుబట్టి— ఒక సామాన్య మనిషి, భారీ పని, కాయకష్టం చేసే మనిషి కాదు ఆఫీసులో కూర్చుని కాయకష్టం లేకుండా మేధస్సుతో పనిచేసేవారికే 2,600 కాలరీస్ కావాలి 14 ఔన్సుల తిండిగింజలు, 3 ఔన్సుల పప్పుదినుసులు, 5 ఔన్సుల మాంసం-చేపలు, రెండు ఔన్సుల చక్కెర రెండు ఔన్సుల నూనె- ఇట్లా అనేకం వున్నాయి అవన్నీ సప్లిమెంటరీ డయట్‌లో వస్తాయి పుష్టికర ఆహారం- పాలు అవీ వదిలేసినా— అవన్నీ వుంటేనే 28 ఔన్సులు కావలసి వుంటుంది అవన్నీ లేకపోయినా వాటిబదులు తిండిగింజలు యివ్వకపోయినా, 2 600 కాలరీస్ కావలసిన దానికి 17 ఔన్సులు అంటే సుమారు అర్ధశేరు ఆహారగింజలు ఇచ్చినా చాలదు అది కనీసం యివ్వాలి రెండు ఔన్సుల చక్కెర, రెండు ఔన్సుల నూనెగాని, నేయిగాని, 5 ఔన్సుల మాంసము, చేపలు, కూరగాయలు, పది ఔన్సుల పాలు—వీటితోపాటు 18 ఔన్సుల బియ్యం యివ్వాలని ప్రభుత్వంయొక్క న్యూట్రిషను సంస్థవారు చెబుతున్నారు ఆ అర్ధంలో తిండి గింజలు, పప్పుదినుసులు అయినా సరఫరాచేసేపరిస్థితిలో ఉన్నారా అంటే లేదు భారత దేశం ఈవేళ ఆ పరిస్థితిలో లేదు గత నాలుగు సంవత్సరాలుగా లేదు అంతకుముందు సంగతి అట్లా ఉంచండి ఈ వాస్తవాన్ని మనం గుర్తించాలి, గుర్తించినప్పుడు ఏమిచేయాలి? 20 లక్షల టన్నులు దిగుమతి చేసుకుంటామా, 40 లక్షల టన్నులు దిగుమతి చేసుకుంటామా అనేసంగతి వేరు కొంత దిగుమతి చేసుకొంటాము అనుకోండి, కనీసం ఈ 18 ఔన్సులయినా ఒకమనిషికి ఇవ్వడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి ఆ బాధ్యత తీసుకున్నప్పుడు, ఇది ఒక రాష్ట్రానికి ఒక పట్టణానికి సంబంధించినది కాదు దేశమంతకు సంబంధించినది మొత్తం దేశాన్ని పోషించడం నాతరంకాదు ఎక్కడ అల్లరులు జరుగుతాయో, ఎక్కడ గోలఎక్కువగా ఉంటుందో అటువంటి హైదరాబాదు, సికిందరాబాదువంటి పట్టణాలను తీసుకుని అక్కడ కావలసిన లక్షటన్నులు ఎదోరకంగా తెచ్చి రేషనింగ్ ద్వారానో free market ద్వారానో తిండిపెడితే నా బాధ్యత తీరిపోతుంది అనుకుంటే ఈ సమస్య పరిష్కారం చెయలేము ఈనాటి పరిస్థితులలో భారత దేశంలో తిండి గింజలకు కరువు ఉన్నది ఈ సంగతి మనం గుర్తించాలి రెండవ విషయం—ఆంధ్రదేశం అదనంగా పండించే రాష్ట్రమని ఒక సంగీతం, ఒక అర్ధంలేని పాట ఈ ప్రభుత్వం పదేపదే చెబుతోంది ఏటేటా 6, 7 లక్షల టన్నులు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నాము లెక్కలప్రకారం ఈ విషయం ఆలోచించండి అని కోరుతున్నాను అన్నిరకాల తిండి గింజలు, పప్పుధాన్యాలు ఆంధ్రదేశంలో 1960-61లో 64లక్షల టన్నులు తయారైనాయి 1955-56లో 56 లక్షల టన్నులు, 1960-61లో 64 లక్షల టన్నులు, 1961-62లో 75 లక్షల టన్నులు తయారవుతాయని final estimates చెప్పి revised estimates వచ్చేసరికి 64 లక్షల టన్నులే తయారైనాయి. 1962-63లో 63½ లక్షలు తయారైనవి 1963-64లో final estimates 72 లక్షలు అన్నారు Revised estimates తీసినపుడు రెండు సంవత్సరాల క్రితం జరిగినట్లే అవుతుందేమో తెలియదు అనుకోండి అదనంగా [illegible] లెక్క వేసుకున్నా 70 లక్షల టన్నులుమించి ఉండదు అందులో [illegible] విత్తనాలకు, ఇతర రకాల అవసరాలకు తీసివేస్తే ఆంధ్రప్రదేశ్‌లోని

ప్రజానీకానికి లభ్యమయ్యేది 60 లక్షలు టన్నులంటే తిండిగింజలు లేవు పుష్టికరమైన మాంసాల సంగతి, పాలసంగతి అట్లాఉంచగా మనిషికి అర్ధశేరు చొప్పున ఇచ్చినా ఆరులక్షల టన్నులు చాలవు ఇంకా కొంత లోటే ఉంటుంది అట్టి సందర్భంలో ఎగుమతి చేస్తున్నామంటే ఇక్కడ ఉండే ప్రజలకు తిండిలేకుండా పస్తులుపెట్టి వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తులవారు పట్టణకార్మికులు, సంవత్సరానికి 50 రోజులలో 60 రోజులలో పస్తులు ఉంటున్నారంటే కొనుక్కోవడానికి డబ్బులేకుండా ఉంటుంటే, విపరీతమైన ధరలవల్ల డబ్బు ఉన్నవాళ్లు కొనుక్కోడానికి ఇతరరాష్ట్రాలకు పంపవచ్చును ఇతర పట్టణాలకు పంపవచ్చును నేను కోరినట్లుగా ప్రతిమనిషికి, ప్రతి వయోజనునికి అర్ధ శేరు బియ్యం—బియ్యం కాకపోతే సజ్జలైనా పరే, రాగులైనా సరే—ఇస్తే ఆంధ్ర దేశంలో ఇప్పుడు నాలుగు కోట్ల జనాభా ఉన్నది అనుకుంటే—1963-64 లో ఉన్న 360 లక్షలు 1964-65 వచ్చేసరికి నాలుగుకోట్లు అయిఉంటుంది—అందులో 85 % adult population ఉంటుందని ఇదివరకు లెక్కకట్టే అలవాటు ప్రకారం చూస్తే 350 లక్షల జనాభాకు రోజుకు అర్ధశేరు చొప్పున చూస్తే మనకు ఉండే 60 లక్షల టన్నులు బోటాబోటిగా సరిపోతాయి ఇంకా లోటుకూడా ఉంటుంది ఈ పరిస్థితులలో ఆంధ్రరాష్ట్రం మిగులు రాష్ట్రం అని మిగతారాష్ట్రాలకు పంపుతున్నామని అంటున్నారు పంపించండి, మన ప్రజలకు పస్తులుపెడుతూ ఇతరులను ఏమైనా చేయవచ్చును ఇది వరకు శాసనసభలో వివరాలు చెప్పాను

మరల చెబుతాను 1957-58 లెక్కలు నావద్ద ఉన్నవి 1963-64 లెక్కలు కావాలంటె తీసుకోవచ్చును మతిమ్మారాష్ట్రాలలో పండే ధాన్యాలు తీసుకుంటే ఒక్క బీహారు, కేరళ రెండు రాష్ట్రాలు మినహాయిస్తే, మిగిలిన ప్రతి రాష్ట్రంలోను తలసరి తయారుచేసేధాన్యం ఆంధ్ర ప్రదేశ్ కంటే పెద్ద తక్కువ లేదు పంజాబువంటి రాష్ట్రంలో కొంచెం ఎక్కువయున్నా వివిధ రాష్ట్రాలలో తీసుకుంటే తలసరి ఉత్పత్తి ఏ అర అవున్సు అటుఇటుగా సమానంగా ఉంటుంది బెంగాలు రాష్ట్రానికి నెలనెలా లక్షటన్నులు ఇస్తున్నాము బెంగాలులో 17 అవున్సులు తలకు ఉత్పత్తి చేస్తున్నారు ఆంధ్ర ప్రదేశ్‌లో 17 అవున్సులు చొప్పున ఉత్పత్తి అవుతోంది ఈ పరిస్థితిఉన్నపుడు ఆంధ్రరాష్ట్రం surplus అని ఇక్కడనుంచి ఇతర రాష్ట్రాలకు పంపుతోంటే అర్ధంలేదు ఈ రోజు కేరళ గ్రామాలలో గిద్దెడు బియ్యంకూడ ఇవ్వలేని పరిస్థితి ఉంటే మనం అర్ధశేరు చొప్పున పెట్టుకుంటే కేరళకు లేకుండా చేస్తామా, భారతదేశంలో ఏమూలనైనా కరువు ఒకచోటగదా అంటే నిజమే అవసరమైనపుడు నెలలో రెండు నెలలో మన నిలువలో ఉన్నదానినుండి పంపించండి అంతేకాని మన ప్రజలకు అర్ధశేరు తిండి గింజలు ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా ఆ బాధ్యత నాదికాదు, రాష్ట్రంలో మరిగోలగాఉన్న పట్టణాలలో ఏదోచేస్తామంటేమాత్రం ప్రజలకుతిండి పెట్టే పద్ధతికాదు ప్రజలను ఏదోరీతిగా అణచి వేసే విధానం తప్ప మరొకటి కాదు నేను ఎక్కువగా వివరాలలోనికి పోదలచుకోలేదు, ఈ ఆహారసమస్య మీద ప్రభుత్వ విధానం ఏమిటి? ఈ రోజున పెద్దగా చర్చ జరుగుతుంది, ఆంధ్ర దేశంనుంచి 7 లక్షల టన్నులు ఇతర రాష్ట్రాలకోసం వచ్చే సంవత్సరంలో కూడా పంపుతామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. కేంద్ర ఆహారమంత్రి అయిన

సుబ్రహ్మణ్యంగారు ఆంధ్ర ప్రదేశ్ నుంచి 8 లక్షల టన్నులు వాగ్దానం చేశారని అంటున్నారు ఒక లక్షటన్ను లేకదా తేడా అంటే అత్యవసర పరిస్థితులలో కరువుకాటకాలున్నపుడు ఎంత భేదము చేస్తుందో మనకు తెలుసు 7 లక్షల టన్నులు పంపాలంటే ఎట్లా పంపుతారు? ఇక్కడి ప్రజలకు ఇదివరకు మాదిరి వస్తులు పెట్టి ఏ బాధ్యత తీసుకోకుండా ఇతర రాష్ట్రాలకు పంపుతారన్నమాట తాత్కాలికంగా సహాయం చేయడానికి నాకు అభ్యంతరంలేదు బియ్యం, పప్పుగింజలు కలుపుకుని ఒక అర్ధశేరు తిండిగింజలు ఒక్కొక్క ప్రయోజకునికి ఇవ్వడానికి గ్యారంటీ తీసుకోవాలి, భారతదేశం మొత్తం తీసుకుని అందరికి అర్ధశేరు చొప్పున ఇవ్వలేము, ఇంకా తక్కువే ఇస్తామని నిర్ణయం తీసుకుంటే అది వేరేవిషయం ఈ రోజున మన దేశంలో తగినంత పంటలు తయారు కావడంలేదు కాబట్టి విదేశాల నుంచి ఎంత తెచ్చుకున్నా 40-50 లక్షల టన్నులు లేకపోతే కోటి టన్నులు తెచ్చుకున్నప్పటికి కూడా కడుపునిండా పెట్టే స్థితిలో లేము కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా కొస్త కడుపు మాడ్చి ఏదో రకంగా చేయాలి, భారతదేశం అంతా ఒకటే కాబట్టి మనం అర్ధసేరు తింటూ కెరళ వారిని ఒక గిద్దెడు బియ్యంతో బ్రతుకమని గాని లేకుంటే వస్తులుండి చావమనిగాని చెప్పలేము అందరం కొస్త బిగించుకుందాం కొస్త ఆకలితోనే ఉన్నా కొస్త పంటలన్నీ బాగా పండించుకునేదాకా చేద్దాం అంటే అభ్యంతరంలేదు అయితే దానికి మార్గం ఏమిటి? దానికి మార్గం ఒకటే కేంద్రప్రభుత్వం ఏవో కొన్ని రాష్ట్రాలు అదనపు రాష్ట్రాలు, కొన్ని రాష్ట్రాలు తరుగు రాష్ట్రాలు అనే పేరుతో ఈ అదనపు రాష్ట్రాలు ఎక్కువ ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు పంపించాలని ఏవో కొన్ని ముఖ్యమైన పట్టణాలలో రేషనింగు పెట్టి, స్టేట్యూటరీ రేషనింగో, ఇన్‌ఫార్మల్ రేషనింగో 10 లక్షల జనాభాకి మించిన వాటికి పెట్టేసి మిగిలిన వాటికి అవసరంలేదు అందులో మిగులు రాష్ట్రాలకు అసలు అవసరంలేదు అనే రకంగా తీసుకుంటే కేంద్రప్రభుత్వం తన కర్తవ్యాన్ని నెరవేర్చడంలేదు ప్రజలకు తిండిపెట్టే మొదటి బాధ్యతను కేంద్రప్రభుత్వం గుర్తించడంలేదు ఇది రాష్ట్రప్రభుత్వం కేంద్రం గ్యారంటీ చేయకపోతే నేను చేయగలిగింది ఏమిటి? వారు చెప్పిన ప్రకారమే 8 లక్షల టన్నులు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తాం, కాకపోతే హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణాలలో 14 లక్షలు 15 లక్షలు జనాభా ఉంది కాబట్టి రోజు రోజు పరిశ్రమలు అభివృద్ధి చెందుతూ ఉన్నాయి కాబట్టి చదువుకున్న వారు చాల మంది ఉన్నారు కాబట్టి గొడవ లేకుండా ఉండడానికి ఇక్కడ మాత్రం స్టేట్యుటరి రేషనింగో ఇంకో పద్ధతో పెట్టి పోషిస్తాం, కార్మిక కేంద్రాలలో మాత్రం పోషిస్తాం పట్టణాలలో గ్రామాలలో మాకు బాధ్యతలేదు, పోషించము, ఇదంతా మిగులు రాష్ట్రము అనేటట్టయితే, అదే పదే పదే ప్రభుత్వం చెబుతోంది మంత్రులు వ్యక్తిగతంగా మాట్లాడునప్పుడు ఆంధ్రదేశంలో గ్రామాల పరిస్థితి కూడా కృష్ణా గుంటూరు, గోదావరి జిల్లాలలో పంటలు బాగా పండుతున్న జిల్లాలలోని గ్రామాలలో వ్యవసాయక కార్మికులు, చేతివృత్తిదారులకు గింజలు రూపాయి పెట్టి [illegible] వే దిక్కు లేకుండా ధాన్యం అమ్ముకుంటు ఉంటున్నారు ప్రతి గ్రామం [illegible] కనీసం 5 వేల జనాభాకంటే ఎక్కువ ఉన్నచోట పెట్టి పేద ప్రజల

కైనా కాస్త చౌకగా యివ్వాలంటే అనంతా మాతరం కాదు, పెద్ద పెద్ద
పట్టణాలకే చేయలేక పోతే గ్రామాలను ఎక్కడ చేస్తాం, అందులో బాగా
పుష్కలంగా ధాన్యం పండే డెల్టా ప్రాంతాలలోని పేద ప్రజలకు ఎక్కువ
గ్యారంటీ చేస్తాం ఏదో రీతిగా తంటాలు పడుతున్నారు అన్నారు ఏదో
రీతిగా బ్రతుకుతున్నారు అన్నారు అంటే పస్తులు ఉండో, మల మల మాడుతునో
బ్రతుకుతున్నారు ఒక పూట తిండి తిని బిడ్డలకు కాస్త గంజినీళ్లు పెట్టి అప్పులు
తెచ్చుకుని విపరీతమైన నాములకు వడ్డీలు పెట్టుకుని ఏదో రీతిగా బ్రతుకుతున్నారు
కాని అది మనుష్యులు బ్రతికిన లెక్క కాదు అంతేనా మన బాధ్యత అని
ప్రభుత్వాన్ని అడుగుతున్నాను కాదు అందుచేత రేషనింగు ఒక హైదరాబాదు,
సికింద్రాబాదు అనే సమస్య కాదు, మేము చెప్పేది భారతదేశంలో తిండి
గింజల కొరత ఉంది ఆంధ్రదేశంలో బొటా బొటిగా ఉంది అర్ధ సేరు చొప్పున
వేసుకొంటే కడుపునిండా కాదు ఆ పరిస్థితులలో మొత్తం భారతదేశం అంతటా
ప్రభుత్వం బాధ్యత తీసుకుని గ్రామాలలో పట్టణాలలో ప్రతి ఒక్కరికి కూడా కనీసం
అర్ధ సేరు అర్ధ సేరులో పప్పుధాన్యాన్ని, తిండిగింజలను పెట్టే బాధ్యత తీసుకోవాలి
మొత్తం భారతదేశానికి ఒకే రేషనింగు రావలసి వస్తుంది ఆంధ్రదేశానికి రేషనింగు
వస్తుంది వచ్చినప్పుడు మొత్తం ధాన్యం ఎంత, ఎగుమతి తెచ్చేది ఎంత, ఎంత
రేషనింగు యివ్వాలని నిర్ణయించుకోవలసి వస్తుంది ఈ విధానం కాకుండా మాకు
ఏమీ బాధ్యత లేదు, ఎక్కడ గొడవ చేస్తే అక్కడ మాత్రం తాత్కాలికంగా
పెడతాం మరీ గొడవచేస్తారా పోలీసులు ఉండనే ఉన్నారు అంటే ప్రజలకు తిండి
పెట్టే విధానం కాదని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను అయితే ఈ సందర్భంలో
ప్రభుత్వం అంటుంది, 42-48 సంవత్సరాలలో రేషనింగు చూశాము, ఏ రీతిగా
రేషనింగు staff ఎంత లంచగొండి తనానికి లోబడిపోయి పెద్ద పెద్దవారి దగ్గరనుంచి
సేకరించాలని మేము చెప్తే వారు చిన్న చిన్న రైతుల దగ్గరనుంచి సేకరించి ఆఖరికి
ఒక నాలుగు సేర్లు ఒడిలో పోసుకుని తిండికి తీసుకునిపోయే వారందరినీ కూడా
పోలీసులు ఇతరులు భీభత్సం చేశారు ఆ అప్రతిష్ట మాకు 1952 ఎన్నికలలో
దెబ్బ కొట్టింది. దాని చూచి అటువంటి బాధ్యత తీసుకుంటామా? అందుచేత
రేషనింగు, కంట్రోల్సు అనేవాటి జోలికి మాత్రం పోము, ప్రజలకు తిండి లేక
మలమల మాడుతూరా అప్పుడూ మమ్మల్ని తిడతారు, లేదా రేషనింగు పెట్టి
లంచగొండితనం ఉంటే మమ్మల్ని తిడతారు తిట్లు ఎట్లాఅయినా తింటాము,
వచ్చేనష్టం, ఎట్లానూ వస్తుంది, లేనిపోని రేషనింగు కంట్రోల్సు ఎందుకనే పిడివాదం
తెస్తారు, నిజమే కేవలం ఉద్యోగస్థుల మీదనే ఆధారపడితే కేవలం వారి
పార్టీ మీదనే ఆధారపడితే తప్పనిసరిగా ఈ గతి మళ్లీ పడుతుందనే దానిలో
ఆశ్చర్యం లేదు, అనుమానం లేదు కాని అసలు ప్రజలకి తిండి యివ్వాలి
అనుకున్నప్పుడు, తక్కువ ఉన్నప్పుడు, దానికి మార్గం ఇంకొకటి ఉందా అని
అడుగుతున్నాను రేషనింగు పెట్టితీరాలి, ధాన్యం సేకరించాలి అయితే
దానిని రైతుల దగ్గర నుంచి కొనేటప్పుడు ప్రజలకు అమ్మేటప్పుడు లంచగొండి
తనానికి ఆస్కారం లేకుండా రైతుకి ప్రభుత్వం గ్యారంటీ చేసి న్యాయమైన ధర
రైతుకి దక్కేటట్లు చూడాలంటే న్యాయమైన ధర చౌకధరకి ప్రజానీకానికి
అమ్ముతున్నారని చెబుతున్నారు. ఆ ధరకి ప్రజలకు అమ్ముతున్నారా,

నాణ్యమైన పనికివచ్చే సరుకు అమ్ముతున్నారా అనేది చూడడానికి అఖిల పక్ష కమిటీలను ప్రతి షాపుకీ, ప్రతి కొనడానికి వేసిన లైసెన్సు డీలర్సుకి అఖిలపక్ష కమిటీలను వేయండి కాంగ్రెస్ పార్టీతో వేయండి, కమ్యూనిస్టు పార్టీతో వేయండి, స్వతంత్ర పార్టీ ఉంటే వేయండి జనసంఘం ఉంటే వేయండి, సోష లిస్టు పార్టీ ఉంటే వేయండి, అయిదుగురితో వేయండి వేసినప్పుడు స్థానికంగా ఒక వార్డులో ఒక గ్రామంలో ఈ అయిదు పార్టీలతో ఉన్నప్పుడు ఒకరిమీద ఒకరు చెప్పుకోవడానికి వీలుతేదు అయిదుగురు లంచగొండితనంగా ఉండడానికి సాధ్యంకాదు కొన్ని పార్టీల వారు లంచగొండితనంగా ఉండవచ్చు కొంత మంది కాకపోవచ్చు ఒకరైనా నిజాయితీగా ఉంటాడు దేశం అంతా అబద్ధాలు చెప్పేవారు లాభాలకోసం తాపత్రయ పడేవారు అనుకోను ఎప్పు డైతే అఖిలపక్ష కమిటీలు వేస్తారో పంటవేటప్పుడు, అమ్మేటప్పుడు, కొనేటప్పుడు రెండు సందర్భాలలో వేసినప్పుడు అది ప్రకటించండి ప్రతి గ్రామంలో కమిటీ వేస్తున్నాం అని గ్రామంనుంచి రైతులదగ్గరనుంచి ధాన్యం సేకరించాలన్నా న్యాయమైన ధరకి గ్యారంటీ యివ్వాలన్నా ఎలా అయిదుగురే, షాపులో ప్రతి వ్యక్తికి అమ్మాలంటే ఈ అయిదుగురికి దాని బాధ్యత స్థానికంగా ఉండాలి ప్రజలకు సమాధానం చెప్పుకోవచ్చు వారికి ప్రభుత్వ యంత్రాంగం అధికారం తోడ్పడేటట్లు చూడాలి రైతుకి న్యాయమైన ధర ప్రజలకు న్యాయంగా దొరకడానికి వీలవుతుంది ఆ మెకానిజం తప్ప ఇంకొక రకంగా ఈ సమస్య పరిష్కరించాలంటే అసంభవమైన విషయం తరువాత రెండవ విషయానికి వస్తాను ధర ఎంత ఉండాలి అనే సమస్యమీద కాంగ్రెసు ఏమి చేసింది? గ్రామాలలో ధాన్యాయులు పట్టణాలలో పెద్ద వ్యాపారస్థులు వారికి లాభదాయ కంగా ఎంత అమ్ముకోవడానికి వీలుందో దానికి దోహదం చేసేరకంగా బలపరిచే రీతిగా ప్రభుత్వ విధానాలు ఉంటాయి తప్పితే ఇంకొకటి ఏమీకాదు, ఈరోజు నిర్ణయించిన ధరతే తీసుకుందాం గత మానూళ్ళలో గత జనవరినెలలో నాకు తెలిసినంతవరకు— కొన్ని మూల మూల గ్రామాలలో తక్కువకు అమ్ముకొంటే అమ్ముకోవచ్చు—కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో డిసెంబరు ఆఖరు జనవరి నెలలో పంటవచ్చే సరికి 25–26 రూపాయలకు మానూళ్ళతో పేద రైతులు చిన్న రైతులు నిలుపుకొనడానికి శక్తిలేక ప్రభుత్వానికి కట్టేపన్నులు లేకుండా ఇంటిలో అత్యవసర పరిస్థితులలో వెంటనే కళ్ళంమీద అమ్ముకోవలసి వచ్చింది చిన్నరైతు 25–26 రూపాయలకు తన ధాన్యాన్ని అమ్ముకున్నాడు ఆ రోజు బియ్యం గ్రామసీమలలో రూపాయికి రెండు కిలోలు దొరికాయి ఈ పరిస్థితి మార్చి నెలాఖరుదాకా ఉంది పట్టణాలలో జూను నెలదాకా రూపాయికి రెండు సేర్లు, లేక సేరు 55 నయాపైసలు 56 నయాపైసలు కంటె ఎక్కువలేదు జూను ఆఖరు అయిన తరువాత ధరలు పెరగడం మొదలుపెట్టాయి ఎందుకని పెరి గాయి? ఇదివరకే చెప్పాను, తిండిగింజల కొరత, కేంద్ర ప్రభుత్వం యొక్క ద్రవ్యోల్బణ విధానం 62–63 financial year లో సుమారు 2,300 కోట్లు నోట్లు, బాంకులు ఇచ్చే డిపాజిట్లు క్రెడిట్సు 63–64 financial year లో [illegible] 2,800 కోట్లు అనగా సుమారు 500 కోట్లు రూపాయలు

ద్రవ్యోల్బణం పెరిగింది నూటికి 20 వంతుల చొప్పున పెరిగింది ఈ తిండి గింజలు పెరక్క, ఉత్పత్తి పెరక్క, జనాభా పెరిగితే నోట్లు ముమ్మరంగా ప్రజలమీద చల్లేసినప్పుడు ధరలు పెరగక ఏమి అవుతాయి పెరిగిన ఆ అవకాశం తీసుకొని తిండిగింజలకొరత అవకాశం తీసుకొని గ్రామాలలో భూస్వాములు, పట్టణాలలో పెద్ద వ్యాపారస్థులు చిన్న వ్యాపారస్థులు సంగతి చెప్పదలచుకోలేదు పెద్ద పెద్ద మిల్లు యజమానులు తమ విపరీత లాభాలకోసం ఈ కరువు కాటకాన్ని ఉపయోగించుకోడానికి పూనుకున్నారు ప్రభుత్వము చేయవలసిన పనిఏమి? భూస్వాముల మీద, మిల్లు యజమానులమీద, టోకు వ్యాపారస్థుల మీద నిర్దాక్షిణ్యముగా మాహూళ్లలో రూ 25, 26 లకు మీరు కొన్నారు అలాగే మీ దగ్గర కొని ప్రజలకు పంచుతాము అని చెప్పారా? కాని చేసినది ఏమిటంటే ఈ రోజున మార్కెటులో రూ 56, 60, 62 లు అమ్ముతూంటే దానిమీద గ్యారంటీ చేశారు? ఆ రకముగా అమ్మకోవచ్చు అంతే కాదు అంతకుముందు ఎందుకు ధరలు పెరిగినవి? ఇతర రాష్ట్రాలకు పంపించ డానికి, పట్టణాలలోని ప్రజలను పోషించడానికి కొంత ధాన్యము కావాలి కాబట్టి మిల్లర్సు ఈ ప్రభుత్వము ఒక ఒడంబడికకు వచ్చారు బలరామరెడ్డిగారు శాసన సభలో తల ఊపితే నాకు అభ్యంతరములేదు వారు చేసిన తప్పులు శాసన సభముందు అంగీకరిస్తారని నాకు ఏమాత్రము ఆశలేదు గవర్నమెంటు ఆఫ్ ఇండియా పెట్టిన కంట్రోల్ రేటుకు బస్తా ధాన్యము రూ 22 ల చొప్పున ఈ ప్రభుత్వానికి ఇచ్చి మిగిలిన ధాన్యము వారి యిష్టము వచ్చిన ధరకు అమ్ముకో మని చెప్పారు ప్రభుత్వానికి కావలసిన 3 లక్షల టన్నులు మాత్రము procurement rate కు ఇచ్చారు మిగిలినదానికి ధరలు పెంచడము మొదలు పెట్టారు దానికి ప్రభుత్వము ముద్ర వేసినది

శ్రీ ఎ బలరామిరెడ్డి —ఇప్పుడు లేదు

శ్రీ పి సుందరయ్య —ఇప్పుడులేదు 1964 జూన్ వరకు ఈ పరిస్థితి వుంది ప్రభుత్వానికి కావలసిన 3 లక్షల టన్నులు బస్తా రూ 22 ల చొప్పున ఇచ్చి మిగిలినది 10 లక్షలో, 50 లక్షలో టోకు వ్యాపారస్థులను వారి యిష్టము వచ్చినట్లు అమ్మకోండి అంటే ధరలు పెరగక ఏమి అవుతుంది పెరిగినది, పెరిగిన ధరలలోనే ప్రజలకు తిండిపెట్టవలసి వచ్చినది ఈ ధరలకు అమ్మే టట్లు చూస్తామని అన్నారు అది అయినా చేశారా? సేరు 64, 65 పైసలకు పెరిగింది ఇందాక పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పారు కృష్ణా జిల్లాకలెక్టరు రు 60/– లకు అమ్మమంటే ప్రభుత్వమువారు రు 64/–, 65/–లకు అన్నారు కలెక్టరు అన్నారు కనుక అలా అమ్ముతున్నారా? అమ్మడములేదు వాస్తవమే టోకువ్యాపారస్థులు ఏ ధరకు అయితే అమ్ముతారో ఆ ధరకే వారు గ్యారంటీ చేస్తున్నారు తప్ప దానిని తగ్గించే ఉపాయము చేయడములేదు 65 66 పైసలకు వారు అమ్మించేరా? అది చేయలేదు బెజవాడలో నాకు తెలుసు 75 పైసలకు అమ్మారు ఇప్పుడు supplies వుండడమువల్ల 66 పైసలకు అమ్ముతున్నారు ప్రభుత్వము వేసిన ఆర్డరులో ఏమి వుంది? రెండవపట్టు బియ్యం, తినేదానికి తగిన బియ్యము

అక్కడళ్ళు అమ్మాలని అన్నారు మొదటిపట్టుబియ్యాన్ని వారు అమ్ముతున్నారు దానిని సక్రమముగా చేసుకొని తినాలంటే 75 పైసలు అవుతుంది బెజవాడలో వున్న పరిస్థితి అది హైదరాబాదుకు గింజలు కావాలి ముందు ఇక్కడకు వాగన్సు పంపించండి అంటారు నాకు అభ్యంతరము లేదు తప్పకుండా హైదరాబాదుకు పంపించవలసినదే బెజవాడ ప్రజలకు తిండి పెట్టాలి కదా! అదే రకముగా గ్రామప్రజలకుకూడ పెట్టాలి కదా ఆ ప్రజల బాధ్యత ప్రభుత్వము ఎందుకు తీసుకొనడములేదని అడుగుతున్నాను అంతేకాదు ఇది 75 పైసలతో ఆగినదా? శ్రీకాకుళం జిల్లాలో 85 87 పైసలు ఈరోజుకు వుంది వారంరోజులక్రితము నేను కలకత్తానుంచి తిరిగివస్తున్నప్పుడు వున్న పరిస్థితి అది గుంతకల్లు, ఇతర కరువు ప్రాంతాలలో రూపాయి, రూపాయిన్నర అమ్ముతోంది ఈ రోజున పత్రికలలో చూశాము సంతనూతలపాడు ప్రాంతములో శేరు రు 1-6 పైసలు అని వుంది ఎక్కడ వుంది వారి కంట్రోల్ రేటు శేరు అంటే 'లో అనుకోండి పర్యాయపదముగా ఉపయోగిస్తున్నాను ప్రభుత్వము ఎక్కడా కూడ తాను చెప్పిన ధరలకు అమ్మించలేకపోతున్నది సప్లైచేసే బియ్యాన్ని కావలసివస్తే మంత్రిగారు చూడ వచ్చు ఇది బెజవాడలో ఏ shop కి వెళ్ళినా దొరుకుతున్న బియ్యము ఈ బియ్యానికైనా ప్రభుత్వము ఆర్డరు ఇచ్చినది మంత్రులు వున్నారు, వారి ఉద్యోగులు వున్నారు కాని అమ్మే బియ్యము ఇది

(*Mr Deputy Speaker in the Chair*)

కాంగ్రెసుపార్టీలో వున్నవారే హైదరాబాదులోని షాపుకు వెళ్ళి అనేక అవకతవకలు బయటపెడుతున్నారు అన్ని పార్టీలతో కూడిన కమిటీని ప్రతి షాపు దగ్గర వేయడము లేదు ఇది జరుగుతోంది వివరాలలోకి పోవడము లేదు విపరీతముగా ధరలు పెరుగుతున్నవి ప్రభుత్వము ప్రజలకు అందుబాటులో వుండే ధరలను తీసుకొని రాలేదు గ్రామాలలో భూస్వాములు, పట్టణాలలోని టోకు వ్యాపారస్థులు, మిల్లు యజమానులు ఏ ధరకు అయితే అమ్ముకొనడానికి ఆస్కారము వుందో ఆ ధరకే అమ్ముకోవడానికి ప్రయత్నము చేస్తున్నారు అంతకంటె ఎక్కువచేయడములేదు దీని పర్యవసానము ప్రజలకు తిండిగింజలు లేకపోవడము, డబ్బు వున్నవారికి లభ్యమయ్యే పరిస్థితి వుంటున్నది ఆఖరున పెట్టిన ధరలను చూద్దాము రు 38/- అన్నట్లయితే రైతుకు అని చెప్పలేదు వచ్చిన దురదృష్టము అది Producer దగ్గరనుంచి రు 38/- గరిష్ట ధర అసెంబ్లీ పాయింటుకు వస్తే రు 39/-ల వరకు కొనవచ్చు అది గరిష్ట ధర అంతకంటె తక్కువ అయితే ప్రభుత్వము వచ్చి procure చేస్తుంది అని గరిష్ట ధర పెడుతున్నారు ఇది క్వింటాల్ ధర అనుకోండి, బస్తా రు 28-50 పై అవుతుంది అనుకోండి రైతుకు ప్రభుత్వమువారు ఏమైన గ్యారంటీ చేస్తున్నారా? కనీస ధర వారి ఆర్డరులో వుందా? మరొకసారి బలరామిరెడ్డిగారిని చూడమంటున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — అది minimum support price

శ్రీ పి సుందరయ్య — Minimum support price వుందో లేదో తెలియదనుకోండి పత్రికలలో వచ్చిన విషయము అది Maximum price అని వుంది తప్ప అది minimum అని, ఇది గ్యారంటీ చేస్తామని మంత్రులు ఉపన్యాసాలలో వున్నది నేను ఒప్పుకొంటాను కాని కాగితముమీద ఆర్డర్సు లేవు వుంటే produce చేయమనండి పత్రిక extract ను produce చేసినా అభ్యంతరం లేదు

శ్రీ ఎ బలరామరెడ్డి — రు 38/-లు minimum price అయితే maximum price రు 39/-లు అని రెండు prices announce చేశాము ఈ minimum price కు తగ్గినప్పుడు ప్రభుత్వమే రైతు దగ్గరనుంచి కొంటుందని కూడ చెప్పాము

శ్రీ పి సుందరయ్య — మంచిది కాగితముమీద అయినా వుంది అన్నారు సంతోషము కాని ప్రభుత్వము ఈ రోజున ఈ ధరకు కొంటున్నదా? కళ్లములో 3, 4 నెలలు వుంచుకొని తరువాత అమ్ముకోడానికి చేతకాని పేద రైతుల దగ్గర ఈ రోజున ప్రభుత్వము రు 25/-లకు కొంటున్నదా? కొనడానికి మెకానిజమ్ ఎక్కడ వుంది అని అడుగుతున్నాను ఇంతవరకు ఏమి ఏర్పాట్లు చేశారు? నిజామాబాద్‌లో ఇంతకంటె తక్కువగా కొంటున్నారని పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పారు ప్రభుత్వము ఏ ప్రాంతములో కొంటున్నదని అడుగుతున్నాను వారికివున్న మెకానిజమ్ ఏమిటని అడుగుతున్నాను ఏమీలేదు గతసారి రు 25/-26/-లేదా ఈసారి రు 28/-లు ఇచ్చాము అని మభ్య పెట్టటానికి వుంటుంది కాని అంతకంటె ఏమీలేదు వారు కొనే దానికి తయారుకావడములేదు దాని ఫలితమేమంటే ఈ రోజున కొనడమే కాదు పంటలు పుష్కలముగా వున్న ఈ రోజులలో ఇబ్బందిలేకుండా 65, 66 పైసలకు దొరుకుతున్నవి మరల జూన్ వచ్చేటప్పటికి ఏమి అవుతుంది? అక్టోబరు, నవంబరు వచ్చేటప్పటికి ఏమి అవుతుంది? మరల గ్రామాలలో భూస్వాములు, పట్టణాలలోవున్న పెద్ద మిల్లు యజమానులు, టోకు వ్యాపారస్థులు వారు ఏమి చెపితే ఆ రకముగా ప్రభుత్వము తందనాలు తొక్కడము తప్ప ఇంకొక మార్గములేని పరిస్థితి ఏర్పడుతుంది వారి దగ్గర stocks ఎక్కడున్నవి? డిసెంబరు, జనవరి నెలల్లో ధాన్యము వచ్చిన తరువాత Food corporation వస్తుంది అవతలవారు కొంటారు. ఎక్కడ కొంటారు? ఏమి చేస్తారు? ఇది బాధ్యతతో కూడిన ప్రభుత్వము చేసే పనేనా అని అడుగుతున్నాను అంతేకాదు ఆ గ్యారంటీ ఇవ్వడములేదు దానికి కావలసిన మెకానిజమ్ ఇంతవరకు పెట్టలేదు ఏ శేటా జరిగే చర్చలు విడిచిపెట్టండి ఈ సమస్య జూన్ నుంచి తీవ్రము అవుతున్నా ఇంతవరకు మీనమేషాలు, చర్చలతో గడిపారు కాని రైతుకు న్యాయమైన ధర గ్యారంటీ చేసె దానికి ప్రభుత్వము తయారుకాలేదు. 66 పైసలు అని గత ఆగస్టులో ప్రకటించారు నేను కొంతమంది వర్తకులను అడిగాను. మిల్లు యజమానులను అడిగాను "రు. 66/-లు పట్టణాలలో అమ్ముతున్నపుడు రైతుకు కళ్లములో మీరు ఎంత ఇవ్వగలరు" అని అడిగాను. పట్టణంలో 66 పైసలకు అమ్ముతున్నప్పుడు రైతుకు ఎటువంటి నష్టం లేకుండా

30, 31 రూపాయలు క్వింటాల్ లో ఇవ్వగలమని చెప్పారు. ఈ రోజు బెజవాడలో 65 పైసలని ప్రభుత్వం అన్నది కొత్త బియ్యం అన్నది. ఈ రోజు ఇటువంటి పరిస్థితి వున్నప్పుడు రైతుకు ఇరవై ఎనిమిదిన్నర గ్యారెంటి ఇచ్చామని చెప్పటంలో అర్థంలేదు. నేనూ కొన్ని లెక్కలు వేశాను కాని ఆ వివరాలలోనికి ఇప్పుడు పోదలచుకోలేదు. నేను మిల్లర్స్‌ను కలిసి కనుక్కొన్నాను. రైతువద్ద బస్తాకు 76 కిలోల చొప్పున కొంటే నూటికి 75 కిలోలు గల బస్తాలు, 50 బస్తాలు మిల్లు ఖర్చులు పోనూ వస్తాయి. ఇంకా మిల్స్‌లో గ్రేడర్స్, సెపరేటర్స్ వుంటే ఇంకో బస్తా అదనంగా వస్తుంది.

శ్రీ ఎ బలరామిరెడ్డి —60 పర్సెంటు వస్తుంది అంటారు.

శ్రీ పి సుందరయ్య —బరువులో చూస్తే 74 పర్సెంటు వస్తుందని మిల్లు యజమానులు చెప్పారు. కాని ఒకటిన్నర, రెండు పర్సెంటు కూడా మిడిల్ మాన్‌కు లాభం ఇవ్వము అని అంటారు. లాభం మిల్లర్స్‌కు ఇవ్వవలసిన అవసరం లేదు పొట్టు క్రింద, తవుడు క్రింద వారికి వస్తుంది. అయినా 2 పర్సెంటు ఇచ్చినా కన్స్యూమర్‌కు 60 పైసలకు అమ్మవచ్చు. నా లెక్కలు నా వద్ద వున్నాయి, ప్రభుత్వంచెప్పే లెక్కలు అంత తేలిగ్గా నమ్మటానికి నేను సిద్ధంగా లేను. బెజవాడలో 66 పైసలువుంటే హైదరాబాదులో 72 పైసలు ఎట్లా అవుతుంది ? ఒక కిలోకి ట్రాన్స్‌పోర్టుచార్జి 6 పైసలు ఎలా అవుతుంది ? ఎంత చూసినా రెండు పైసల కంటె ఎక్కువ కావటానికి వీలులేదు. అసలు ఇది ప్రభుత్వం చేతుల్లోలేదు. మిల్లు యజమానుల చేతుల్లో వుందిగాని ప్రభుత్వ చేతుల్లో వున్నట్లు కన్పించటంలేదు. 66 పైసలకు, 72 పైసలకు ఎంత మంది కొనుక్కోగలరని అడుగుతున్నాను. ఆ ధరకు ప్రజలు, సామాన్య ప్రజలు, కార్మికులు, చేతి వృత్తులవారు, నెలకు వందరూపాయలలోపు ఆదాయం వచ్చే వారు పట్టణాలలో 200 రూపాయలలోపు జీతం తెచ్చుకొనేవారు ఎలా కొనుక్కోగలరు, వారి గతి ఏమవుతుందని అడుగుతున్నాను. ధరలను ఎలాగూ గ్యారెంటి చేయలేదుకనుక ప్రభుత్వం వారి జీతాలను పెంచటానికి ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా అని అడుగుతున్నాను. ఏ మోతాదులో ధరలు పెరిగాయో, ఆ మోతాదులో కరువుభత్యంకాని, జీతంకాని పెంచటానికి ప్రయత్నం చేస్తున్నారా అని అడుగుతున్నాను. ఇప్పటికే ఎక్కువ ఇస్తున్నాము కాబట్టి ఇక ఎక్కువ చేయలేమని అంటున్నారు. ఆందోళన చేయగా చేయగా ధరలను గ్యారెంటి చేసేవరకు చిన్న ఉద్యోగులకు 5 రూపాయలు ఇస్తామని చెప్పారు. ధరలు ఏ మోతాదులో పెరిగాయో 1959, 60, 63 సంవత్సరాల్లో జీవితస్థాయి ఏ విధంగా వున్నదో ఆ మోతాదులో ఆ జీవితస్థాయిని నిలబెట్టే విధంగా పెంచారా అని అడుగుతున్నాను. కేంద్రం సంగతి అలావుంది, మన పొరుగు రాష్ట్రం అయిన మద్రాసు [illegible] మన రాష్ట్రంలో కరువుభత్యం తక్కువగా వుంది. ఆ ఇచ్చిన 5 రూపాయలలో కూడా ఇండస్ట్రియల్ వర్కర్స్ విషయంలో, ఎలక్ట్రిసిటి, [illegible] వర్కర్స్ విషయంలో కోత జరిగింది. అక్కడ 5 రూపాయలు [illegible] మూడు రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఇది ఏమి [illegible]. [illegible] కడుపుతో పని చేయాలంటే ఎలా సాధ్యం ?

కడుపు కాలుతున్నప్పుడు వేదాంత సిద్ధాంతాలు చెప్పి న్యాయంగా, నిష్పక్షపాతంగా వుండాలంటే ఎవరు వింటారు? మూడువందల మంది కార్మికులు పని చేసే ప్రతి ఫ్యాక్టరీకి చౌక డిపోలు పెట్టించాలని కేంద్ర ప్రభుత్వం చెప్పింది మన ప్రభుత్వం అట్లా పెట్టిందా పెట్టించిందా అని అడుగుతున్నాను పైగా తెలివితక్కువ కేంద్ర ప్రభుత్వం ఒక ప్రక్క కిలో 66 పైసలకు అమ్ముతుంటే చౌక డిపోలు పెట్టి 46 పైసలకు అమ్మమంటున్నది, దానికి బుర్రవున్నదా అని అడుగుతున్నది వారికి కాస్తయినా మతి వున్నది పరిశ్రమలలో పని చేసే కార్మికులను అసలు పోషించకపోతే గందరగోళం అవుతుందని, కార్మికుల సంఘటితం వున్నచోట రూపాయికి రెండు కిలోల చొప్పున ఇస్తామని చెప్పారు మనం అలా కూడా కాక నెత్తిమీదకు వచ్చేవరకు చూడమని అంటున్నాము ఈ ధరలను ఎప్పుడు కంట్రోలుచేస్తారో తెలియదు మిల్లు యజమానులు వర్తకులు కిలో 66 పైసలు వున్నప్పుడు 13 రూపాయలు ఇవ్వటానికి వీలుంటుందనిచెప్పారు రైతుకు ధర గ్యారంటీ చేసిన తరువాత ఆ ధర ప్రకారం పెడతామంటే మిగిలిన ప్రజలు బ్రతకలేరు అప్పుడు దానికి కారకులు ప్రభుత్వమే అవుతుంది కమ్యూనిస్టులను అరెస్టు చేయవచ్చు వారిపైకి పోలీసులను పంపవచ్చు నాలుగువేల మందినో, నాలుగు వందల మందినో జైళ్లలో పెట్టవచ్చు వారి ఎముకలు విరగకొట్టవచ్చు అది కష్టమైన పని కాదు • కాని లక్షలకొలది ప్రజలకు మాత్రం ఆ పని చేయలేరు ఆ కమిటీలో ఉన్నటువంటి ప్రజలను మాత్రం ఆ కమిటీ మీరిపోయేదాకా చూస్తే అది మన దేశానికిగాని ప్రభుత్వానికేగాని మన దేశానికిగాని దేనికిగాని ఉపయోగపడదు అంటే పెద్ద బాధ్యత ఉన్నది మన దేశంమీద, మన ప్రజలమీద, దానిని ప్రభుత్వం గుర్తించబడి మీయొక్క ఇతర కోర్కెలు, ఇతర లాభలుకాస్త వెనకకు పెట్టండి ఈ రోజు దేశాన్ని ఎదుర్కొనినటువంటి ఈ క్లిష్ట పరిస్థితిని గురించి మీరు జాగ్రత్తగా చర్య తీసుకోవాలనే మాయొక్క ఆందోళన అందుచేత అది చేయండి రైతుకు కావలసిన అన్ని వస్తువులు మీరు యిస్తున్నారా? గుడ్డలు, నూనె దినుసులు, ఇనుప పనిముట్లు, ఎరువులు రైతులకు న్యాయంగా ఇస్తున్నారా ? ఇవ్వడం లేదు రైతుకు ఎంత గిట్టుబాటు అవుతుంది అంటే మీరు వేసినవిపరీతమైన ధరలు మీ చేతులలో లేకుండా, రైతుకు కావలసిన ప్రతి వస్తువు ధరలు విపరీతంగా పెరిగిపోతూంటే రైతు పండించిన ధాన్యానికి న్యాయమైన ధర అని చెప్పడానికి సాధ్యం కాకపోవచ్చు అది చేయడం పోనీ రైతుకు ఏదో ఒక ధర ఇస్తున్నారు పోనీ రైతుకు ఆ ధర ఇస్తామంటే—పేద ప్రజలు బ్రతకలేరు అందుచేత పేద ప్రజానీకానికి వ్యవసాయ కార్మికులకు, చేతివృత్తిదారులకు, గ్రామాలలో పట్టణాలలో 200 రూపాయలలోపు ఆదాయం వచ్చేటటువంటి పట్టణ కార్మికులకు, చిన్నచిన్న ఉద్యోగస్తులకు కూడాను రూపాయికి రెండు కిలోలు ఇవ్వాలి ఆ నష్టాన్ని అది 10 పైసలు కావచ్చు, 15 కావచ్చు—ఆ నష్టాన్ని ప్రభుత్వం పెట్టుకోక తప్పదు దేశంలో మనం ప్రజలకు తిండిపెట్టాలంటే ఇది ఒక్కటే మార్గముతప్ప మరేమీలేదు. దానికి డబ్బు ఎక్కడనుండివస్తుంది కేంద్రంనుంచి లాగాలి, లాగండి, లేకుంటే భూస్వాముల దగ్గరనుంచి లాగండి, కోటీశ్వరులదగ్గరనుంచి లాగండి 5000 కోట్ల రూపాయలు బంగారములో

దొంగమార్కెటు చేసుకొని దోచుకొనేటటువంటి వారిని బయటకు లాగండి అంతేకాని ఇంకొకరకంగామాత్రం ఈ సమస్యను మీరు పరిష్కరించలేరు కాని ప్రభుత్వం ఏమిచేస్తున్నది ఈ పద్ధతిని అవలంబిస్తూ ఉన్నదా? గ్రామాల విషయం నేను చెప్పేది ఒక్క పట్టణాల విషయమే కాదు అన్ని గ్రామాలలో చేయాలి ఈ బాధ్యత నిర్వర్తించేదానికి లంచగొండి ఉద్యోగస్థులమీద ఆధార పడుతున్నాము అని చెప్పేసి తూర్పుకు తిరిగి సూర్యునికి నమస్కారముచేసి చేయ గలిగినది లేదని అనుకుంటే సరిపోదు దానికి ఒకటే మార్గం—మనకు బేదాభి ప్రాయాలెన్నో ఉండవచ్చు దేశాన్ని బాగుచేసేదానికి ఎన్నెన్నో ఉండవచ్చు ఈ రోజున ప్రజలు కరువుతో తిండిలేక బాధపడుతూ ఉన్నప్పుడు అ,లపక్ష కమిటీని రైతులకు న్యాయమైన ధర వచ్చేటట్లుగా పట్టణాలలో ఉన్నటువంటి సామాన్య ప్రజానీకానికి ½ శేరు తిండిగింజలు దొరికేదానికొసం అన్ని పార్టీల తరఫున కార్యక్రమాన్ని వేయండి మా పార్టీ ప్రతిగ్రామంలోను, ప్రతి పట్టణాలలోను ఉన్నదని నేను అనడంలేదు ఉన్న గ్రామాలలోనైనా నేను అనేక పర్యాయాలు మంత్రులను అడిగాను నేను 30 వేల గ్రామాలు, 29 వేల గ్రామాలు ఆంధ్రదేశంలో ఉంటే అన్నిటిని బాగుచేయలేక పోవచ్చు 2 వేల గ్రామాలు, 3 వేల గ్రామాలలో మేముఉన్నాము, పేదప్రజలు అడుగుతున్నారు మమ్ములను మా తిండిగింజల సంగతి ఏమిటని, వాళ్లకు ఏమి సమాధానం చెప్పాలి? మేము మంత్రులదగ్గరకు వెళ్లాము మేము చేసినది ఏమీలేదని చెబితే వాళ్లు ఎంతకాలం ఊరుకుంటారు ఆ సంగతి ఆలోచించండి అందుచేత ఆ కమిటీలద్వారా చేయాలి కాని ప్రభుత్వం ఆ మార్గాన పోవడంలేదు ప్రజలు అడుగుతూవుంటే సమస్య పరిష్కరించక తుపాకులతో సమాధానం చెబు తున్నారు మార్కాపురంలో తుపాకులు ఎందుకని కాల్చవలసి వచ్చింది లూటీలు చేస్తూవుంటే ఏమిచేయాలని అడుగుతారు లూటీలు చేశారా? చేసిన తరువాత కాల్పులు చేశారా? చేస్తారని చెప్పేసి ఎవరో చెప్పారని కాల్చకుం తప్పితే ఏమి చేశారు? దానిమీద నిజంగా న్యాయాన్యాయాలు—పోలీసులు తొందరపడి కాల్చారా, లేకుంటే దొంగవ్యాపారస్థులు నిలువవున్న ధాన్యాన్ని, నిలవవున్న గింజలను అమ్మకుండా విపరీత లాభాలు చేసుకుంటూంటే అక్కడ పోలీసు ఉద్యోగస్థులకు లంచాలుపెట్టి తుపాకులు కాల్పించారా? public విచారణ ఏమైనా జరిపారా? మీ పోలీసు రిపోర్టుతో సంతృప్తి పొందుతారా? గుంతకల్లులో మనకు తెలుసు 3 రోజులు ప్రతి పత్రిక వ్రాసినది. కేంద్ర గిడ్డంగులున్నాయి రాష్ట్ర గిడ్డంగులున్నాయి ధాన్యం ఉన్నది 3 రోజులనుంచి మాకు ధాన్యపు గింజలు దొరకడంలేదు ఏ ధరకైనాగాని ధాన్యపుగింజలు ఇవ్వ మనిచెప్పి అడుగుతూవుంటే - వుద్యోగస్థులదగ్గరకు వాళ్లు వచ్చారు 3 రోజుల తరువాత రేపు ఇస్తామన్నారు 3 రోజులు వస్తు ఉన్నటువంటి ప్రజలకు రేపు ఇస్తామన్నారు ఈలోపల ఏదో కొంతమంది ఏదోచేస్తే దానిమీద వెంటనే కాల్చారు ఎక్కడ కాల్చారు? లూటీలు జరుగుతూవుంటే కాల్చారా? ఎక్కడెక్కడ ప్రజలు వుంటే అక్కడ అంతాకూడా తుపాకులు కాల్చినట్లు గుండ్లు ఉన్నాయి అక్కడ ప్రజలను అడిగితే సాక్ష్యం అంతా తెలుస్తారు

కాని పబ్లిక్ విచారణ ఏమన్నా చేశారా? ఆ ఘటన జరిగిన 3, 4 రోజులదాకా అక్కడినుంచి ఒక గింజ, ఒక బస్తా ధాన్యం బయటకు పోలేదు, పోకపోతే అక్కడ నుండి ప్రజలకు మాత్రం ఇవ్వలేదు, ఇయ్యి కాలేదు ఆహార మంత్రిగారికి నేను చెప్పేది మీరు వెళ్ళారు ప్రజలకు గ్యారంటీగా గింజలు ఇచ్చారా లేకుండా ఉంటే మీరు వెళ్ళిన తరువాత అక్కడ ఉన్నటువంటి గింజలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళినాయా అని అనుకుంటున్నాను నాకు వచ్చిన రిపోర్టు మీరు వెళ్ళినతరువాత పోలీసు బందోబస్తుతో ఆ గింజలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళినాయి అని చెప్పేసి అందుచేత ఈ రిపోర్టులు ఉన్నాయి అందుచేత గుంతల్లులో 1 గురు చనిపోయారు, ముగ్గురు అని అదేరకంగా రాయగఢ్ జిల్లాలో కాల్చారు ఈ రకంగా కాల్పులు ఒక వైపున ఉన్నాయి రెండవ వైపున శ్రీకాకుళం జిల్లాలో తీసుకుంటే— ఇంకో మాదిరిగా— అక్కడ గిరిజనుల భూములను భూస్వాములు ఆక్రమించుకున్నారు గత జనవరి నెలలో సంజీవరెడ్డిగారు వాగ్దానం చేశారు బ్రహ్మానందరెడ్డిగారు కూడ చెప్పారు— ఈ గిరిజనుల భూములను ఏ కారణం చేత అయినా, ఏ రీతిగా అయినా ఎవరిని పట్టుకొని బయట వారు ఆక్రమించుకున్నా అవసరమైతే వేరే చట్టం అయినా తెచ్చి ఆ గిరిజనులకు వాళ్ల భూములు వారికి దఖలు చేసేదాకా మేము నిద్రపోము అని అన్నారు సంవత్సరం అయినది ఏమి చేశారు? ఏమి ఆలోచించారు? అంతకుముందు 3, 4 ఏండ్లుగా ఆ సమస్య ఉండనే ఉన్నది మీరు ఏమీ చేయలేదు పోనీ ఆ భూముల సంగతి అట్లాపెట్టండి ఆ భూస్వాములు 5 వేల బస్తాలు ప్రభుత్వం చెప్పిన ధరలకంటె విపరీతమైన ధరలకు, లాభాలకోసం పట్టణ ప్రాంతాలకు తరలించడానికి పూనుకుంటే ఆ రిపోర్టు ఇచ్చారు కొన్ని స్థలాలు చూపించారు 500 బస్తాలు ఒక భూస్వామి దగ్గరుంటే పేరుకూడా వుంది నా దగ్గర— జనశక్తిలో వేశాము పేరు— వసూలు చేశారు కాని మిగిలిన వాళ్లదగ్గరనుంచి ఆ రకంగా మీరు చేయకుండా ఆ భూస్వాముల మాటవిని అక్కడ ఉన్నటువంటి గిరిజనులకు— కాయకష్టము చేసుకొనే గిరిజనులమీద, గిరిజన కార్యకర్తలమీద అత్యాచారాలకు పూనుకొని, కొన్ని తప్పుడు కేసులు పెట్టడానికి పూనుకున్నారు, బందిపోటు కేసులు పెట్టడానికి పూనుకున్నారు అక్కడ ఉన్న కైలాసం సత్యనారాయణ అనే వానిని కూనిచేసేదానికి భూస్వాములు అనేక ప్రయత్నాలు చేశారు వాటిని గురించి మంత్రులు దృష్టికి తీసుకొని వచ్చాము కొన్ని కేసులు జరుగుతూ ఉన్నాయి అక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్— పార్వతీపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భూస్వాములతో కుమ్మక్కు అయి చేస్తూవుంటే, అదే రీతిగా ఇవి మీ దృష్టికి తెస్తే, ఇతర రాష్ట్రాలకు పోనీయకుండా ఇక్కడ గిరిజనులు బాధ పడుతున్నారు తిండిలేకుండా, మీరు నిర్ణయించిన ధరకైనా అమ్మమని చెబితే దానిమీద ఏమి చర్య తీసుకోకుండా అక్కడ గిరిజనుల మీద గిరిజన నాయకుల మీద పోలీసులు అత్యాచారాలు చేస్తూ ఉంటే ఏమిటి ఈ పద్ధతి అని అడుగుతున్నాను అంతేకాదు, బంజరు భూములగురించేసి కూడ వచ్చినప్పుడు సాగు చేసుకుంటున్న బంజరు భూములకు సాధ్యమైనంత త్వరలో మేము పట్టాలు ఇస్తామన్నారు సంవత్సరం అయినది ఆ వాగ్దానముకూడా చేసి అనేక జిల్లాలగురించి, అనేక రాష్ట్రాలగురించి వేరు ఇప్పుడు చెప్పదలచుకోలేదు.

(శ్రీ)కాకుళం జిల్లాలోని గ్రామాలు, సంగిలి, గురుజోలా, మలికిోడు, ఇలాంటి గ్రామాలలో వాళ్ళు చేసుకొంటున్నటువంటి— ఇవి గిరిజన ప్రాంతాలనుకోండి— అదే రీతిగా ఈ బంజరు భూములు చేసుకొనేటటువంటివాళ్ళ వద్దనుంచి వాటిని తీసుకుంటే ఏమన్నా చేస్తున్నారా ఏమి చేయడం లేదు ఆ పంటలను కోసుకోనివ్వడం లేదు అక్కడ ఉండేటటువంటి భూస్వాములకు తోడుగా పోలీసులు వెళ్లి అనేకమైన అమానుష చర్యలను కూడ చేస్తున్నారు నేను ఆ వివరాలను కూడ చదవడం లేదు కొన్ని ఎంతదూరం వెళ్ళాయి అనేటటు వంటివి జనశక్తిలో వ్రాశాము దానిలో వ్రాసిన ప్రతిదానికి నేను బాధ్యత వహిస్తున్నాను దీనికి వ్రాశాము సింగిడి గ్రామములో పారుసిల్లి చౌడయ్య గడపలో ఆడుకుంటున్న సంవత్సరం ఆరుమాసాల పిల్లవానిని పోలీసులు బూట్లతో తన్నివేసి యింటిలో జొరబడ్డారు గురిజోల గ్రామములో వసుమహాంతి అమ్మాయమ్మ మా ఆడవాళ్ళను ఎరుస్తువేశారు ఎందుకు అన్నందుకు లాటీలతో గుండెమీద పొడిచారు ఎంత అన్యాయము అన్నందుకు కిల్లారి రాజారావు అనే 14 సంవత్సరాల కుర్రవాణ్ణి లాటీలతో నడుముమీద కొట్టారు వెంటనే కుర్రవాడు పడిపోయాడు బురిండి గ్రామములో కొర్ర రామయ్య ఇంటిలో స్ఫోటకముతో మంచంలో ఉన్న అమ్మాయి పొత్తికడుపుమీద బూట్ కాలుపెట్టి మిద్దెమీదకు ఎక్కాడు అమ్మాయి స్పృహతప్పి పోయింది నిమ్మల మోహన బిత్రికి అనే యిద్దరిని బూట్లతో తన్నుతూ కొడుతూ వాన్ ఎక్కించారు ఈ అత్యాచారాలన్నీ కూడాను, ఇంకా అనేకము ఉన్నాయనుకోండి— నాకు ఉన్న కొద్ది టైమ్‌లో వివరాలను చెప్పలేను ప్రభుత్వ దృష్టికి తెచ్చాము వాటిని కాని చర్యలు ఏమీలేవు అందుచేత పోలీసుల స్వైరవిహారం— తిండిగింజలు యివ్వాలి ఆహారం కావాలని ప్రజలు ఆందోళనచేస్తే మేము కష్టపడి చేసుకుంటున్నటువంటి భూములనుంచి పంటలను కోసుకోనివ్వండి కరువురోజులు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మనదేశాన్ని పరిపాలిస్తున్నప్పుడు యుద్ధకాలంలో వాళ్ల అవసరాలనుబట్టి పేద ప్రజలకు ఎక్కడపడితే అక్కడ రైలుకట్టల ప్రక్కన ప్రభుత్వ ఆఫీసులలో కాళీస్థలాలు, ఇంకా తాలూకా ఆఫీసులలో వాతావరణాన్ని బట్టి అక్కడ ఏ జొన్నలో, గిన్నలో మీ ఇష్టం వచ్చినవి వేసుకొని చేసుకోమని అన్నారు ఈరోజు మీరు ఎక్కడ కాళీ ఉంటే అక్కడ పనిచేసుకొని బ్రతకమని యివ్వకూడదా? పోనీ దానికి చెప్పాలన్నట్లయితే ఇదివరకె సాగుచేసుకుంటున్న వాళ్ళను తొలగించవలసిన అవసరం ఏమిటి వారి పంటలు నాశనము చేయవలసిన అవసరం ఏమిటి? విశాలాంధ్రలోను, జనశక్తిలోను ఎక్కడెక్కడ పంటలను పాడుచేస్తూ ఉన్నారో వ్రాశాము తిండిగింజలు కరువుగా ఉన్న కాలంలో పేద ప్రజలు చేసుకుంటున్న వారిని తొలగించడం ఎందుకు ఎందుకు ఈ విధంగా చేయాలి ఆహార సమస్య ఆ రకంగా పరిష్కరించాలని అనుకుంటేమాత్రం అది ఆ రకంగా పరిష్కారం కాదు, పోలీసుల స్వైరవిహారం పోలీసు ఉద్యోగస్థులు, నేను అంటున్నది మామూలు పోలీసులగురించికాదు సబ్ ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టరో ఎవరు ఉంటే వాళ్ళయొక్క బలముతోనే భూస్వాములతో మిలాఖతు అయి చేసిన ఘటనలను గురించే నేను

చెబుతున్నాను ఇవన్నీ చేస్తూఉంటె, ఇవన్నీకూడా ఏదో కమ్యూనిస్టుల మీద చేస్తున్నారులే అని వదలివేస్తే వదలివేయవచ్చు ఈరోజున కమ్యూనిస్టులమీద వేయవచ్చు కాని కేవలం ఇక్కడ కమ్యూనిస్టుల సంగతి కాదు 1 1/2 సంవత్సరం బాలుడు లేకుంటే స్ఫోటకంతో మంచంమీద ఉన్నటువంటి ఒక ... వీళ్లు కమ్యూనిస్టులట ఒక వేళ కమ్యూనిస్టులయితే కావచ్చు అయినంత మాత్రంచేత, ఆ పిల్లవాళ్ళను, స్ఫోటకముతో ఉన్న ఆడవాళ్ళను బూటు కాలుతో ఎందుకు తన్నవలసివచ్చింది ఈ కిరాత కృత్యమంతా మానవతావాదమేనా అటువంటి officers ను మీరు ఏమి చేస్తున్నారని అడుగుచున్నాను అంతే కాదు, కమ్యూనిస్టు పెనుభూతమును మీరు చూచి ప్రజలకు ఏమవుతుందో చూడకుండా పోతున్నారు, బెజవాడలో ఈ అగ్ని ప్రమాదాలకు కమ్యూనిస్టులే కారకులని కేసులు పెట్టారు అన్ని కేసులు కొట్టివేశారు ఒక ముగ్గురు మీద మాత్రమే పెట్టారు వారు కమ్యూనిస్టులు ఏమీ కాదు ఆ ముగ్గురి appeal లో ఏమవుతుందో తెలియదు ఈ సందర్భంలో 300 మందిని రెండు మాసాలు మీ Special officer, బెజవాడ Municipal Bangalow లో కూర్చొని ఎన్ని ఇబ్బందులు పెట్టారో, ఎన్ని తప్పుడు సాక్ష్యాలు సేకరించారో, ఎంత మందిని విపరీతంగా లాటీలతో కొట్టారో, చెప్పడానికి సాధ్యం కాదు ఆ విషయం గురించి పోలీసులు లేక మా డిపార్టుమెంటు ఈ విధంగా చెప్పిందని ఈ రోజు శాసన సభలో ఏదైనా సమాధానం చెప్పవచ్చు ముఖ్యమంత్రిగారిని ఆ కేసులు చదువమంటాను వాళ్లు పెట్టిన charge sheet, మొత్తం అంతా కూడా కాదు ఏమాత్రం కాస్తా మెదడు common sense కలిగిన సామాన్యమైన మనిషి అయినా సరే, ఇంత తెలివి తక్కువ కేసులు ఎట్లా పెట్టారని తెలుసుకోగలుగుతాడు ఒకచోట కుంటిది, ఇంకొకచోట ఇంకొకరు ఇంకొకచోట ఇంకొకరు ఈ రకంగా కేసులు పెట్టించారు కమ్యూనిస్టుపార్టీ మీద సాధించేదానికోసం అభాండాన్ని నెత్తిని వేస్తే సరిపోతుందనే పద్ధతిప్రకారంగా చేశారు ఎవరు ఆయన! పూర్ణచంద్రరావు అనే ఆయన investigation చేయడం జరిగింది సూర్యాపేట, హుజూర్ నగర్, ఆదిలాబాద్, వరంగల్ లో కమ్యూనిస్టులకు ప్రత్యక్షంగా విరుద్ధంగా ఉండి కాంగ్రెసుతో కలిసి చేస్తున్నారు. High Court దీనిమీద తీవ్రంగా strictures pass చేసింది అన్యాయంగా కమ్యూనిస్టులను నిర్బంధిస్తున్నారని ఆ stricture ఈ విధంగా ఉంది

It would be clear that the respondent has maliciously for undisclosed oblique motives kept the appellant in wrongful confinement I think the respondent has misused the powers conferred on him and thereby exhibited disregard for law It has been satisfactorily proved beyond reasonable doubt that the appellant was kept in unlawful custody beyond 24 hours by the respondent in contravention of the provisions of Section 61 I P C As regards sentence, there is no doubt that the charge proved against the respondent is a serious one but it has been represented to me that he is an young man He does not appear to have realised the responsibilities attached to this office of a police officer and I hope this case will serve as an eye-opener for him and in future he will discharge his duties strictly as enjoined by law Although circumstances proved against him call for a deterrent sentence, but in

view of what I have observed earlier, I release him under Section 562(1-A) Cr P C after due admonition అని Section 560 లో చెప్పారు ఆ పూర్ణచంద్రరావు పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకి అనే ఆయనను Special Branch Officer గా, ఈ కేసులన్నిటిని కమ్యూనిస్టులమీద పెట్టడానికి పేరు నియమించడం ఇదేనా న్యాయము? ఇదేనా ప్రభుత్వము చేయవలసింది? ఒక గద్దిదె నెగ కాల్చలేము, అవసరంగా నేను తప్పుడు సాక్ష్యం ఇవ్వలేను అని చెప్పితే, దాని చేతులమీద విపరీతంగా కొట్టి జైలులో పెట్టి నేను చెప్పినట్లు సాక్ష్యం చెప్పలేదని వానిమీద కేసుపెట్టి నేస్తే ఇదేనా న్యాయము? ఇది ఎక్కడికి తీసుకొని పోతుందో కాంగ్రెసు మంత్రులు ఆలోచించాలని కోరుతున్నాను కమ్యూనిస్టులను అణచివేయడానికి మీరు పోలీసులు ఉన్నారు అంతే కమ్యూనిస్టులను అణచివేయడమే మీ ఉద్దేశమా లేక దేశంలో ప్రజలకు తిండిపెట్టాలని ప్రజల కష్టాలను పోగొట్టాలనే ఆలోచన ఏమీ లేదా? కమ్యూనిస్టులను అణచి పెట్టడమేనా మీ పరమార్థం? సరే, ఆ రీతిగా ఎంతవరకు అణచిపెట్టగలరో భవిష్యత్తు చరిత్ర తేలుస్తుంది కాని కమ్యూనిస్టులను కాస్తా మరచిపోండి ఆకలితో కటకటలాడుతున్న ప్రజలను, జీతాలు చాల బాధపడుతున్న చిన్న చిన్న ఉద్యోగస్తులను కాస్త దృష్టిలో పెట్టుకోండి ఈ పద్ధతి మానుకోండి ఇంతకన్న ఎక్కువ చెప్పను ఆఖరు విషయము మాడవది ఉన్నది

ప్రభుత్వము మాట్లాడుతూ ప్రతిదానికి డబ్బు లేదు, కేంద్ర ప్రభుత్వంమీద ఆధారపడవలసియున్నదని చెప్పుతున్నారు ప్రతి చిన్న ప్రాజెక్టుకు చిన్న రోడ్డుకు, చిన్న drainag కు కూడా కేంద్రప్రభుత్వం అని అంటున్నారు ఈ రోజున గోదావరి బ్యారేజ్ కొట్టుకొని పోతున్నది, దానిని వెంటనే ఆరంభించాలంటె కేంద్రప్రభుత్వము ఒప్పుకొంటేనే గాని దిక్కులేదు అంతే కాదు గోదావరి దగ్గర రైల్వే బ్రిడ్జ్ వేయాలన్నట్లయితే 2 కోట్లు grant ఇస్తామన్నారు పనికి రాదు అంటె ఏమిటి? పరిశ్రమలలో సరే ఆంధ్రరాష్ట్రం వెనుకబడే ఉన్నది పరిశ్రమలుగాని ప్రాజెక్టులు గాని, schools గాని, roads గాని, ఏదైనా తీసుకోండి, అంతా కేంద్రమే ఈ రాష్ట్రప్రభుత్వాలు నామమాత్రము రాజ్యాంగ చట్టములో ఉన్న పరిమిత అధికారాలు కూడా లేకుండా కేంద్రమే అన్ని తీసుకొంటున్నది మన ఆంధ్రరాష్ట్రం, ఆంధ్రప్రజలు, ఆంధ్రభాష ఇదంతా కూడా భారతదేశము యొక్క భాగమే భారతదేశము యొక్క ఐక్యంకోసం, మనమంతా కూడా నిలబడదామనుకొంటె, కేంద్రప్రభుత్వము అవలంబించేటటువంటి విధానాలు చూచినట్లయితే ప్రతిదానికి ఏ నమిన రుద్దే విధానాలు చూచినట్లయితే భారతదేశముయొక్క ఐక్యతకుగాని ఆంధ్రప్రజల సౌభాగ్యానికి ఆంధ్రదేశము యొక్క ప్రత్యేకత నిలబెట్టుకోడానికి ఏమైనా చేస్తున్నారా అంటె ఏమీలేదు ఈ రోజు చాగ్లాగారు చెప్పుతున్నారు మీ రాష్ట్రభాషలు universities లో ప్రవేశపెట్టకుండా ఇంగ్లీషు ప్రస్తుతం ఉపయోగించుకోండి, తరువాత హిందీని ప్రవేశపెట్టండి అని ఇదేనా దేశానికి ఐక్యత కాపాడడం? కేంద్రప్రభుత్వము, I A S examination కు, All India Services కు హిందీ optional language గా అనుమతిస్తూ ఉన్నది మిగిలిన వాళ్ళు English లో వ్రాసుకోవచ్చు హిందీ మాతృభాషగా ఉన్నవాళ్ళు

optiona గా వ్రాసేవాళ్లు వాళ్ల మాతృభాషలు వారి భాషలో ఇంగ్లీషులో వ్రాసేవాళ్లు ... కే ఎక్కువ రావాలి ఆ విధంగా ఉన్నప్పుడు వివిధ రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికపైన ... ఉద్యోగాలు గురించి— వారికి ఎక్కువ జీతాలు వస్తాయి, ఎక్కువ అధికారాలు ఉన్నాయి కాబట్టి, వాటి కోటాలు నిర్ణయించకుండా, ఈ హిందీ పెట్టితే, ఇతర భాషా ప్రాంతాలవారికి ఎంత నష్టం వస్తుందో ఆలోచించండి దానికి ముఖ్యమంత్రిగారు తనవు పెట్టారనుకోండి దానికి మీకు నష్టంలేనివిధంగా చూస్తామని అన్నారు కాని ఈరోజున దురదృష్టవశాత్తు ఏమవుతుందంటే రాష్ట్ర భాషలలో పరిపాలన సాగించాలి, రాష్ట్రభాషలో విద్యాబోధనలో చెప్పవలెప్పాలి కాని ఇవన్నీ చెప్పుచున్నప్పుడు, ... హిందీ మొదలుపెడుతున్నారు నాకు మాత్రం అర్థం కావటంలేదు వాళ్ళ రాష్ట్రాలలో ... ప్రదేశంలో పెట్టినందువల్ల కాని హిందిని ప్రతివారి మీద నిర్బంధంగా చేయాలని ఆంధ్ర రాష్ట్రంలో మీరు హిందీగాని, ఉర్దూగాని మూడేళ్లలో నేర్చుకొని పోతే మీకు in.rements కూడా ఉండవు అని మామూలుగా peon దగ్గర నుంచి, ordinary constable దగ్గరనుంచి ఉన్నతోద్యోగివరకు, ఆంధ్రప్రదేశ్ దాటి పోనటువంటి వారికి కూడా హిందీ గాని, ఉర్దూ గాని మీరు రెండు భాషలూ పరీక్షపాసుగా పోతే మూడేళ్ళ తరువాత incre-mei ts stop చేయవలసి వస్తుందని అందుకంటున్నారు! ఇంతే కాదు ప్రతి Service ప్రతి Department లో I A , I P S officers, Engineering Services, Agricultural Services, Education Services, Public Health Services, అన్ని Servi.es కేంద్రంలో పెడుతున్నారు వారికి ఎక్కువ జీతాలు ఇస్తే, నాకేమీ బాధలేదు ఇవ్వాలంటున్నాను ఉద్యోగస్తులకు ఎక్కువ జీతాలచే సమస్య లేదు రాష్ట్రప్రభుత్వమే ఇవ్వవచ్చును కాని ఆ ఉద్యోగస్తులు వారి చేతిలో, వారి dis ipline క్రింద ఉంటున్నారు వాళ్ళ మీద మన d sciplin. ఏమీ లేదు. వాళ్ళమీద చర్య తీసుకోవాలన్నా di cip'ine తీసుకోవాలన్నా, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమీ లేదు All India Se vices మీద అధికారమంతా కేంద్ర ప్రభుత్వానికే ఉంటూ ఉంది అందుచేత ఈనాడు, ఉద్యోగస్తుల విషయంలో, భాషలో ప్రతి D partment లో, ప్రతి ప్రాజెక్టులో ప్రతి Plan కేంద్ర ప్రభుత్వము మీద ఆధారపడవలసిన స్థితి అయితే ఆంధ్ర దేశము ఎక్కడ? ఆంధ్ర ప్రజలెక్కడ! అప్పుడు ఈ ఆంధ్ర ప్రభుత్వము కూడా ఎక్కడ అని అడుగుతున్నాను. మీది కాంగ్రెసు ప్రభుత్వమే, కేంద్ర ప్రభుత్వము కూడా కాంగ్రెసు ప్రభుత్వమే అంటే అనవచ్చు కేంద్ర ప్రభుత్వము Congress దే కావచ్చు, కాని నేడు అది ప్రజల కోసం పనిచేసేటువంటిది కాదు, అది ఈ నాడు టాటా బిర్లాలాంటి కోటీశ్వరుల చేతిలో ఉన్నది మీరేమీ కోటీశ్వరులు కాదు నాకు తెలుసు కనుక ఆ కోటీశ్వరుల లాభం కోసం, వారి పెత్తనం కోసం ఉంటున్నవి సామాన్య ప్రజానీకం, సామాన్య ధనికులుకూడా నిలబడి దెబ్బలాడవలసిన పరిస్థితులలో, ఈ ఆంధ్ర రాష్ట్రం ప్రతి విషయంలోను వెనుకబడి ఉన్న పరిస్థితిలో ప్రాజెక్టు విషయంలోను అన్నిటిలోను ఆంధ్ర రాష్ట్రము వెనుకబడి ఉన్నప్పుడు కోటీశ్వరుల కోసం చేస్తున్నారంటే, మన రాష్ట్రము యొక్క అభివృద్ధి గాని, రాష్ట్ర భాష గాని, ఆంధ్ర విజ్ఞానంగాని సర్వస్వము కూడా కుంటుపడిపోయి వెనుకపడే పరిస్థితి

ధరలు పెరిగిపోతున్నవని చెబుతున్నారు - కాని నిజమైనటువంటి పరిస్థితి తెలియ డములేదు ఎందువల్ల ఈ ధరలు హెచ్చుతున్నవనేది మొట్టమొదట చూచుకోవాలి ఒక్క ఆహార ధాన్యాల ధరలే హెచ్చివున్నట్లయితే ఎవరో intrigue చేసి, కుమ్మక్ చేసి, కాన్‌స్పిరసీ చేసి, హెచ్చులాభాలకోసం ధరలు హెచ్చిస్తున్నారని అనుకోవచ్చును కాని ధాన్యం ధరలే కాకుండా చక్కెర ధరలు, సిమెంటు ధరలు బట్టల ధరలు కిరోసిన్ ధరలు, ఉప్పు ధరలు, వ్యవసాయ పనిముట్లధరలు, ఎరువుల ధరలు, అన్ని ధరలు కూడ హెచ్చిపోయి వున్నవి ఈ ప్రభుత్వంవారు, లేదా మరెవరైనాసరే ఫలానా ఎస్తువుల ధర తగ్గిందీ అంటే నేను నా వాదన మానుకుంటాను ఈ ధరలు ఎంత కు హెచ్చుతున్నాయి? ధాన్యం ధరలు ఎలాగ హెచ్చినవో చెబుతాను ప్లాన్ మొదలుపెట్టినప్పుడు నిజామాబాదులో రూ 13-81 న పై ఉన్న ధాన్యం 1960-61 లో అంటే రెండవ ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి రూ 53-38 న పై హెచ్చు అయినది అంటే 1952-53లో ఉన్న ధర కంటె నాలుగు రెట్లు పెరిగింది హైద్రాబాదులో రు 16 వున్నది రు 60లు అయినది అంటే నాలుగు రేట్లు పెరిగింది కాకినాడలో రూ 16- ఉన్నది, రూ 66- కు పెరిగింది, అంటే నాలుగు రెట్లు పెరిగింది ఏలూరులో రూ 16- ఉన్నది రూ 64- లకు పెరిగింది అనగా 4 రెట్లు పెరిగింది విజయవాడలో రూ 13 ల నుంచి రూ 58 లకు పెరిగింది, అనగా నాల్గు రెట్లు పెరిగింది నెల్లూరులో రూ 16 లు ఉన్నది రూ 74 లకు అంటే 4 రెట్లు పెరిగింది కాకినాడలో రూ 15 ల నుంచి రూ 58 లకు పెరిగింది అంటే 4 రెట్లు పెరిగింది అలాగే మిగతాచోట్ల చూచినా 4 రెట్లు పెరిగినట్లు తెలుస్తోంది అనగా 1952-53 లో వున్న ధర 1960-61 నాటికి అంటే రెండవ ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి 4 రెట్లు పెరిగింది ఇప్పటి ధరలు చూస్తే ఇంకా హెచ్చుగా పెరిగియున్నవి విపరీతంగా పెరుగుతున్నవి మూడవ ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి రెండవ ప్రణాళిక పూర్తి అయినప్పుడున్న ధరలకంటే 1½ రెట్లు హెచ్చు కాగలవు అట్లాగే 4 వ పంచవర్ష ప్రణాళిక మొదట వున్న ధరలు ఆ ప్రణాళిక పూర్తి అయ్యేసరికి 1½ 2 రెట్లు హెచ్చు అవుతవని దృఢముగా చెప్పగలను ఇది ఎవరూ సవాల్ చేయలేరు ఈ ప్లాన్సు మొదలు పెట్టిన తరువాత దాని పద్ధతి, విధానము, ఈ ధరలు హెచ్చుగుటకు కారణం అవుతోంది As it is గా కాంగ్రెసు ప్రభుత్వం వేస్తున్న ప్లాన్సును సమర్థించే వారు తత్ఫలితంగా ఏర్పడుతున్న ఈ ధరల పెరుగుదలలో భాగం పంచుకోవాలి ధరలు పెరుగుతున్నప్పుడు ఆర్థిక విధానంలో, fiscal policies లో మార్పు లేకుండా ధరలు తగ్గిస్తామని ప్రభుత్వం చెప్పినా, ఈ విధానంవల్ల తగ్గగలవని సలహా యిచ్చినా అది సాధ్యం కాదని చెప్పదలచుకొన్నాను కాని కాంగ్రెసు ప్రభుత్వం ఏమి చేస్తుంది ? ధరలు విపరీతంగా ఎందుకు పెరుగుతున్నవో ప్రజలకు చెప్పాలి ప్రభుత్వ ఆర్థిక విధానాలవల్ల ధరలు పెరుగుతున్నవి, ఇంకా పెరుగుతాయి అని చెప్పే దమ్ములు లేక ప్రజలందరినీ భ్రమలో మరొకవైపు లాగేదానికిగాను ఎవరో భూస్వాములు, మిల్లర్సు ధరలను పెంచివేస్తున్నారని చెప్పడం సత్యదూరమని, సరైన ఎనాలిసిస్ కాదని, సత్యాన్ని గ్రహించినట్లు కాదని ఆ విధంగా ప్రజలకు చెప్పి భ్రమలో పెట్టితే తప్పనిసరిగా ప్రమాదం

వస్తుందని చెప్పదలచుకొన్నాను అందువల్ల ఆర్థిక విధానం తప్పనిసరిగా మార్చుకోవాలి సుమారు అయిదారు సంవత్సరాలుగా అయిదారు సార్లైనా యీ ఓక ఆహార సమస్యమీద చర్చలు జరిగాయి ఎప్పుడయితే ప్రజల ఆందోళన హెచ్చుతుందో అప్పుడు ధరలు తగ్గిస్తామని హామి యివ్వడమే జరుగుతోంది ఐదారుసార్లు యీ ఆహారసమస్యపై చర్చజరిగిన తర్వాత అయినా ప్రభుత్వం ధరలు తగ్గించగలిగారా అంటే లేదు ప్రభుత్వం ధరలు తగ్గించలేకపోయారు పైగా ధరలు హెచ్చించారని చెప్పగలను

ఈనాడు ప్రభుత్వం ధాన్యం వ్యాపార రంగంలో జోక్యం పుచ్చుకోక ముందు— చిన్న వ్యాపారులుకానిండి, పెద్ద వ్యాపారులుకానిండి, గ్రామాలలో గింజలు అమ్ముకొనేవారివరకు— ఒక విధమైన సెటప్ మార్కెట్, ఎస్టాబ్లిష్డ్ మార్కెట్ అనేది ఉన్నది దానిలో కొన్ని డిఫెక్ట్సు ఉండవచ్చు కాని ఆ ఎస్టాబ్లిష్డ్ మార్కెట్ ఉన్నంతవరకు ఏ రేటు అయితే ఉన్నదో, ఆ రేటు యిప్పుడు లేదు ఎప్పుడైతే ప్రభుత్వం కల్పించుకొని ప్రయిస్ కంట్రోలు అని పెట్టారో అప్పటినుండి మా ప్రాంతంలో 1-2-0 ఉన్నటువంటి మద్రాసు శేరు ఇప్పుడు 2-2-0 కు కూడ దొరకటం లేదు దొరకక చాలా సంది యిబ్బంది పడుతున్నారు గింజలు దొరకక సామాన్యమైన వ్యవసాయ కూలీలు దినాల పర్యంతం పస్తులు పడుకొంటున్నారు దీనికి ఎవరు బాధ్యులు అని అడుగుతున్నాను రిలీఫ్ షాప్స్ పెట్టామంటారుగాని, ఒక గ్రామంలో జనానికి కావలసినన్ని బస్తాలు యివ్వకుండా ఏదో ఒక మూట యిస్తున్నారు అక్కడకు యితర ప్రాంతాలనుండి రవాణా కానప్పుడు, అక్కడ జనానికి కావలసినన్ని బస్తాలు యివ్వనప్పుడు, అక్కడ ప్రజలు హెచ్చు డబ్బుపెట్టి ఆహార పదార్థాలు కొనుక్కోవలసి వస్తున్నది దానికి వారు ఎంత డబ్బు హెచ్చుగా యివ్వవలసి వస్తున్నదన్నది చూస్తే, చాలా విపరీతమైన పరిస్థితి ఏర్పడుతున్నట్లు మనకు బోధపడుతుంది నేను ముఖ్యమంత్రిగారికి, ఆహార మంత్రిగారికి చెబుతున్నాను ఈనాడు చిత్తూరు జిల్లాలో, కాళహస్తి తాలూకాలో జనం ధాన్యం లేక వేరుసెనగకాయలు తిని బ్రతుకుతున్నారు ఇక రాబోయే పంటవరకు జనం అంతా ధాన్యం లేనటువంటి పరిస్థితిలో పడిపోయి వున్నారు

శ్రీ ఎ బలరామిరెడ్డి — అది పొరబాటు

శ్రీ పి రాజగోపాలనాయుడు — మంత్రిగారు అది పొరబాటు అంటున్నారు పొరబాటుకాదు నేను మళ్ళీ చెబుతున్నాను శేరు 2-2-0 పెట్టినా ధాన్యం దొరకక, చిత్తూరు తాలూకాలోనే కాకుండా, మిగతా తాలూకాలలో కూడ ప్రజలు యిబ్బంది పడుతున్నారు ఈనాడు ప్రతి గ్రామంలో ధాన్యం లేదు అక్కడి వేరుసెనగపంట యిప్పుడె వచ్చింది అక్కడి ప్రజలు, పేదవారు వేరుసెనగకాయలు ఉడకవేసి తింటున్నారని మరొకసారి చెబుతున్నాను మంత్రిగారు పొరబాటు అని చెప్పవచ్చును కాని వారు ఎంక్వయిరీ చేసినట్లైతే నేను చెప్పింది నిజమని తేలుతుంది ఈనాడు ధాన్యం కొనేవారికి యిబ్బంది కలుగుతున్నది అమ్ముకొనేవారికి యిబ్బంది కలుగుతున్నది ధాన్యం అమ్ముకొనేవారి గతి చూద్దాము పూర్వం కృష్ణా, గుంటూరు మొదలైన జిల్లాలలో రైతులనుండి ధాన్యం మిల్లర్స్ అయినా కొనేవారు. ఇప్పుడు కొనేవారు

ఎవరు? సుందరయ్యగారు చెప్పినట్లు— ఇక్కడ మీకు అందుకు మెషినరీ అనేది ఉన్నదా మీరు నార్మల్ ట్రేడ్ ఛానల్స్‌ను బంద్ చేశారు, ఇప్పుడు మీకు అందుకు మెషినరీ లేదు మెకానిజమ్ లేదు ఇప్పుడు ఎవరు కొనేది? రైతులు ఇవాళాయి ధాన్యం యివ్వడానికి సంసిద్ధంగా వున్నారు కాని కొనేవారు లేరు మిల్లర్స్‌ను కొనమంటారా? వారు ఏమి చెబుతున్నారు? నేను విన్నది- రెండు కిలోలు ఎక్కువగా ఇస్తేగాని కొనమని వారు చెబుతున్నారని నిజామాబాద్‌లో నాలుగు కిలోలు ఎక్కువగా యిస్తేగాని కొనమని అంటున్నారు అంతేకాదు, ఇప్పుడు మా దగ్గర డబ్బులేదు, మీరు మూటలు యిచ్చినట్లయితే వాటిని మేము డిస్పోజ్ ఆఫ్ చేసిన తర్వాత డబ్బు యిస్తామంటున్నారు ఇక ధాన్యం అమ్మే కొనే రైతుల గతి ఏమిటి? అమ్మేవాడికి అమ్మడానికి విలువలేకుండా, కొనేవాడికి కొనడానికి విలువలేకుండా మీరు చేసినారు ఇవాళ యీ ప్రభుత్వం ఒక ఫామిన్‌ను క్రియేట్ చేసింది మీవల్లనే యిదంతా వచ్చింది దీనంతా యీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఈనాడు దేశంలో జనాలు కష్టపడుతున్న దానికి ఈ ప్రభుత్వ బాధ్యత వహించాలి కొందరు ఫూడ్‌గ్రెయిన్ మిల్లర్స్ ఎవరైనా కాస్తో కూస్తో అమ్ముకొంటున్నారు అంటే వారిని క్షమించవచ్చుగాని మీరు ప్రభుత్వాధిపతులుగా ఉండి మీ యిష్టం వచ్చినట్లుగా మీరు పరిపాలన చేస్తూ, ప్రజలతో నిమిత్తం లేకుండా ఏదో స్కేర్ క్రియేట్ చేసి, దేశంలో యీ అరాజకాన్ని నెలకొల్పి "ఇదిగో వారందరూ తిండిగింజలు అడుగుతున్నారు, వారు పైన పడుతున్నారు" అని చెప్పి వారిపై కాల్పులు చేసే దుస్థితి తెచ్చి, "మేమే యీ ఆహార సమస్యను పరిష్కరిస్తున్నాము, మేము లేకపోతే దేశంలో ఇంకెవరు బ్రతకటానికి లేరు మేమే తిండి పెడుతున్నాము" అని చెప్పే దుస్థితి మీరు తెచ్చినారంటే—అసలు మీ మీద విశ్వాసరాహిత్య తీర్మానం తీసుకురావలెనా? ఇంకేమి చేయవలెనో మీరే చెప్పండి అంతేకాదు ఈనాడు చిత్తూరు జిల్లాలో మీరు చేసినపని ఏమిటి? చిత్తూరు జిల్లాలో మార్కెటింగ్ సొసైటీ అని ఒకటి పెట్టారు ఆ మార్కెటింగ్ సొసైటీకి మొత్తం మొనోపలీ ఇచ్చేశారు ఎవరో చిన్న చిన్న వ్యాపారస్థులు అమ్ముకొంటూంటే వారు బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని వారిపైన నేరారోపణ చేస్తారు కాని చిత్తూరులో ఉన్నటువంటి మార్కెటింగ్ సొసైటీ బ్లాక్‌మార్కెట్ చేయటంలేదని యీ మినిస్టర్‌గారు చెప్పగలరా? అని నేను సవాల్ చేస్తున్నాను అసలు యీ మొనాపలీ మీరు ఎప్పుడైతే ఇచ్చారో, అప్పుడు వారు ఇష్టం వచ్చినట్లుగా "కాంగ్రెస్‌కు మీరు వోటు ఇచ్చారా? వోటు ఇవ్వనప్పుడు ఎందుకు మీకు బియ్యం ఇవ్వాలి" అని యీనాడు చెబుతున్నారు అంతేకాదు జిల్లాపరిషత్‌లకే కాదు, పంచాయితీ సమితులకు మీరు యీ డిస్ట్రిబ్యూషన్ అంతా ఇస్తారా? పంచాయితీ సమితులలో మీ సామంతులుగా ఎవరైతే పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్‌గా ఉన్నారో, వారికి డిస్ట్రిబ్యూషన్ ఇవ్వటము, లేక పంచాయితీ సమితులలో సొసైటీలకు ఇవ్వటము అంటే ఏమిటి? కాంగ్రెస్‌వారే దేశానికంతా తిండిపెడుతున్నట్లుగా మీరు చేస్తారా? అది చాలా ఎక్కువగా ఉన్నదని ఇక్కడకు శాస్త్రిగారు వచ్చినపుడు మీరు రికమెండ్ చేస్తారా? చిత్తూరు జిల్లాలో ఎలాగైతే మేము ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ జరుపుతున్నామో,

అలాగే దేశం అంతటా చేస్తే బాగుంటుందని, దేశం అంతటా ఇలాగే ప్రవేశ పెడతామని వారు చెప్పారని వింటున్నాము. అది నిజమో, అబద్ధమో తెలియదు. ఆ విషయం మంత్రిగారు చెబుతారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—చిత్తూరు జిల్లాలో డిస్ట్రిక్టుమార్కెటింగ్ సొసైటీకి మేము హోల్‌సేల్ ట్రేడ్ మొనాపలి ఇవ్వలేదు. కొంత భాగము జిల్లా మార్కెటింగ్ సొసైటీ చేస్తుంది. కొంత భాగము తిరుపతి దేవస్థానం యాజమాన్యం క్రింద ఉన్నటువంటి ఒక కో-ఆపరేటివ్ సొసైటీకి ఇచ్చినాము. ఈ రెండు కో-ఆపరేటివ్ సొసైటీలకు ఇచ్చినాము.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—చిత్తూరు జిల్లాలో కాంగ్రెస్‌వారు ఇస్తేనే బియ్యం లేకపోతే లేదు. అలాంటి పరిస్థితి మీరు తీసుకువచ్చారు. దానిని విస్తరింపచేయాలంటున్నారు. దానిని ఆంధ్రప్రదేశ్ మొత్తానికి మీరు విస్తరించినట్లయితే అది కాంగ్రెస్‌వారు డబ్బులు సంపాదించుకొనే దానికి తప్ప మరొకదానికి తోడ్పడదని చెబుతున్నాను. గ్రామాలకు ఇస్తున్న బియ్యంమూటలు సరిగా అమ్మటం లేదు. అవి పట్టణాలలో ఎక్కడో అమ్మివేస్తున్నారు. ఏమయ్యా అలా చేస్తున్నారని అడిగితే గ్రామాలలో ఒక బస్తా, రెండు బస్తాలు తెచ్చి అమ్మాలంటే, ఎంతమందికి మేము అమ్మగలుగుతాము, అందుచేత ఆ కష్టాన్ని తట్టుకోలేక ఆ బియ్యం పట్టణంలోనే అమ్మివేస్తున్నామని వారే బహిరంగంగా చెప్పుకొనే స్థితికి మీరు తెచ్చారు. ప్రభుత్వం ఒక వైపు ధాన్యం సప్లయి చేయటంలేదు. రెండవవైపు ఇతరులను అమ్మనివ్వటంలేదు. ఈ విధమైన పరిస్థితి మీరు ఎందుకు తేవాలని అడుగుతున్నాను. మెదక్ జిల్లాలో జులుమ్ చేస్తున్నారని దేశపాండేగారు చెప్పారు. మూవ్‌మెంట్ కంట్రోలు లేదని మీరు అంటున్నారు, బాగానే ఉంది. కాని యీనాడు మూవ్‌మెంట్ కంట్రోలు కూడ అక్కడ ఉంది. ఒక తాలూకానుండి ఒక తాలూకాకు ధాన్యం పోకూడదని చెబుతున్నారు. ఈ నాడు నెల్లూరు నుండి చిత్తూరుకు ఎవరైనా బియ్యం తీసుకు వెళ్లాలంటే, చాలా కష్టంగా ఉంది. ఆ విధంగా రూల్సు ఏమీ లేవని చెప్పవచ్చును. కాని అక్కడ జులుమ్ ఉంది. చెక్‌పోస్టులలో ప్రజలను నానా ఇబ్బందులపాలు చేస్తున్నారు. ఎంతమందో కడుపుమంటను మీరు పోసుకొంటున్నారు. ఇలాంటి పద్ధతులలో మీరు రాజ్యం నడిపితే ఎంత కాలం నడుస్తుంది? ఇతరులు కారుస్తున్న కళ్ళనీళ్ళు యీ ప్రభుత్వానికి కనపడటం లేదు కాబోలు. ఈ రాజ్యాన్ని పరిపాలిస్తున్నటువంటి మంత్రులు సక్రమంగా వ్యవహారం చేసినట్లయితే ఇతరులుకూడ వారిని చూసి సక్రమంగా వ్యవహరించటానికి వీలుంటుంది. కరప్షన్ ఎక్కువైందని మనం అంటున్నాము, నిజమే. ఎన్నడైతే మంత్రులుగా ఉన్నవారు తాము త్యాగించేది, తాము ఖర్చులు తక్కువ పెట్టుకొని దేశానికి ఆదర్శంగా ఉంటారో అప్పుడే ఇతరులను కూడ ఆదర్శప్రాయంగా ఉండమని కోరటానికి వీలుఉన్నది. ఈ అసెంబ్లీఫ్లోర్ లోనే చదివి వినిపించారు—ఒక్కొక్క మినిస్టర్ తమ ఇండ్లు రిపేర్ చేసుకోవటానికి 25 వేల నుండి 30 వేల రూపాయలు ఖర్చు పెట్టుకోవటమా? ఈ దృక్పథం ఏమిటి? ఇది మంచి దృక్పథమేనా? ఇలాగ మీరు ఏదో ఒక విధంగా, దొడ్డిదారిన డబ్బు సంపాదించుకోవటానికి ప్రయత్నం

చేస్తున్నప్పుడు—ఇలాగ లంచం ఏవో పద్ధతులలో సంపాదించుకోవడానికి మీరు ఎలా వీలులేదంటారు ? ఒక మినిస్టర్‌గారు తనవారిమీదను, అతా 50 వేల రూపాయలు ఇండస్ట్రీస్‌కు సంబంధించి లోన్సు తీసుకొంటారా ? అది రూల్సు ప్రకారం ఎందుకు తీసుకోకూడదు అని ఆయన అడుగుతారు కౌన్సిల్‌లో వారు ఆ విధంగా చెప్పినట్లుగా జ్ఞాపకము రూల్సు ఉంటే వచ్చును రూల్సు అనుసరించి తీసుకొవచ్చును, రూల్సును అనుసరించే పట్టాభిరామిరెడ్డిగారు, మిత్రాగారు కొన్నికోట్ల రూపాయిలు తీసుకొని వ్యాపారం చేసినట్లు, వారి భార్యమీద పెట్టినట్లుగా ఉన్నదా, లేదా, యీనాడు ? అది జరిగింది రూల్సు అనుసరించికాదా ? అలాంటి పద్ధతిని ఇక్కడ కూడ కొనసాగించితే మిగతావారుకూడ ఏ విధంగా సక్రమంగా వ్యవహారం చేస్తారో మీరు చెప్పాలి ఈ నాడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారి కుమార్తె పెళ్ళి జరిగితే మంత్రులంతా వచ్చారు మంచిదే నేను కాదనను ఎందుకంటె ఒక కాంగ్రెస్ నాయకుని కుమార్తె పెండ్లికి కాంగ్రెస్ మంత్రులు రాకూడదని నేను అనను, కాని వారందరు తిరుపతి కేంప్ వేసుకొనారు అది ప్రయివేట్ కేంపా, అఫిషియల్ కేంపా అని అడుగుతున్నాను అప్పుడు దానిని వారు టి ఎ లు తీసుకొన్నారా లేదా అన్నది ముఖ్యమంత్రిగారు యీ సభకు చెప్పాలని కోరుతున్నాను, ఆ పద్ధతులలో వ్యవహారంచేస్తూ, ఏమాత్రం నీతివంతంలేకుండా యీ ప్రభుత్వం ముందుకు వెడుతుంటే, మిగతా వారిలో నీతి కావాలని అడిగితే, త్యాగాలుగురించి ఉపన్యాసాలు చేసినట్లయితే ఇతరులు ఏవిధంగా త్యాగం చేయగలరని నేను ప్రశ్నిస్తున్నాను పంచాయితీ రాజ్య పరిపాలనలో ఏ విధంగా జరుగుతున్నది ? పొన్నూరు పంచాయితీలో అసలు నిజానికి మీకు మెజారిటీ లేదు కాని మీరు ఆ స్థానంలో లేనటువంటి వారిని ఇద్దరు ఎం ఎల్ ఏ ను తీసుకువచ్చి వారి నెత్తిన ఎక్కించినారు, పొన్నూరు పంచాయితీకి సంబంధించనటువంటి వారిని ఆ కాన్‌స్టిట్యుయన్సీకి సంబంధించనటువంటివారిని ఇద్దరిని తెచ్చి వాళ్ళ నెత్తిన ఎక్కించారు ఏవో ప్రయత్నాలు చేశారు ఏవో నిర్బంధాలు పెట్టారు కాని మీరు ఒక్క వోటుతో గెలుచుకొన్నారు కాని, అక్కడ ఎన్నికైన అంకినీడు ప్రసాద్‌గారు నిడుబ్రోలులో వోటరు ఈనాడు నిడుబ్రోలు పంచాయితీ, పొన్నూరు పంచాయితీ యీ రెండూ చేర్చి, పొన్నూరు మునిసిపాలిటీగా డిక్లేర్ చేశారు అక్టోబరు ఒకటవ తేదీ నుండి అది మునిసిపాలిటీ కావాలని మీరు డిక్లేర్‌చేశారా, లేదా ? అక్టోబరు ఒకటవ తేదీనుండి అతడు పంచాయితీ సమితిలో వోటరా ? కాదు అటువంటప్పుడు అతడు అసలు పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గా సీజ్ కావాలి ప్రభుత్వమే suomotu గా చేయవలసింది Municipality చేస్తున్నారు ఆ మునిసిపాలిటీలలో ఉన్నటువంటి ఏ voter కూడ పంచాయితీ సమితిలో voter కాదు అక్టోబరు ఒకటవతేదీ తరువాత ప్రభుత్వం చేయలేదుసరిగదా అక్కడే ఉన్నటువంటి వారు comnlaint చేసి మంత్రిగారి దగ్గరకి యిద్దరు ముగ్గురు వచ్చినప్పటికికూడ ఎందుకని notify చేయలేము, రెండు నెలలు అయినా ఎందువల notify చేయలేదు ఎలాగో ఒకలాగు అతనిని అక్కడే పెట్టాలని ప్రభుత ప్రయత్నం ఆయన నిడుబ్రోలు వాసుడు చింతలపూడిలో vote కావాలని ప్రయత్నం చేశారు R D O గారు refuse చేశారు Refuse చేస్తే మరల పైన

vote సంపాదించుకొనే ప్రయత్నం చేస్తున్నాడు అది subjudice అవుతుంది కాబట్టి నేను దానికి ఏమీ చెప్పదలచుకోలేదు ఎలాగైనాసరే మీ పార్టీ అతనిని ఏదోవిధంగా అందులో install చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నటువంటి ప్రయత్నం తప్ప యిందులో ఏమి న్యాయం ఉన్నదని నేను అడుగుతున్నాను దానికి సమాధానం చెప్పండి ఎందువల్ల రెండుసెలలవరకు పొన్నూరు మునిసిపాలిటీని notify చేయలేము అంతేకాదు, చిత్తూరుజిల్లాలో cooperation ను పెంచుతారట Cooperation ను పెంచను అందరిని share collect చేయమన్నారు ఎవరైతే ఎక్కువ కష్టపడి collect చేశారో వారు ఈ నాడు ఆ factory లో డైరెక్టర్లుగా, ప్రెసిడెంటుగా లేరు ఒ ఆయనను తెచ్చి అందులో పెట్టారు Opening ceremony కి యిప్పుడు Chief Minister గా ఉన్నటువంటి బ్రహ్మానందరెడ్డిగారు వచ్చారు నాకు ఆశ్చర్యంగా ఉన్నది Factory మొదలుపెట్టిన దినం opening ceremony కావాలి కాని factory crash చెస్తున్నది రేపు close కాబోతున్నది Close అయ్యేటప్పుడు opening ceremony అని పెట్టినారు అప్పుడు సంజీవరెడ్డి గారు Chief Minister గా ఉన్నారు Closing ceremony అని చెప్పినట్లయితె చాల చక్కగా ఉండేది కాని opening ceremony అని పెట్టినారు అప్పుడు 14½ వేల రూపాయలు ఖర్చు అయింది ఇది నేను చెప్పేమాట కాదు Factory వాళ్ళు యిచ్చిన లెక్కలు 14½ వేల రూపాయలలో వీళ్ళ పూలమాలలకు ఖర్చు అయింది 1000 రూపాయలు ఇది ఎలా ఉన్నది? గాంధిగారి శిష్యులము అని చెప్పుకొనేదానికి మనకు ఏమైన యోగ్యత ఉన్నదా? ఈ విధంగా పూలమాలలకు 1000 రూపాయలు ఖర్చు పెట్టించి మీరు డబాయిస్తూ దేశాన్నంతా త్యాగం చేయమని చెప్పేటట్లయితే ఏమి ప్రయోజనం ఉన్నదని నేను చెప్పదలచుకొన్నాను అంతేకాదు, అప్పుడు cooperative factory లను పెట్టారు దీనిలో ఎవరెని డైరెక్టర్లుగా వేసుకొన్నారు అంతా కాంగ్రెసువాళ్ళనే వేసుకొన్నారు కాంగ్రెసులో ఉన్న M L A లను తప్ప మరొకరిని వేయలేదు చీఫ్ మినిస్టర్‌గారిని చెప్పమనండి, ప్రతి ఫాక్టరీయొక్క list ను తీసి వీరందరు వేరే పార్టీలలో ఉన్న వాళ్ళు అని చెప్పమనండి దానికోసం ప్రయత్నం చేసినవారిని ఎక్కడైనా పెట్టారేమో! చిత్తూరు Sugar Factory కి ఈనాడు ఉన్నటువంటి ముగ్గురు M L A లలో, ముగ్గురు కాంగ్రెసువాళ్ళే మిగతావాళ్ళుకూడ అందరూ కాంగ్రెసుకు సంబంధించినవాళ్ళు నేను చెప్పేది మన్త్రుల్ని వేయలేదని కాదు దానికోసం ప్రయత్నించినటువంటివారిని ఎవరినీ వేయలేము 20 లక్షల రూపాయలు collect చేసినవాళ్ళలో ముఖ్యమైనవాళ్ళలో ఎవరిని అందులో పెట్టలేదు చీఫ్ మినిస్టర్‌గారు ఒకటి గుర్తించవలసి యున్నది మీ యిష్టం వచ్చినవాళ్ళను అక్కడ పెట్టడంవల్ల ఈనాడు చిత్తూరు Sugar factory లో 21 లక్షల రూపాయలు నష్టం వచ్చింది ఎన్నడైతే మీరు దానికోసం ప్రయత్నం చేసినటువంటి వెంకటకృష్ణయ్య నాయుడుగారిని President గా remove చేసి రొకాయనను వేసినారో ఆనాడే నేను రాజీనామా పెట్టి అడిగాను ప్రభుత్వాన్ని, ఎందువల్ల యిలాగ చేసినారు అని Factory interest లో యిలాగ చేసినాము అని మినిస్ట్రారు గారు చెప్పారు Factory interest లో యిలాగ చేసినట్లయితే 21 లక్షల రూపాయలు నష్టం వస్తుందా? 21 లక్షల రూపాయలు నష్టంవచ్చేటట్లు చేసిన పెద్దమనిషిని

మీరు President గా renew చేసినారా? Closing ceremony నాడు 1000 రూపాయల పూలమాలలు వేసినారు. ఆ కారణానికి అలాగ చేసినారా అని నేను మిమ్మల్ని ఎందుకు అడుగుతున్నానంటే మీకు నష్టం వచ్చేటట్లయితే ఎన్నడైనా factory ని వేలం వేయడానికి వీలు లేకుండా చేశారు. ... గవర్నమెంటు ... 10 ... 20 లక్షల రూపాయలు రైతులు ... నాడు first charge గవర్నమెంటుమీద ఉన్నది 20 లక్షల రూపాయలు ప్రతిరైతు సొసైటీలో 500 రూపాయలు తీసుకొని 20, 25 రూపాయలు వడ్డీ కట్టినవాళ్ళందరు పూర్తిగా లాభం పొందలేకపోగా మేర్లుకూడ పోగొట్టుకొనే ... ఎన్నికలు జరిపించేటప్పుడు తేవడంలేదు ప్రభుత్వండబ్బు ఉన్నదని అంటున్నారు. ప్రభుత్వండబ్బు ఉన్నది మేము ఒప్పుకొంటున్నాము అయితే రైతులది ఏమాట ఏమిటి? రైతులడబ్బు first charge గా declare చేయకుండ ఈ దినము ఎన్నికలు ఏవైనా జరుపుకోవచ్చు రైతుల యొక్క shares కు భద్రత ఎక్కడ ఉన్నది మీ ఆఫీసర్లను పెట్టుకొన్నారు మీవాళ్ళను nominate చేసుకొన్నారు మీయిష్టం వచ్చినట్లుగా మీరు వ్యవహారం చేస్తున్నారుకాబట్టి Co operative factories లో యిలాగ నష్టంవచ్చేదానికి వీలు పడుతున్నది అందువల్ల ఎన్నికలైనా తీసుకురావాలి, లేకుంటే రైతులయొక్క shares కు భద్రత యిచ్చి దానికి first charge అయినా ఉండాలి అని కోరుతూ నేను విరమిస్తున్నాను

శ్రీ ఎమ్ బాగారెడ్డి — అధ్యక్షా, No Confidence Motion పైన opposition నుంచి ముఖ్యమైన నాయకులు ముగ్గురు మాట్లాడినారు ఈ సందర్భములో నాకు ఒక ఉర్దుకవి అన్నమాట జ్ఞాపకం వస్తున్నది

بہت سور سنتے تھے پہلو میں دل کا
جو چیرا تو اک قطرہ خوں نہ نکلا

నెలరోజులనుంచి No Confidence Motion వస్తుంది ప్రభుత్వంమీద ఏదో పెద్ద నేరాలు, తప్పులు, ప్రజలకు తెలియని, కొద్దివి ఏమైన దీనిలో వస్తాయనుకుంటే అదేమీ కన్పించలేదు ఇవన్నీ విన్న తరువాత యింతకు మొదలు 4, 5 సంవత్సరాల నుంచి చెప్పిన మాటలే యిందులోను ఉన్నాయనిపిస్తుంది సుందరయ్యగారు మాత్రం ఒకవిషయం చాల మంచిది చెప్పినారు కాంగ్రెసుపార్టీకి మెజారిటీవున్నది చాల పెద్దమెజారిటి ఉన్నది మేము ఏమి మాట్లాడినా మెజారిటీనుంచి No Confidence Motion defeat అయిపోతుందని చెప్పినారు దీనికొరకు అసెంబ్లీలో రెండుమూడు రోజులు కేటాయించినారు ప్రభుత్వం తప్పులు చేయదని కాదు పెద్ద administration ఉంటుంది ఇది ఎట్లాగైనా ఏదోటమి జరుగుతుందని వారికి నమ్మకం ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏవైన suggestions చేస్తే మంచిగా ఉండేది కాంగ్రెసువాళ్లు తప్పు చేయరనికాదు. కాంగ్రెసువాళ్ళు monopoly అని కాదు ఈ దేశాన్ని ప్రభుత్వాన్ని బాగుపరచుకొనే కొరకు ఏవైన suggestions యిస్తే బాగా ఉంటుందని నా మనవి ఇక్కడ చెప్పిన మాటలుచూస్తే అన్నిటికీ ఒకే విధంగా criticism కన్పించింది ప్రభుత్వం చేసే పనులలో మంచివి చెడ్డవి ఉన్నా కూడ colour అద్దాలు కళ్ళపై పెట్టి చూస్తే అదే colour కన్పిస్తుంది అన్నట్లుగా

ఒకే దృష్టిని చూపించినట్లు కన్పిస్తుంది ఈ discussions లో రెండు points పైన మాత్రం చర్చ జరిగింది (1) Food Situation (2) Government Officers కు అన్యాయం జరిగింది Food situation పై యింతకు మొదలు గూడ మాట్లాడటం జరిగింది దీనికోరకు ప్రత్యేకంగా ఒకరోజు కేటాయించినట్లయితే బహుశః No Confidence Motion కు opposition దృష్టిలుంచి అవసరం ఉంటుందో లేదో నని నా మనవి Government servants విషయం యిప్పుడేకాదు చాల రోజుల నుంచి మాట్లాడడం జరుగుతూనే ఉన్నది గవర్నమెంటు ఆఫీసర్స్ ప్రత్యేకంగా N G Os' తక్కువ జీతం దొరికేవాళ్ళకు కొద్దిగా అన్యాయం జరుగుతోంది అనేది అందరికి గుర్తు ఉన్నటువంటి విషయమే అయినా ఈ అసెంబ్లీలో జరిగే చర్చలు ఏ విధంగా కన్పిస్తున్నాయి అంటే ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ఒక్క N G Os, తక్కువ జీతం ఉన్న గవర్నమెంటు అధికారులే ఉన్నారు వాళ్ళకే ఈ కష్టము, ఈ యిబ్బంది ఉన్నది వాళ్ళ యిబ్బంది తీరిపోతె ఈ రాష్ట్రం అంతా బాగుపడు తుంది ఇంక వేరేసమస్య లేదు ఉన్నట్లు 60 % time వాళ్ళకోరకే మాట్లాడు తున్నట్లు కన్పిస్తున్నది ఇదంతా చూస్తూఉంటే యిక్కడ కూర్చున్నవాళ్ళం చాలమందిమి N G Os కు, గవర్నమెంటు ఉద్యోగులకొరకు వకీళ్ళమో పైరవికారులమో అయ్యారైనట్లు కన్పిస్తూ ఉంటుంది ఈ రాష్ట్రంలో ప్రభుత్వో ద్యోగులు అయిదు, పది పర్సెంటుకంటె ఎక్కువగా ఉండబోచ్చు వారి ంటే అధ్వాన్న పరిస్థితిలో వున్నవారు, అసలు నౌకరీలే లేకుండాపున్న ప్రజలు అనేకమంది వున్నారు దాదాపు 90 పర్సెంట్ వున్నారు మనం వారి విషయం మాత్రం అంతగా ఆలోచించము వారిగూర్చి ఆలోచించడానికి ఎక్కువ టైము యివ్వము ఎందుకంటే ఉద్యోగంలో వున్నవారు చదువు కున్నవారు పత్రికలు చదువుతారు అసెంబ్లీలో జరిగిన చర్చలు పత్రికలలో చదువుతారు తమనుగురించి ఏ విధంగా మాట్లాడుతున్నారో, ఏ విధంగా సింపతీ చూపిస్తున్నారో చదువుకుంటారు, సంతోషిస్తారు ఆ విధంగా యిక్కడి నుండి పాప్యులారిటీ సంపాదించడానికి అవకాశంవున్నది మా గురించి అక్కడ ఎంతో గొప్పగా వాదించారుగదా అని వారు సంతోషపడతారు ఆ రకంగా పాప్యులారిటీ సంపాదించడానికి అవకాశమున్నది కాని అదే దృష్టితో ప్రతి సమావేశములోను ఎక్కువ టైము అంతా అవే విషయాలు చెబుతూ వుంటే దానివలన మనము మన దేశానికిగాని మన రాష్ట్రానికిగాని ఎక్కువ సేవచేసిన వారముకాము అని మనవిజేస్తున్నాను యన్ జి ఓస్ ఒక ప్రివిలెడ్జ్ క్లాస్‌గా వున్న మాట నిజమే అయితే అంతకంటే అధ్వాన్న పరిస్థితిలో నౌకరిలేకుండా ఆస్తిపాస్తులు లేకుండా వున్నవారు ఎంతోమంది మనదేశంలో వున్నారు ఈనాడు మనదేశంలో ముఖ్యంగా వున్నది ఫుడ్ ప్రాబ్లం అందులో దాపరికమేమీ లేదు దానినెవరూ దాచిపెట్టడానికి ప్రయత్నించడం లేదుకూడా అయితే దీనిని పొలిటికల్‌గా ఉపయోగించుకోనడానికి ప్రయత్నిస్తున్నవారు కూడా లేకపోలేదు అదికూడా ఎవరికీ తెలియని విషయం కాదు ఈ రాష్ట్రంలో, హైదరాబాదులో పెద్దపెద్ద శ్రీమంతులు, ఉన్నతాధికార్లు, కోటీశ్వరులు కూడా ఒక జండా పట్టుకుని సత్యాగ్రహం చేయడం మేము చూశాము ఈ సమయంలో ప్రభుత్వానికి సరియైన సలహాలను యిచ్చి పరిస్థితిని సరిదిద్దుకోనడానికి ప్రయత్నించడం బదులు

దీనిని పొలిటికల్‌గా వినియోగించుకోవడానికి ప్రయత్నించడం సరియైన విషయం కాదని మనవి చేస్తున్నాను. ఇంతకుముందు సుందరయ్యగారు చెప్పారు కన్స్యూమర్ ప్రొడ్యూసర్‌గాకుండా యిదంతా మిడిల్‌మెన్‌కు పోతున్నదని వారు చెప్పారు. అలాగే ఇంకా కొంతమంది నా మిత్రులు కూడా మాట్లాడుతూ యీ కో-ఆపరేటివ్ సొసైటీస్, మార్కెటింగ్ సొసైటీస్, పంచాయతీ కమిటీలు వీటివలన యీ ఆపద వస్తున్నదన్నట్లుగా చెప్పారు. మిల్లర్సు, షావుకార్లు వీటివలన ప్రమాదం లేదన్నట్లుగా వారు అభిప్రాయపడినట్లు అనిపిస్తున్నది. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకునే కాంగ్రెసు ప్రభుత్వం యీ పంచాయితీ కమిటీలు, జిల్లా పరిషత్తులు, కో-ఆపరేటివ్స్, వీటన్నింటికి ఎక్కువ అధికారాలను యివ్వడం జరుగుతున్నది. పరిషత్తులలోను, పంచాయితీ కమిటీలలోను, కో-ఆపరేటివ్స్‌లోను అంతా కాంగ్రెసువారే వున్నారు, అందువలననే అన్యాయం జరుగుతున్నది అనుకోవడం న్యాయం కాదు. ఇందులో వున్నవారు కాంగ్రెసుచేత నామినేట్ చేయబడినవారు కాదు. ప్రజలే ఎన్నుకున్నారు. అందుచేత ఆ వాదన సరియైనది కాదు. ఒకవేళ ఎన్నికలు జరిగే సమయంలో కాంగ్రెసువారు వస్తే యీ విధంగా జరుగుతుంది కాబట్టి మాకే ఓటు వేయండి అని ప్రచారం చేసుకుంటే బాగుంటుందిగాని, యిప్పుడు ఎన్నికలు అన్నీ అయిపోయిన తర్వాత, ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేసిన తరువాత యీ విధంగా అనడం సమంజసం కాదు. ఒకవేళ వారు ఆ విధంగా ప్రచారం చేసి వుండవచ్చు, కాని ప్రజలు నమ్మకపోయి వుండవచ్చు, ఓట్లు వేయకపోయి ఉండవచ్చు. అప్పుడు యీ విధంగా అనడం మాత్రం సమంజసం కాదని మరొకసారి మనవి చేస్తున్నాను. తిమ్మారెడ్డిగారు అక్కడ అట్లా అన్నారు, యిక్కడ యిట్లా అన్నారు అని చెబుతున్నారు. బహుశా అని వుండవచ్చు. ఒక పార్టీవారు ఒకరకంగా మాట్లాడినప్పుడు, వేరె పార్టీలో వున్నవారు కూడా తమ అభిప్రాయానుసారం మాట్లాడటానికి అవకాశం వుండదనుకోకూడదు. ఒకవేళ వారు ఆ విధంగా ఒక మీటింగులో సమస్య మాట్లాడివుంటే అది సరికాదు అనుకునేవారు వేరే మీటింగు పెట్టి అది సరియైనది కాదు అని చెప్పవచ్చు, పేపర్సులో స్టేటుమెంటు చేయవచ్చు. ఆ అవకాశం వున్నది. కాంట్రడిక్ట్ చేయవచ్చు. అదేమీ లేకుండా నోకాన్ఫిడెన్స్ మోషన్ వచ్చినప్పుడు మాట్లాడితే దానికి ఎక్కువ పబ్లిసిటీ వస్తుందని, పేరు ప్రతిష్టలు వస్తాయనే భావంతోనే మాట్లాడడం మంచిది కాదని నేను మనవి చేస్తున్నాను. ఒక నాయకులు ఆంధ్రరాష్ట్ర ప్రజలు, అభివృద్ధి అని కొన్ని విషయాలు మంచిగా చెప్పారు. ప్రతివారి అభిప్రాయమూ ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందవలయుననే, అందరూ ఆ అభిప్రాయంతో ఏకీభవిస్తారు. కాని, రాష్ట్రమేగాకుండా, మనకు ఒకదేశం వున్నది. ఆ దేశం యొక్క అభివృద్ధి, భవిష్యత్తు కూడా చూడాలి. మన రాష్ట్రమేదో కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోయి వారు చెప్పే ప్రతిదానికి ఒప్పుకుంటున్నది అని అనుకోకూడదు. ఇది మనదేశం. మనలాగే దేశంలో యింకా ప్రజలు వున్నారు. అదికూడా ఆలోచించాలి. కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోయి వారు చెప్పే ప్రతిదానికి యీ ప్రభుత్వం ఒప్పుకుంటున్నది అనుకోకూడదు వారు చెప్పినది ఒప్పుకోకుండా, వారు చెప్పేది వినకుండావుంటేనే

మనం అభివృద్ధి చెందుతున్నాము అనుకోవడం న్యాయం కాదు ఆ ఇదిన సరియైనది కాదు ఆదేవిధంగా అందరూ ఆలోచిస్తే దేశం యొక్క భవిష్యత్తు ఎలా వుంటుందో గమనించండి మన రాష్ట్రం యొక్క పేరుప్రతిష్టలు, ప్రాముఖ్యం ఎంత అవసరమో, మన దేశం యొక్క పేరుప్రతిష్టలు, ప్రాముఖ్యం కూడా అంతే అవసరం మనదేశంపై ఎవరయినా దాడి జరిపినప్పుడు, మన ఎగ్జిస్టెన్స్‌కే ద్రోహం తలపెట్టినప్పుడు ప్రజల అభివృద్ధికావాలి, దేశం బాగుపడాలి అని ఉపన్యాసాలు యిచ్చిన మన నాయకులు అప్పుడు ఏమన్నారో మనకు తెలుసు అది ఎవరూ మరచిపోలేరు కూడా ఆ సంగతి కూడా వారు దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను

పారిశ్రామికంగా మనం అభివృద్ధి చెందాలి దీనికి యివ్వవలసినంత ప్రాముఖ్యత యివ్వడం లేదని కమిటీలలో కాంగ్రెసువారిని తప్ప యితర పార్టీలకు చెందినవారిని వేయడం లేదని చెబుతున్నారు అవసరమైన వారిని, మంచివారిని తీసుకోలేదు అని విమర్శిస్తే బాగుండేది కాని, మీవారిని వేసుకున్నారు, మావారిని వేయిలేదు అని చెప్పడం ఆ ధోరణి మంచిదికాదని మనవిచేస్తున్నాను

కమ్యూనిస్టుపార్టీని అణచాలని, నాశనం చేయాలని పోలీసును అడ్మినిస్ట్రేషనును వాడుకుంటున్నారనే ధోరణి తప్పు ప్రభుత్వానికి యిప్పుడు అట్టి అవసరం కూడాలేదు కమ్యూనిస్టు పార్టీవారు వారికివారే నాశనం చేసుకోవచ్చు కాని ప్రభుత్వం తమ పనులన్నీ మానుకొని ఆ పని చేయవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను నా నియోజకవర్గం మైసూరు, మహారాష్ట్ర బార్డరులలో వుంది మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు, మన ప్రభుత్వం చేయించే అభివృద్ధి కార్యక్రమాలు కూడ చూచే అవకాశం నాకు వుంది మన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు- ఇరిగేషను, రోడ్సు, ఎలక్ట్రిసిటీ- యీ పనులలో మనరాష్ట్రం ఆ రెండు రాష్ట్రాలకంటె చాల బెటర్‌గా వుందని మనవిచేస్తున్నాను అంతే, వారు చాలా వెనకబడి వున్నారని కాదు అక్కడక్కడ ఒప్పులు జరిగితే జరగవచ్చు

శ్రీ టి నాగిరెడ్డి — మహారాష్ట్రంకంటె మనవి బాగుందని వారికి తృప్తి అయిందన్నమాట

శ్రీ ఎం బాగారెడ్డి — మనం బెటర్‌గా వున్నామని అంటున్నాను నాగార్జునసాగర్ ప్రాజెక్టు- బ్రీచ్ పడిందని ఎవరుకట్టారో ఎక్స్‌ప్లనేషను అడగాలి, చార్జిచేయాలి అంటే ఎట్లా? మనం యింకా ఎక్స్‌పెరిమెంటల్ స్టేజిలో వున్నాము పది ప్రాజెక్టులలో ఒకటి పోతూవుండవచ్చు ఇకముందు అట్టి తప్పులు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంటుంది కాని అది కట్టినవారిమీద ఛార్జెస్ వేయాలంటే మన ప్రోగ్రెస్ స్లో అయిపోతుంది మన ఇంజనీర్లు సామాన్యంగా ప్రాజెక్టు శాంక్షను చేస్తే ఏమి బాధ్యత వస్తుందోనని భయపడి అవాయిడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు మనం యీ యాటిట్యూడ్ తీసుకుంటే ప్రోగ్రెస్ స్లో అయిపోతుంది సకండ్ ఫైవ్‌యియర్ ప్లానులో లేకుండా కూడ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రారంభించుకున్నాము,

తెలంగాణాకు ఎక్కువ లాభం కలిగే పోచంపాడు ప్రాజెక్టుకుకూడ మన నాయకుడు జవహర్లాల్ నెహ్రూగారె శంకుస్థాపన చేశారు శ్రీశైలం ప్రాజెక్టుకుకూడ వారి కరకమలములతోనే శంకుస్థాపన జరిగింది కో-ఆపరేటివ్ సొసైటీలు కొన్ని చెడ్డవి వుండవచ్చు కొన్నిటిలో అన్యాయాలు జరగవచ్చుకాని మొత్తం పాలసీ అప్పుకాదుకదా ధాన్యం వంపిణీ కో-ఆపరేటివ్ సంస్థలద్వారా జరగడం అనే ఎంకరేజ్ చేస్తుంది ఇది మంచి విషయమే మిడిల్‌మన్‌ను అవాయిడ్ చేయడానికి కొన్నిచోట్ల షావుకార్ల సిండికేట్స్‌కూడ ప్రభుత్వం ఏర్పాటు చెయడానికి ప్రయత్నం చేసిందనుకుంటున్నాను కో-ఆపరేటివ్స్ స్ట్రాంగ్ అయినప్పుడు యీ పరిస్థితికూడ బాగుపడతుంది అగ్రికల్చరల్ ప్రొడక్షన్ పెంచడానికి మన రాష్ట్రంలో రైతులకిచ్చే క్రెడిట్ సరిపోవునంతగా లేదు క్రెడిట్ ఫెసిలిటీస్ ఎక్కువచేసి రైతులకు సహాయం చెసినట్లయితే వ్యవసాయోత్పత్తి యింకా ఎక్కువ అవుతుంది ఇప్పుడు మిగతా రాష్ట్రాలకంటే మెరుగుగానే వుంది మన భారతదేశంలో కేరళ మున్నగు రాష్ట్రాలు దుస్థితిలో వుంటే సహాయం చేయడం మన ధర్మమేగాక, మానవధర్మం కూడ వారు మన సోదరులే అన్ని పార్టీలవారితో కమిటీలు ఏర్పాటుచేసి ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని సలహా యిచ్చారు పార్టీల కమిటీలు ఏర్పాటు చేస్తే పంచాయితీలకు, తగాదాలు తీర్చడానికి యింకొక కమిటీ కావలసి వుంటుంది తప్ప ఏకగ్రీవంగా నిర్ణయాలకు వస్తారనే నమ్మకం నాకులేదు బ్లాకులలోవున్న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు, డెప్యూటీ రిజిస్ట్రార్సుకు పని తక్కువగా వుంది వారికి యీ పని యిచ్చే-విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను

శ్రీ ఎం సుబ్బారెడ్డి (నంద్యాల) -అధ్యక్షా, నేను ఎక్కువ మాట్లాడదలచుకోలేదు మహాత్మాగాంధిగారి స్వరాజ్య పోరాటంలో పాల్గొని రెండు పర్యాయములు జైలుకు వెళ్ళి కష్టములు అనుభవించాను ఆ రోజులలో లాయరుగా వుండేవాడను ఇప్పుడూ అప్పుడూ కూడ నాకు కాంగ్రెసులో స్థానం లేదు కాంగ్రెసు తరఫునకూడ లేదు కేవలం దేశభక్తితో ప్రజలయందుండే ప్రీతితో స్వరాజ్యం వస్తే అంతాకూడ బాగుపడతాయనే ఉద్దేశంతో పనిచేశాను స్వరాజ్యం అంటే ఏమిటని మహాత్మాగాంధిగారినడిగితే రామరాజ్యం అన్నారు రామరాజ్యమంటే— "What I mean by Ram Rajyam is that everybody shall have food, shall have clothing and shall have shelter and no child shall cry for want of milk and finally everybody shall have balanced diet" స్వరాజ్యం వచ్చేసింది పదిహేడు సంవత్సరాలైంది ఈ 17 సంవత్సరాలలో మహా విషయాలు సాధించారు దేశానికి యూనిటీ సంపాదించి లా ఆర్డరు సంపాదించారు దేశంలోవున్న జమీందారీ సిస్టం పోయింది జాగీర్దార్లు, యీనాందార్లు పెద్ద భూస్వాములు పోయారు సీలింగ్ ఆన్ లాండ్ హోల్డింగ్స్ వచ్చింది కౌలుదారి చట్టం వచ్చింది దేశంలో ఆంధ్రలో ధాన్యం ఎక్కువ ఉత్పత్తి అవుతోంది ఆంధ్రదేశంలో perennial rivers, fertile soil వుంది Granary of India అనుకోవలసిన ఆంధ్రదేశంలో యీ సంవత్సరం ఒక paradoxical state ఏర్పడింది.

Where it is granary of India there is nothing for the people to eat ఇది paradoxical statement. 1934 వ సంవత్సరంలో ఒక బస్తా బియ్యం ఆరు రూపాయలు ఉండేవి, జొన్నలు నాలుగు రూపాయిలు ఉండేది. కంది బేడలు 8 రూపాయిలు ఉండేది. అటువంటివి ఏప్రెలు 1961 నాటికి బస్తా బియ్యం రు 60 లు అయినవి. కంది బేడలు, పెసర బేడలు రు 57 లు అయినవి. జొన్నలు రు 40 లు అయినవి. బియ్యం సంవత్సరం ఒక్కొంటికి రమారమి రెండు రూపాయలు చొప్పున పెరిగినది. జొన్నలు బస్తా ఒక్కొంటికి సంవత్సరానికి రూపాయిన్నర పెరిగాయి, కంది బేడలు కూడా సంవత్సరానికి రూపాయి, రూపాయి పావలా పెరిగాయి. గత ఏప్రెలు నుంచి అక్టోబరుకు రెండింతలు అయినాయి, కర్నూలులో రు 110 లు బస్తా బియ్యం అమ్ముతున్నాయి. కంది బేడలు 110, 120 రూపాయలున్నాయి, జొన్నలు రు 65లు ఉన్నాయి. ఈ నాలుగు మాసాలలోనే ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడింది, ప్రభుత్వ అసమర్థత వల్లనా, లేక traders mill owners, పెద్ద భూస్వాములు అందరు అవినీతి పరులు ఉవడం వల్లనా—

శ్రీ టి నాగిరెడ్డి :—రెండూ కలసి—

శ్రీ ఎం సుబ్బారెడ్డి :—అదే నేను చెప్పదలచుకున్నాను, ప్రభుత్వ అసమర్థతవల్ల ప్రజలు అవినీతిపరులైనారు. మీరు చక్కగా సరిగా పరిపాలించి ఉంటే ఈ పరిస్థితులు ఏర్పడి ఉండెవి కావు. నాకు తెలిసిన పట్నంలో ఈ ఎనిమిది మాసాలలో వందమంది వర్తకులు పదివేలపైగా లక్షవరకు సంపాదించారు, ఇది ఎవరి డబ్బు? పేదవారి డబ్బు. నేను హృదయవేదనతో చెబుతున్నాను, నాకు ఏమీ అపేక్షలేదు. మీరు ఏ విధంగా పరిపాలన సాగిస్తున్నారో మీరే అర్థంచేసుకోండి. ఇటువంటి క్లిష్ట పరిస్థితులు ఉంటే ముఖ్యమంత్రిగారు మీకు తారు రోడ్లు వేయించలేదా, ఎలక్ట్రిసిటీ కె. వి. లైన్స్ improve చేయలేదా సిమెంటురోడ్లు వేయించలేదా, ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టించలేదా అంటారు, ఎవరికి కావాలి ఇవన్నీ? సామాన్య ప్రజలకు కావలసినది తిండి గుడ్డ ఉండడానికి ఇల్లు. ఇక్కడ Housing Board విషయమే ఆలోచించండి. ఇక్కడ పల్లెలవారు వచ్చి మూడువేలు నాలుగువేలు కట్టి 30 వేలు ఇల్లు కొనుక్కుంటున్నారు. ఇక్కడ ఉండే గుమాస్తాలు, బాధపడేవారు అట్లాగే బాధపడుతున్నారు, పరిపాలించేవారు వేరు మినిస్టర్లకు ఏలకు ఇల్లు వస్తే దానిని బాడుగలకు ఇచ్చుకుని they are repaying the rental value towards the capital value. మీ పరిపాలనలో ఇట్లా ఉన్నది, ఇప్పుడే సుందరయ్యగారు చెప్పినట్లు మీరు అన్ని విషయాలకు centre పైనే ఆధారపడుతున్నారు. ప్రొహిబిషన్ పనికిరాదని, ఈ చట్టం ప్రజలను అవినీతి పరులను చేయడమే కాకుండా చట్ట ఉల్లంఘనం ఎక్కువ అయిపోయింది, చట్టంరద్దు కావాలని మేము కర్నూలులో 1954 లో no-confidence motion press చేసాము. తరువాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. వాస్తవంగా మీకు ప్రొహిబిషన్‌లో మనస్ఫూర్తిగా విశ్వాసం ఉంటె ఇక్కడ కూడా వెంటనే introduce చేయాలి. ఆంధ్ర ఏరియాలో ప్రొహిబిషన్ తెలంగాణాలో లేదు. అటువైపు త్రాగకూడదు, ఇటువైపు త్రాగవచ్చు, ఏమిటి ఇది? దానిపైనమ్మకం ఉంటె ధైర్యంగా సాహసంగా అమలు చేయండి, ఇట్లా ఎన్నాళ్లు పదవిలో ఉండదలచుకున్నారు? ఏదైనా

పదవీవ్యామోహం లేదనే పద్ధతిలో చేస్తే బాగుంటుంది Orderly society కి మూడు అక్షరాలు కావాలి—laws, public opinion, పాపభీతి, ఈ మూడూ పోయాయి ప్రభుత్వానికి చట్టం పోయింది, ప్రజాభిప్రాయాన్ని లెక్క పెట్టకుండా ఉన్నారు పాప భీతి లేదు ఏదో విధంగా కొంతడబ్బు సంపాదించుకుంటే చాలును ఎట్లాగో నాలుగు దుడ్డులు సంపాదించుకుంటే గౌరవంగా ఉంటుంది తాము పిల్లలు సలక్షణంగా ఉండవచ్చును మూడుకోట్ల ప్రజలకు నాయకత్వం వహించే మీరు common man ఎంత బాధపడుతున్నాడో చూడాలి ఒక నెల రోజులు వర్షమువస్తే అప్పుడే వడి బియ్యం రెండు రూపాయలు అమ్మితే, వడి జొన్నలు రూ 1-6-0 అమ్మితే కందిబేడలు రెండు రూపాయలు అమ్మితే ఎట్లా బ్రతుకుతాడు? ఒకసారి ఆలోచించారా? నాకు తెలుసు వాళ్లు వచ్చి మా వరండాలలో పడుకూన్టుంటారు కాబట్టి మాకు కొంత తెలుసు ఏదో మా శక్తి కొద్ది కాస్తో కూస్తో సహాయం చేస్తూ వచ్చాం కాని వ్యక్తుల వల్ల కాదుఇది మూడు కోట్ల ప్రజానీకానికి బాధ్యత వహిస్తున్నారు కాబట్టి మీరు చేయాలి Fair criticism చేయాలని చెబుతున్నమాటలేకాని వేరే దురుద్దేశం లేదని మనవిచేస్తున్నాను ఇవన్నీ ఆలోచించి సరిదిద్దాలని కోరుతున్నాను

శ్రీ పి సత్యనారాయణ (పాల్వంచ) —అధ్యక్షా, ప్రభుత్వం మీద ప్రతి పాదించిన ఈ అవిశ్వాస తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను దేశం మొత్తం మీద చూచినా, మన రాష్ట్రంలో చూచినా రోజు రోజుకు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి ఈ ధరల పెరుగుదల ప్రత్యేకించి కాయకష్టం చేసుకునే జనం మీదకు వచ్చేసరికి చాలా విపరీతంగా ఉంటున్నది పరిశ్రమలలో పనిచేసే పనివారలు కానివ్వండి, వ్యవసాయ కార్మికులు కానివ్వండి R.T C వంటిచోట్ల పనిచేసే ఇతర ఉద్యోగులు కానివ్వండి ఈ ధరల పెరుగుదలవల్ల వారి జీతాలు పడిపోతున్నాయి అప్పుడపుడు ఆందోళనచేసి అణో బేడో increments జీతాలలో పొందినా బజారులో జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల వేతనాలు పడిపోతున్నాయి ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో వేతన స్థాయి చాలా తక్కువగాఉంది అసలే తక్కువ వేతనాలైనపుడు అవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతూంటే పనివారల జీవిత పరిస్థితి ఏవిధంగా ఉంటుందో మనం వూహించుకోవచ్చును ప్రత్యేకించి కార్మికుల సమస్యతీసుకోండి వారియొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని దానికి ఏమైనా పరిష్కారమార్గం కనుక్కోవాలని Indian Labour Conference సమావేశం గత సంవత్సరం ఢిల్లీలో జరిగింది ఈ సంవత్సరం బెంగుళూరులో జరిగింది అక్కడ కొన్ని నిర్ణయాలు చేసారు Industrial workers కు తిండి గింజలు న్యాయమైన ధరకు సప్లై చేయాలని ఆలోచించారు దీర్ఘమైన చర్చల అనంతరం ఒక నిర్ణయానికి వచ్చారు ఏపరిశ్రమలో 300 కంటె కార్మికులు హెచ్చుగా ఉన్నారో ఆయా పరిశ్రమలలో యజమానులు తామే స్వయంగా పని చేసే వారికి తిండిగింజలు సప్లై చేయాలని, shops తెరవాలని నిర్ణయంచేసారు ఈ నిర్ణయాలు చేయడంలో ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులు యజమానుల ప్రతినిధులు పాల్గొన్నారు ఆ నిర్ణయం సంవత్సరం వరకు అమలు

జరుగలేదు మరల ఈ సంవత్సరం బెంగుళూరు సమావేశంలో ఈ నిర్ణయాన్ని సమీక్షించుకున్నారు గతసంవత్సరం నిర్ణయం అమలుజరుగలేదు, ఏమిచేయాలని, దానికి కేంద్ర కార్మిక మంత్రి సంజీవయ్య అవసరమయితే చట్టం రూపొందించ వలసి ఉంటుందని చెప్పారు ఈ నాటివరకు దానిని అమలుచేయలేదు దీనివల్ల Indian Labour Conference నిర్ణయాలు చెత్తబుట్టలో పడిపోయాయి దేశం మొత్తం మీద సంగతి అట్లాఉంచి మన రాష్ట్రంలోని పరిస్థితి చూచుకుంటే, ఆంధ్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రతినిధి బెంగుళూరు సమావేశంలో పాల్గొన్నారు ఆ నిర్ణయము తీసుకవచ్చి రాష్ట్ర Labour Advisory Board లో చర్చించారు దీనిని ఆమోదించి తక్షణం అమలుజరపాలని చెప్పడం జరిగింది ఫలితం ఏమిటి? రాష్ట్రంలో ప్రభుత్వం అమలుజరిపితే ప్రవేటు యజమానులు అమలుజరుపలేదంటే కొంతసేపు అర్థం చేసుకోవచ్చును ఏ ప్రభుత్వం ఈ నిర్ణయాలు చేయడంలో భాగస్వామిగా ఉన్నదో ఆ ప్రభుత్వమే తన undertakings లో దీనిని ఈనాటి వరకు అమలుజరుపలేదు వేల సంఖ్యలో బొగ్గు పనివారు ప్రభుత్వ ఆధ్వర్యము క్రింద సంస్థలలో పనిచేస్తున్నారు ప్రాగాలోను, సీలేరు, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు, RTC ఇటువంటి ప్రభుత్వ ఆధ్వర్యం క్రింద ఉండే సంస్థలలో ఈనాటి వరకు ఈ నిర్ణయం అమలుజరుపలేదు ఆ విధంగా అమలుజరపక పోవటం ఏమిటి?

Mr Deputy Speaker —The House now stands adjourned till 8-30 A. M on Monday

The House then adjourned till half-past Eight of the clock on Monday, the 30th November, 1964